# ఐక్య ఉపాధ్యాయ

విద్యా విషయక మాసపత్రిక

ఏప్రిల్ - 2016

సంపుటి- 42 సంచిక : 04

## సంపాదక వర్గం

ఎన్.కుమార్ రాజా

ప్రధాన సంపాదకులు

ఐ.వెంకటేశ్వరరావు

పి.బాబురెడ్డి

టిఎస్ఎల్ఎన్ మల్లేశ్వరరావు

సిహెచ్.శ్రీహరి

జి.ప్రభాకరవర్మ


### ఈ సంచికలో...


| | |
|---|---|
| జాతీయం అంతర్జాతీయం | -04 |
| ఫ్యాప్టో మూడు దశల పోరాటాలు | - 05 |
| హక్కుల కోసం మహిళలు... | -06 |
| అంబేద్కర్ ఆలోచనలు... | - 07 |
| విద్యతోనే ప్రజాస్వామ్య... | -08 |
| చెముడుపాటి తాత (కబుర్లు) | -09 |
| మున్సిపల్ ఉపాధ్యాయుల ... | -10 |
| సిపిఎస్‌పై ఎమ్మెల్సీల ప్రసంగాలు | -11 |
| కేంద్ర,రాష్ట్ర బడ్జెట్.... | -13 |
| ముఖ్యమైన ప్రాతినిధ్యాలు | -14 |
| ఏవిఎస్ వర్ధంతి సభలు | -16 |
| అంతర్జాతీయ మహిళా దినోత్సవం | -19 |
| విలీనం పేరుతో పాఠశాలల... | -22 |
| ప్రశ్నోత్తరాలు | -23 |
| సదస్సులు - సమావేశాలు | -24 |
| సిపిఎస్‌పై సదస్సులు, ర్యాలీలు | -25 |
| ప్రభుత్వ ఉత్తర్వులు | -34 |



| | | | |
|---|---|---|---|
| దశాబ్దిచందా | : | ₹ | 1250-00 |
| 5 సం॥ చందా | : | ₹ | 650-00 |
| సం॥ చందా | : | ₹ | 150-00 |
| విడిప్రతి | : | ₹ | 15-00 |

Union Bank Online
A/c No. 346402010025027
IFSC Code : UBINO534641



**ఐక్య ఉపాధ్యాయ**

యుటియఫ్ ఆఫీస్, పాలపర్తివారి వీధి,
గవర్నర్‌పేట, విజయవాడ-520002
Ph.No. : 0866-2573763
Website : www.aputf.org.
E-mail: ikyopadhyaya1975@gmail.com


# పోరాటమే మార్గం

ఫ్యాప్టో ధర్నాలు, పిడిఎఫ్ ఎమ్మెల్సీల నిరాహారదీక్షల ఫలితమే గత సంవత్సరంలో అక్రమ బదిలీలు నిలుపుదల, కౌన్సిలింగ్ ద్వారానే బదిలీలు అంటూ ముఖ్యమంత్రి ప్రకటన.

ఫ్యాప్టో మూడు దశల పోరాటాలు, శాసనమండలిలో పిడిఎఫ్ ఎమ్మెల్సీల ఒత్తిడి ఫలితమే విద్యాశాఖమంత్రి రెండు గంటలుపైగా సమస్యలపై చర్చలు.

ఉమ్మడి సర్వీస్ రూల్స్, అప్‌గ్రేడేషన్, సిపిఎస్ విధానం, స్పెషల్ టీచర్లు, నోషనల్ ఇంక్రిమెంట్లు, మున్సిపల్, ఎయిడెడ్ సమస్యలు దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్నాయి. ఈ సమస్యలు ఉపాధ్యాయులకే కాదు, పాఠశాలల నిర్వహణలో ఆటంకంగా ఉన్నాయి. అయినా పాలకులకు పట్టలేదు.

దేశవ్యాపితంగా నిరసనల వెల్లువకి తట్టుకోలేకనే కేంద్ర ఆర్థిక శాఖామంత్రి ఇపిఎఫ్ విత్‌డ్రాయిల్‌పై టాక్స్‌ను ప్రకటించిన రెండురోజులకే విరమించుకున్నారు. పోరాటాల ద్వారానే ఇప్పుడున్న హక్కులు, సౌకర్యాలు సాధించుకున్నాం తప్ప ఎవ్వరు దయతలచి ఇచ్చినవికావు.

ప్రభుత్వాలకు వంతపాడిన సంఘాలు, ప్రజాప్రతినిధులు సమస్యలు సాధించినట్లు చరిత్రలో లేదు. ఎంత పెద్ద నాయకులైనా, పాలకులైనా, ప్రజల వత్తిడికి, పోరాటాలకు తలొగ్గ వలసిందేనన్నది ప్రపంచ చరిత్ర.

ఉపాధ్యాయ సమస్యలేకాదు, ఇటీవల ప్రభుత్వ వైఖరి చూస్తే ఈషా ఫౌండేషన్, జెఫాల్, ప్రథమ్, బిఐఎ, డెల్ లాంటి సంస్థల సహకారంతో పాఠశాల విద్యను అభివృద్ధి చేస్తామని చెబుతోంది. ఇప్పటికే కొన్ని జిల్లాల్లో ఈ సంస్థలకు కొన్ని ప్రాజెక్టులు అప్పజెప్పారు. ఐఐటి కాన్సెప్ట్ పేరుతో మరో కార్పొరేట్ సంస్థ మున్సిపల్ పాఠశాలల్లో జొరబడుతోంది.

ముఖ్యమంత్రినుండి మంత్రులు, కలెక్టర్లు, డిఇఓలు, కార్పొరేట్ పాఠశాలలతో పోటీ పడాలంటూ ప్రకటనలతో ప్రజల్ని తప్పుదోవపట్టిస్తున్నారు. ఈ దశలో ఉపాధ్యాయుల సమస్యలైనా ప్రభుత్వ విద్యారంగం రక్షణకైనా పోరాటాలే శరణ్యం. అందుకు మనం మిత్రులను కూడగట్టుకోవాలి. ప్రజల సహకారం పొందాలి, ప్రజల భాగస్వామ్యంతోనే పాఠశాలలను రక్షించుకోగలం. అప్పుడే మన సమస్యల పరిష్కారమార్గం సులభమవుతుంది.

ప్రభుత్వ అనుకూల సంఘాలు ఏర్పాటు చేసుకుంటే తమ విధానాలు సులభంగా అమలు చేయవచ్చు అనే వైఖరి పాలకవర్గాల్లో వచ్చింది. అందుకే అంగన్వాడీల సంఘం, ఆర్‌టిసి కార్మికుల సంఘం ఏర్పాటు చేశారు. ఇప్పుడు ఉపాధ్యాయుల్లో సంఘం ఏర్పాటుకు స్వయంగా అధికార పార్టీ ప్రజాప్రతినిధులు రంగంలోకి దిగడం, ఉద్యమాలను దెబ్బతీయడమే. ఒకప్పుడు సంఘాలే ఉండకూడదు అనే వారే ఇప్పుడు సంఘాలు పెట్టాలంటూ రావడం సంఘాల శక్తి వారికి అర్థం అయినట్లు భావించాలి.

ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ ఉద్యమానికి ఒక గొప్ప చరిత్ర ఉంది. నిర్భందాలను, ఎమర్జెన్సీ సైతం ఎదుర్కొని సంఘటిత పోరాటాలు నడిపిన చరిత్ర ఉంది. శాసనమండలి ఎన్నికలైనా, ప్రజావ్యతిరేక విధానాలపై పోరాటాలైనా, విద్యారంగ పరిరక్షణకైనా ఏకత్రాటి మీదకు వచ్చి విజయాలు సాధించిన సంఘ చైతన్యం ఉపాధ్యాయుల్లో ఉంది.

అదే పోరాట స్ఫూర్తితో మన సమస్యల పరిష్కారమే కాదు. విద్యారంగ రక్షణకు ఉద్యమించాలి. ఉపాధ్యాయుల మధ్య ఐక్యతకు చిచ్చుపెట్టే వారికి తగిన గుణపాఠం చెప్పాలి.

ఉపాధ్యాయుల సమస్యలపై మంత్రిగారి హామీలు జిఓలుగా రావాలి. లేని పరిస్థితుల్లో ఎస్ఎస్‌సి స్పాట్ కేంద్రాల్లో పికెటింగ్‌కు ఫ్యాప్టో పిలుపునిచ్చింది. ఉపాధ్యాయులంతా పోరాటానికి సిద్ధం కావాలని విజ్ఞప్తి చేస్తున్నాం.

# జాతీయం అంతర్జాతీయం

### మధ్యాహ్న భోజన పథకంపై కాగ్ అక్షింతలు

మధ్యాహ్న భోజన పథకం అమలులో రాష్ట్ర ప్రభుత్వం పూర్తి నిర్లక్ష్యంగా వ్యవహరించిందని కాగ్ నివేదిక వెల్లడించింది. పాఠశాలల్లో చదివే పిల్లల పోషణ స్థాయిని పెంచడం, కరువు ప్రాంతాల్లో వేసవి సెలవుల్లో కూడా మధ్యాహ్న భోజనం అందించడం ఈ పథక ఉద్దేశ్యం. కానీ ఆంధ్రరాష్ట్ర ప్రభుత్వం నిధులను సైతం పూర్తిగా వినియో గించకపోవడం, సక్రమంగా బియ్యం పంపిణీ చేయకపోవడం పేద పిల్లల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యధోరణికి అద్దం పడుతోంది. 2014-15 సంవత్సరంలో ప్రకటించిన 238 కరువు మండలాల్లో వేసవి సెలవుల్లో మధ్యాహ్న భోజనం పెట్టకుండా ఎగ్గొట్టిందని కాగ్ తెలిపింది. దీంతో పిల్లల్ని పస్తుపెట్టలేక పనులు వెతుక్కొంటూ ముంబాయి, బెంగుళూరు లాంటి ప్రాంతాలకు ప్రజలు వలసవెళ్ళడం పెరిగిందని విశ్లేషించింది.

### శనిసింగనాపూర్ - మహిళా వివక్షత

మహారాష్ట్రలో శనిసింగనాపూర్ ఆలయంలో ప్రవేశం కోసం ప్రయత్నించిన మహిళలను రక్షణ సిబ్బంది అడ్డుకోవడం ఉద్రిక్తతకు దారితీసింది. కొంతకాలంగా శనిసింగనాపూర్ ఆలయంలో మహిళా ప్రవేశ నిరాకరణ దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా వుంది. ఇటీవల రాష్ట్ర హైకోర్టు దేవాలయ ప్రవేశం మహిళల హక్కు అని, పూజలు నిర్వహించడం నిషేధించకూడదని ఇచ్చిన ఆదేశాలను కూడా బేఖాతరు చేయడం జరిగింది. పవిత్రంగా భావించే మతంలో స్త్రీ వివక్షత ఎంత వుందో, మతోన్మాద శక్తులు తమ పురుషాధిక్య భావజాలాన్ని రక్షించు కోవడానికి ఎంతకైనా ఎలా తెగబడగలరో ఈ సంఘటన కళ్ళకు కట్టినట్లు చూపుతోంది. ఆలయంలో స్త్రీ వివక్షత చూపడం రాజ్యాంగం కల్పించిన సమానత్వపు హక్కుకే విరుద్ధం అని భూమాత రంగరాణీ బ్రిగేడ్ నాయకురాలు తృప్తి దేశాయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

### కార్మిక సంస్కరణలకు వ్యతిరేకంగా ఫ్రాన్స్‌లో ఉద్యమాల హోరు

ఫ్రాన్స్ ప్రభుత్వం ఏకపక్షంగా తీసుకొన్న కార్మిక సంస్కరణల నిరసనగా దేశంలో వివిధ నగరాలలో లక్షలాదిమంది కార్మికులు, విద్యార్థులు కదంతొక్కారు. వీరికి ఇతర రంగాలకు చెందిన ప్రజలు కూడా మద్దతు తెలపడంతో నిరసనలహోరు తీవ్రతరమైంది. పారిస్‌లో 28వేలమందితో ప్రదర్శన జరగగా, ఫ్రాన్స్‌లో రెండవ పెద్ద నగరమైన మార్సెల్స్‌లో లక్షమందితో ప్రదర్శన జరిగింది. నాటిస్, రోయిన్, రెన్నీస్ నగరాల్లో ప్రదర్శనకారులను చెదరగొట్టేందుకు భాష్ప వాయువు ప్రయోగించాల్సి వచ్చింది. దేశం మొత్తంగా 12 లక్షల మంది పాల్గొనట్లు కార్మిక సంఘాలు ప్రకటించాయి. ఈ సంస్కరణలు అమలులోకి వస్తే ఇప్పుడున్న వేతనాలు మరింత తగ్గుతాయని, తక్కువ వేతనాలతో కూడిన ఉద్యోగాల సంఖ్య విపరీతంగా పెరుగుతుందని కార్మికులు ఆందోళన చెందుతున్నారు.

### బహ్రెయిన్ ఉపాధ్యాయ నాయకుడి విడుదుల

5 సంవత్సరాలుగా జైలులో నిర్బంధించబడిన బహ్రెయిన్ టీచర్స్ అసోసియేషన్ నాయకుడు అబుదీబ్‌ను ప్రభుత్వం ఎట్టకేలకు విడుదల చేసింది. విద్యలో సంస్కరణల కోసం సమ్మెకు పిలుపునిచ్చిన చిన్న కారణానికి 2011 నుండి బహ్రెయిన్ ప్రభుత్వం అబుదీబ్‌ను జైల్లో పెట్టింది. ప్రపంచవ్యాప్తంగా ఉపాధ్యాయ సంఘాల నిరసనలు, అమ్నెస్టీ ఇంటర్నేషనల్ ట్విట్టర్ ఉద్యమం, బ్రిటన్ సంఘాల ఆన్‌లైన్ క్యాంపెయిన్ తదితర ఒత్తిడుల మేరకు ఈ విడుదల జరిగింది. ఎడ్యుకేషన్ ఇంటర్నేషనల్ సెక్రటరీ వాన్ లీవెన్ విడుదలకు హర్షిస్తూ భవిష్యత్‌లో బహ్రెయిన్‌లో ట్రేడ్ యూనియన్ హక్కులు, నాణ్యమైన విద్యకు ఈ విజయం దోహదపడుతుందని తెలిపారు.

### లాటిన్ అమెరికాలో సామ్రాజ్యవాదుల కొత్త ఎత్తుగడలు

నేటి ప్రపంచం ఎదుర్కొంటున్న అసమానతలు, పేదరికం, నిరుద్యోగం, ప్రైవేటీకరణ సమస్యలకు పరిష్కారం చూపుతూ గత 15 సం॥లుగా వెనుజులా మొదలుకొని అనేక లాటిన్ అమెరికా దేశాల్లో వామపక్ష ప్రభుత్వాలు ఏర్పడడం చూస్తున్నాం. నానాటికి విస్తరిస్తున్న అభ్యుదయ శక్తుల్ని నిలవరించడానికి దోపిడీ ఆధారిత సామ్రాజ్యవాద శక్తులు నిరంతరం ప్రయత్నిస్తూనే వున్నాయి. సౌదీ అరేబియాను ప్రోత్సహించి ఆయిల్ ఉత్పత్తిని డిమాండ్‌కంటే ఎక్కువగా ఉత్పత్తిచేసి ఆయిల్ ధరలు తగ్గేవిధంగా చేశాయి. బ్యారెల ధర 30 డాలర్లలోపుకు పడిపోవడంతో వెనుజులా లాంటి ఆర్థిక వ్యవస్థలు తీవ్ర సంక్షోభంలోకి వెళ్ళిపోయాయి. ప్రజాసంక్షేమ కార్యక్రమాలు అమలుచేయడం కూడా ఆ ప్రభుత్వాలకు కష్టమైపోయింది. దీంతో మొదలైన ప్రజల అసంతృప్తిని అక్కడి వామపక్ష ప్రభుత్వాలను కూలదోయడానికి సామ్రాజ్యవాదులు వాడుకొంటున్నారు. అలాగే సాఫ్ట్ తిరుగుబాటు పేరుతో నయా ఉదారవాద విధానాలను వ్యతిరేకించే ప్రభుత్వాలను, వాటి అధినేతలను కూలదోయడానికి పూనుకొంటున్నాయి. హోండూరస్‌లో మాన్యుయేలా జెలియా, పరాగ్వేలో ఫెర్నాండో లూగో ప్రభుత్వాల విషయంలో ఇదే జరిగింది. ఈ దుష్టశక్తులు మొదట ప్రభుత్వాలపై నిరాధారమైన నిందారోపణలు ప్రచారంలోకి తెస్తాయి. తరువాత అభిశంసన చేస్తాయి. లేదా సైనిక తిరుగుబాటుకు పూనుకొంటాయి. ఇప్పుడు బ్రెజిల్‌లో ఆ ప్రయత్నమే జరుగుతోంది. అధ్యక్షురాలు దిల్మారౌసెఫ్‌పై అభిశంసన పెట్టారు. జరుగబోవు ఎన్నికల్లో ఫేవరేట్ అభ్యర్ధి అయినా లూలాపై అవినీతి బురద జల్లుతున్నాయి. అర్జెంటైనాలో ఇదే ఎత్తుగడలో అక్కడి వామపక్ష ప్రభుత్వాన్ని ఓడించి కార్పొరేట్లకు కొమ్ముకాచే అధ్యక్షుడ్ని గెలిపించారు. అయితే ప్రజాస్వామిక శక్తులు ఊరకనేలేవు. ఎదురు నిల్చిపోరాడుతూనే వున్నాయి. ఇప్పుడు సామ్రాజ్యవాదానికి, ప్రజానుకూల శక్తులకు మధ్య జరుగుతున్న యుద్ధం లాటిన్ అమెరికా అంతటా మనకు కనిపిస్తుంది.

## ఉద్యమవార్తలు పంపండి

ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటియఫ్) జిల్లా శాఖలు, మండల శాఖలు మీ జిల్లాలో, మండలంలో జరిగిన కార్యవర్గ ప్రాంతీయ సమావేశాలు, ధర్నాలు, పోరాటాలు, స్టడీ సర్కిల్ తదితర ఉద్యమవార్తలు ఐక్యఉపాధ్యాయకు పంపండి. ప్రతినెల 30లోపు అందిన వార్తలను మరుసటి నెల సంచికలో ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపే ఉద్యమ వార్తలను మీ శాఖల లెటర్ హెడ్‌పై తగిన వివరాలతో డిటిపి చేసిగాని, చేతివ్రాతతోగాని రాసి పోస్ట్‌లో పంపండి. లేదా మెయిల్ ద్వారా పంపండి. వీలుంటే తగిన పిక్సెల్ (రిజల్యూషన్ 200) కలిగిన ఫోటోను జత చేయండి. పేపర్ క్లిప్పింగ్స్, ప్రెస్‌నోట్ జిరాక్సులు పంపకండి.

**- సంపాదకవర్గం, ఐక్యఉపాధ్యాయ**

**రచనలు పంపవలసిన చిరునామా :**
చీఫ్ ఎడిటర్, ఐక్యఉపాధ్యాయ, 27-31-11, గవర్నరుపేట, పాలపర్తివారి వీధి, విజయవాడ-520002.
మెయిల్: **ikyopadhyaya1975@gmail.com**

# ఫ్యాప్టో మూడు దశల పోరాటాలు
## విద్యాశాఖా మంత్రి హామీలు

దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయ విద్యా రంగ సమస్యల పరిష్కారానికి ఫ్యాప్టో ఆధ్వర్యంలో మూడు దశల కార్యక్రమం నిర్వహించ బడింది.




మొదటి దశలో జనవరి 5,6,7 తేదీల్లో తాలూకా కేంద్రంలో ధర్నాలు, జనవరి 28వ తేదీన జిల్లా కేంద్రాల్లో ధర్నాలు విజయ వంతంగా జరిగాయి. జనవరి 28న జిల్లా కేంద్రాల్లో ధర్నాలకు ఒక రోజు ముందు జనవరి 27వ తేదీన విద్యాశాఖ కార్యదర్శి పాఠశాల విద్య కమీషనర్ ఫ్యాప్టోతో చర్చలు జరిపారు. ఈ చర్చల్లో ఫ్యాప్టో భాగస్వామ్య సంఘాల నాయకులు పాల్గొన్నారు.

విద్యాశాఖ అధికారులు మా స్థాయిలో సమస్యలన్ని పరిష్కారం చేస్తున్నాం. పాలసీ విషయాలు ప్రభుత్వం ముందుంచాం. ధర్నాలు విరమించాలని కోరారు.

ఫ్యాప్టో డిమాండ్స్‌లోని సమస్యలు విద్యాశాఖామంత్రి లేదా ముఖ్య మంత్రిస్థాయిలో పరిష్కారం కావలసినవి కావున వారు స్పందించి సమస్యలు పరిష్కరించాలి లేదా మూడవదశ కార్యక్రమం చేపడతామని ఫ్యాప్టో స్పష్టం చేసింది అయిన ప్రభుత్వంలో కదలిక రాలేదు.

మూడవదశ కార్యక్రమంగా అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం అయిన వెంటనే విజయవాడలో మార్చి 9వ తేదీ నుండి 14వ తేదీ వరకు ఒక్కొక్క రోజు రెండు జిల్లాల చొప్పున సామూహిక ధర్నాలు నిర్వహించి 15వ తేదీన కృష్ణ, గుంటూరు జిల్లాలతోపాటు అన్ని జిల్లాల నుండి పెద్దఎత్తున కదిలి వచ్చిన వేలాదిమంది ఉపాధ్యాయులతో "ఛలో విజయవాడ"కు పిలుపు నిచ్చాం. మార్చి 9వ తేదీన పశ్చిమ గోదావరి, అనంతపురం, 10వ తేదీన తూర్పుగోదావరి, కర్నూలు 11వ తేదీ నెల్లూరు, శ్రీకాకుళం 12వ తేదీ విజయనగరం, చిత్తూరు 13వ తేదీ ప్రకాశం, 14వ తేదీ విశాఖ, కడప 15వ తేదీన భారీ ర్యాలీ నిర్వహించ బడింది.

ఉపాధ్యాయుల పెద్ద సంఖ్య లో పాల్గొన్నారు. పోలీసుల ర్యాలీలో ఆంక్షల మధ్యన ఉత్కంఠ భరితంగా జరిగిన ర్యాలీ అనంతరం బహిరంగసభ నిర్వహించబడింది. 3వ దశ రాష్ట్రస్థాయి పోరాటంలో వేలాది మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ నినాదాలు చేస్తూ మండుటెండను సైతం లెక్కచేయకుండా ర్యాలీలో పాల్గొన్నారు.

3వ దశ పోరాటం జరిగిన 6 రోజుల పాటు ఫ్యాప్టో భాగ స్వామ్య సంఘాల రాష్ట్ర అధ్యక్షులు, ప్రధానకార్యదర్శులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

మార్చి 9వ తేదీన ధర్నాకు ఫ్యాప్టో చైర్మన్ కత్తి నరసింహారెడ్డి అధ్యక్షత వహించగా పిడిఎఫ్ ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావు ధర్నాను ప్రారంభించారు. సిఐటియు రాష్ట్ర కార్యదర్శి గఫూర్, ఏఐటియుసి నాయకులు సందేశం ఇచ్చారు. 10వ తేదీ ధర్నాకు ఫ్యాప్టో కో-చైర్మన్ పి.బాబురెడ్డి అధ్యక్షత వహించారు. ఉభయగోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ రాము సూర్యారావు ధర్నాను ప్రారంభించగా జెఎసి సెక్రటరీ జనరల్ ఐ.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. మూడవ రోజు ఫ్యాప్టో సెక్రటరీ జనరల్ డి.పాండురంగ వరప్రసాద్ అధ్యక్షత వహించగా పిడిఎఫ్ ఫ్లోర్ లీడర్ వి.బాల సుబ్రహ్మణ్యం ధర్నా ను ప్రారంభిం చారు. నాల్గవ రోజు ధర్నా కు ఫ్యాప్టో కో-చైర్మన్ జి.హృదయరాజు అధ్యక్షత వహించగా ఎమ్మెల్సీ యండపల్లి శ్రీనివాసులు రెడ్డి ప్రారంభించారు. అయిదవరోజు ఫ్యాప్టో డిప్యూటీ సెక్రటరీ జనరల్ ఎం.రవిచంద్ర అధ్యక్షత వహించగా ఎమ్మెల్సీలు బొడ్డు నాగేశ్వరరావు,

### ఫ్యాప్టో పోరాటాలకు పిడిఎఫ్ మద్దతు

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ఫ్యాప్టో ఆధ్వర్యంలో జరిగిన మూడు దశల పోరాటాల్లో పిడిఎఫ్ ఎమ్మెల్సీలు 6మంది పూర్తి మద్దతు తెలియజేయడమే కాకుండా ప్రతిరోజు స్వయంగా పాల్గొని తమ సంపూర్ణ సహకారాన్ని అందించారు. ఉపాధ్యాయ సంఘాల పక్షాన శాసనమండలిలో ప్రభుత్వాన్ని నిలదీశారు. సమస్యలపై ప్రభుత్వంతో పైరవీలు చేయడం కాదు. సంఘాలు తీసుకొనే నిర్ణయాలకు కట్టుబడి, సంఘాలతో కలిసి నడుస్తామని ప్రకటించారు.

ఫ్యాప్టో డిమాండ్స్‌పై వెంటనే చర్చలు జరపాలి అని ఉపాధ్యాయ సంఘాలు పోరాడితే వారితో చర్చలు జరిపే సాంప్రదాయం కొనసాగించాలంటూ పిడిఎఫ్ ఫ్లోర్ లీడర్ లేఖ పెట్టడంతో మంత్రి చర్చలకు ఏర్పాటు చేసి 2 గం॥లుపైగా చర్చించటం జరిగింది.





# హక్కుల కోసం మహిళలు పోరాడాలి



మహిళల హక్కులు, సమాన అవకాశాల కోసం పోరాడుతున్న అరుంధతీరాయ్, అరుణారాయ్, బృందాకారత్ తదితరుల బాటలో మహిళా ఉపాధ్యాయులు నడవాలని జెఏసి సెక్రటరీ జనరల్ మరియు యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఐ.వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మార్చి 6న కాకినాడ అంబేద్కర్ భవన్‌నందు యుటియఫ్ తూర్పుగోదావరి జిల్లా అసోసియేట్ అధ్యక్షురాలు ఎన్.అరుణకుమారి అధ్యక్షతన 'మహిళా టీచర్ల మహా సమ్మేళనం' జరిగింది. ఈ సందర్భంగా సమాజం – స్త్రీ పాత్ర అనే అంశంపై ఐ.వెంకటేశ్వరరావు ప్రసంగించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం అంటే ఒక వేడుక కాదని, అది శ్రామిక మహిళల సమ్మె సైరన్‌కు తార్కాణమని అని తెలియజేశారు. నేటి విద్యార్థినులు మలాలను స్ఫూర్తిగా తీసుకుని సమాజంలో జరుగుతున్న దురాగతాలను ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు. మహిళా ఉపాధ్యాయినీలు సాహిత్యాన్ని అధ్యయనం చేయాలని, పాఠశాలల్లో సంఘ సంస్కర్తల జీవితగాథల గురించి విద్యార్థులకు తెలియజేయాలని, సావిత్రీబాయ్‌ఫూలే వంటి వారి జయంతి సభలను పాఠశాలల్లో నిర్వహించాలని తద్వారా విద్యార్థులలో స్ఫూర్తిని నింపాలని అన్నారు. యుటియఫ్ అధ్యయనం, అధ్యాపనం, సామాజిక స్పృహ లక్ష్యాలతో పనిచేస్తోందని, జెండర్ స్పృహ అనేది సామాజిక స్పృహలో భాగమే అన్నారు. మహిళా ఉద్యోగులకు ముఖ్యమంత్రి ప్రకటించిన రెండు నెలల చైల్డ్‌కేర్ సెలవు కొరకు ఉద్యమించాలని పిలుపునిచ్చారు.

ముఖ్య అతిథిగా ఐద్వా రాష్ట్ర కార్యదర్శి డి.రమాదేవి మాట్లాడుతూ సంస్కృతి, సాంప్రదాయాలు, పండుగలలో కూడా మహిళల పట్ల వివక్షత ఉందన్నారు. నేటి సమాజంలో స్త్రీకి భద్రత కొరవడిందన్నారు. ఇటీవల దేశంలోను, రాష్ట్రంలోను జరిగిన కొన్ని సంఘటనలను ఆమె ఉదహరించారు. మహిళలు సమాన హక్కుల కోసం ఉద్యమించాలన్నారు. సిఐటియు రాష్ట్ర సహకార్యదర్శి జి.బేబీరాణి మాట్లాడుతూ పాలకవర్గాలు నేడు మహిళల సంఘటిత ఉద్యమాలను విచ్ఛిన్నం చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నాయన్నారు.

యుటియఫ్ ఉద్యమ సీనియర్ నాయకులు జి.చిట్టిబాబు మాట్లాడుతూ తూర్పుగోదావరి జిల్లా యుటియఫ్ ఉద్యమానికి పట్టుగొమ్మ అనీ, అందులో మహిళలు ఎక్కువ సంఖ్యలో పాల్గొంటున్నారని అన్నారు. జిల్లా ఉద్యమ చరిత్రలో ఈ సదస్సు ఒక మైలురాయిగా నిలుస్తుందని అన్నారు. యుటియఫ్ రాష్ట్ర మహిళా కార్యదర్శి ఎస్. జయప్రభ ప్రారంభోపన్యాసం చేశారు. ఈ సందర్భంగా యుటియఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ కె.సత్తిరాజు, ఐద్వా జిల్లా కార్యదర్శి టి.సావిత్రి, ప్రముఖ వైద్యురాలు ఎన్.ఉమ, కాకినాడ రూరల్ మండల విద్యాశాఖాధికారిణి యస్.విజయలక్ష్మీ దేవి, జిసిడిఓ టి.రామలక్ష్మిలు ప్రసంగించారు.

ఈ సదస్సుకు యుటియఫ్ జిల్లా కార్యదర్శి మరియు మహిళా సబ్ కమిటీ కన్వీనర్ ఎం.విజయగౌరి ఆహ్వానం పలుకగా, జిల్లా కార్యదర్శి వి.సోనీ వందన సమర్పణ చేశారు. రాష్ట్ర కౌన్సిలర్లు ఇ.శ్రీమణిలు కర్తవ్యాల రిపోర్టును ప్రవేశ పెట్టారు. జిడివికె కుమారి, ఎన్.వి.రత్నకుమారి, యం.కవిత, రాజమండ్రి రూరల్ శాఖ అధ్యక్షురాలు ఎస్.సరోజినిదేవిలు తీర్మానాలను ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా 'మహిళలు–సమాన హక్కులు, అవకాశాలు' అనే అంశంపై జరిగిన వ్యాస రచన కవితలు, కథానికల పోటీల విజేతలకు బహుమతి ప్రదానం జరిగింది. ఈ సమావేశంలో యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి కెఎస్ఎస్ ప్రసాద్, జిల్లా బాధ్యులు జి.ప్రభాకరవర్మ, డివి రాఘవులు, టి.కామేశ్వరరావు, జోగా అప్పారావు, కెవి ప్రసాద్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

శాఖల పరిధిలో మహిళా దినోత్సవాలు రాజోలు, మామిడికుదురు, పి.గన్నవరం, అంబాజీపేట, కొత్తపేట, ఆత్రేయపురం, రామచంద్ర పురం, తాళ్ళరేవు, గోకవరం, సీతానగరం, రంపచోడవరం, గంగ వరం (ఏజెన్సీ), విఆర్ పురం, పెద్దాపురం, తుని, ఏలేశ్వరం మరియు ప్రాంతీయంగా అమలాపురం నందు మార్చి 8న నిర్వహించడమైనది.

## ఫ్యాప్టో మూడు దశల పోరాటాలు

యండపల్లి శ్రీనివాసులురెడ్డి, ఏఎస్ రామకృష్ణ ధర్నాలో పాల్గొని మద్దతు తెలిపారు. 6వ రోజు చివరి రోజు ర్యాలీ, బహిరంగసభలో పిడిఎఫ్ ఎమ్మెల్సీలు వి.బాల సుబ్రహ్మణ్యం, యండపల్లి శ్రీనివాసులురెడ్డి, బొడ్డు నాగేశ్వరరావులు పాల్గొన్నారు.

ఫ్యాప్టో ఆధ్వర్యంలో 3దశల పోరాట కార్యక్రమం అనంతరం విద్యాశాఖామంత్రి శ్రీ గంటా శ్రీనివాసరావు, విద్యాశాఖ కార్యదర్శి శ్రీ ఆర్‌పి సిసోడియా, పాఠశాల విద్యా కమీషనర్ శ్రీ కె.సంధ్యారాణి గార్లు సమస్యలపై చర్చించారు.

ఉపాధ్యాయ సమస్యలపై ఫ్యాప్టోతో మార్చి 21వ తేదీన జరిగిన చర్చల్లో విద్యా శాఖామంత్రి ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఫ్యాప్టో కో–కన్వీనర్, యుటియఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.బాబురెడ్డి డిమాండ్ చేశారు.



# అంబేద్కర్ ఆలోచనలు – ఆచరణాత్మక ప్రాధాన్యత

ఈ సంవత్సరం అంబేద్కర్ జయంతికి ఒక ప్రత్యేక ప్రాధాన్యత ఉంది. ఇది బాబాసాహెబ్ 125వ జయంతి కావడం ఒకటైతే, అంబేద్కర్ ఆలోచనలకు గతంలో ఎప్పటికంటే కూడా ప్రాధాన్యత పెరగడం అంతకంటే ముఖ్యమైనది. ఈ రోజు దేశవ్యాప్తంగా జరుగుతున్న పరిణామాలు అంబేద్కర్ యొక్క ఆలోచనా విధానాన్ని లోతుగా అధ్యయనం చేయాల్సిన అవసరాన్ని తెలియజేస్తున్నాయి. ఎందుకంటే విభిన్న దృక్పథాలు కలిగిన వ్యక్తులు, రాజకీయ పార్టీలు తమ అవసరాలకు, ప్రయోజనాలకనుగుణంగా అంబేద్కర్ గురించి మాట్లాడుతున్నారు. ప్రచారం చేస్తున్నారు.

అస్పృశ్యతా నివారణ, కులనిర్మూలన, ఛాందసభావాలు, మూఢ విశ్వాసాలకు వ్యతిరేకంగా తన జీవితకాలమంతా పోరాడిన మహా వ్యక్తిగా అంబేద్కర్ ప్రసిద్ధి చెందారు. సామాజిక న్యాయం కోసం జరిగే పోరాటాలకు ఆయనే నేటికీ తరగని స్ఫూర్తిగా నిలిచారు.

1891 ఏప్రిల్ 14న మధ్యప్రదేశ్‌లోని (ప్రస్తుతం మహారాష్ట్ర) 'మౌ' పట్టణంలో ఆయన జన్మించారు. ఆయన చిన్నతనంనుంచే కష్టాలను చూశారు. భారత సమాజంలో ఉన్న కులవివక్షను, అవమానాలను ఎదుర్కొన్నారు. ఎన్నో ఆటంకాలను అధిగమించి ఉన్నత విద్యను అభ్యసించారు. తన జీవితానుభవంనుంచే ఆయన స్పష్టమైన కొన్ని ఆలోచనలను, అభిప్రాయాలను వ్యక్తం చేశారు. కులాన్ని తద్వారా అంటరానితనాన్ని నిర్మూలించాల్సిన అవసరాన్ని గుర్తించి దానికోసం పోరాటం చేశారు. హిందూ మత వ్యవస్థలో సామాజిక న్యాయం సాధ్యంకాదన్న స్పష్టమైన భావంతో, హిందూమతంలో జన్మించిన తాను మరణించడం మాత్రం హిందువుగా మరణించను అని బౌద్ధమతం స్వీకరించి భవిష్యత్తు తరాలకు హిందూ మతంలో ఉన్న కులవ్యవస్థను ధ్వంసం చేయాల్సిన అవసరాన్ని చాటి చెప్పారు.


కె.నాగమల్లేశ్వర రావు

యుటిఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు


విద్య మాత్రమే సమాజాన్ని మార్చగలదు. విద్య ద్వారా మాత్రమే అణగారి వర్గాలు అభివృద్ధి చెందుతాయి అని విద్య అందరికీ అందుబాటులో ఉండాలని ప్రయత్నం చేశారు. భారత రాజ్యాంగ నిర్మాతగా ప్రపంచంలోని అనేక దేశాల రాజ్యాంగాలను పరిశీలించే క్రమంలో మౌలికమైన విద్యారంగం ప్రభుత్వరంగంలో ఉండాల్సిన అవసరాన్ని ఆయన గుర్తించారు. బలహీనవర్గాల ప్రయోజనాలు కాపాడడం కోసం రిజర్వేషన్లు ప్రవేశ పెట్టడం ద్వారా అంబేద్కర్ గొప్పకృషి చేశారు. వాస్తవానికి అంబేద్కర్ సామాన్యుల ప్రయోజనాలు కాపాడే అంశాలను ప్రాథమిక హక్కులుగా పెట్టాలని భావించినా పాలకవర్గాలు వాటిని ఆదేశిక సూత్రాలకే పరిమితం చేశాయి. ఉదాహరణకు '6-14 సం॥ల బాలలకు ఉచిత నిర్బంధ విద్య' అనే అంశాన్ని ప్రాథమిక హక్కుల జాబితాలో ఉంచాల్సి ఉండగా దానిని ఆదేశిక సూత్రాలలో మాత్రమే పెట్టారు. ప్రజాస్వామ్య శక్తుల బలమైన పోరాటాల తరువాత 2010 నుంచి దానిని మార్పు చేసి 'విద్యాహక్కు చట్టం' తెచ్చారు. అయినా అంబేద్కర్ చెప్పిన 'ఉచిత నిర్బంధ విద్య' అనే దానిని ప్రభుత్వాలు అమలు చేయడం లేదు. పైగా విద్యను మరింత ఖరీదైన సరుకుగా మార్చేశారు. 1991 నుంచి భారత దేశంలో అమలవుతున్న ఆర్థిక సంస్కరణల్లో భాగంగా ప్రభుత్వ విద్యను గాలికొదిలేసి ప్రైవేట్, కార్పొరేట్ విద్యను ప్రభుత్వమే ప్రత్యక్షంగా, పరోక్షంగా ప్రోత్సహించే పనిని నెత్తికెత్తుకొని అంబేద్కర్ ఆశయాలకు తిలోదకాలిచ్చింది.

అంబేద్కర్ శతజయంతి సందర్భంగా 1991లో భారతరత్న బిరుదు ఇచ్చి పార్లమెంట్‌లో ఆయన చిత్రపటాన్నైతే పెట్టారు. కానీ 1991నుంచే ప్రారంభించిన సరళీకృత ఆర్థిక విధానాలు అంబేద్కర్ ఆలోచనలను ధ్వంసం చేయడం ప్రారంభించాయి. సంక్షేమ పథకాలు, రిజర్వేషన్లు, భూసంస్కరణల రద్దు, ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణలాంటి చర్యల వల్ల అణగారిన వర్గాలు నష్టపోతున్నాయి. మరోవైపు దేశంలో ఈ రోజు అంబేద్కర్ ఆలోచనలు, ఆశయాలకు పూర్తివిరుద్ధమైన మతతత్వ శక్తులు బలపడటం చూస్తున్నాం. 'దేశభక్తి' పేరుతో (ముసుగులో) సనాతన హైందవ సాంప్రదాయాన్ని, ఛాందస భావాలను, మూఢ విశ్వాసాలను సమాజంలోకి ప్రవేశపెట్టడాన్ని మనం చూస్తున్నాం. వారి భావజాలం వ్యాప్తికోసం విశ్వ విద్యాలయాలను రణరంగంగా మారుస్తున్న పరిస్థితి. ఖచ్చితంగా ఇది అంబేద్కర్ ఆలోచనలను అణచి వేయడమే. ఇవన్నీ చేస్తూ మరొక ముసుగులో తామే అంబేద్కర్ వారసులమనే ప్రచారం చేయడం ఒక విషాదకరమైన వైపరీత్యం.

అణగారిన వర్గాలనుంచి వచ్చిన మేధావిగా ఆయన అనేక రచనలు కూడా చేశారు. 'మతాలు-పుట్టు పూర్వోత్తరాలు' అనే పరిశోధనా వ్యాసం', 'భారత దేశంలోని వాణిజ్యం' అనే పరిశోధనా వ్యాసానికి గౌరవ డాక్టరేట్ ఇచ్చింది. "భారత దేశ జాతీయ ఆదాయం - చారిత్రక పరిశీలన" అనే వ్యాసానికి కొలంబియా యూనివర్శిటీ గౌరవ డాక్టరేట్ ఇచ్చింది. కులనిర్మూలన (1935లో) గ్రంథరచన చేశారు. నిమ్న జాతుల అభ్యున్నతికి 'బహిష్కృత హితకారిణి' సంస్థ స్థాపించారు. స్వాతంత్ర్యం కోసం జరిగే చర్చల్లో దళితులకు కూడా స్థానం కల్పించాలని పట్టుపట్టారు. భారత రాజ్యాంగాన్ని నిర్మించేటప్పుడు కూడా నిమ్న జాతులను సంప్రదించాలని వాదించేవారు. రాజకీయ కృషిలో భాగంగా 1936లో 'ఇండిపెండెంట్ లేబర్ పార్టీ'ని స్థాపించారు. స్వాతంత్ర భారత మొదటి ప్రభుత్వం, పండిట్ నెహ్రూ ప్రధానమంత్రిత్వంలో పనిచేసిన మంత్రివర్గంలో మొదటి న్యాయశాఖా మంత్రిగా పనిచేశారు.

అంబేద్కర్ జీవితాన్ని శాస్త్రీయ దృష్టితో విశ్లేషించాలి. అప్పుడే పరిపూర్ణ అంబేద్కర్‌ను చూడగలం. అలాకాకుండా కులానికో, మతానికో, ప్రాంతానికో పరిమితం చేస్తే మహోన్నతమైన వ్యక్తిత్వాన్ని, ఆలోచనా విధానాన్ని తక్కువ చేసిన వారమవుతాం. ఇది సంకుచిత తత్వానికి పరిమితం చేస్తుంది. ఆయన ఆలోచనా విధానం, వ్యక్తిత్వం మొత్తం భారతావనికి చెందినదిగానే ఉండాలి తప్ప హద్దులు వేయడం సరికాదు. అంబేద్కర్ ఆలోచనల్లో సామాజిక మార్పుకు ఉపకరించే అంశాలు అనేకం ఉన్నాయి. వాటిని వెలికితీసి, విశ్లేషణ చేసి వాటి అసలు స్వరూపం చెడిపోకుండా సామాజిక మార్పు కోసం పోరాటం చేసే వ్యక్తులు, సంస్థలకు ఆయుధాలుగా అందించాల్సిన అవసరం ఉంది. భారతదేశంలో అత్యంత దుర్మార్గమైన కులవ్యవస్థకు మూలమైన ఫ్యూడలిజంను నాశనం చేయడానికి అంబేద్కర్ వ్యక్తిత్వం ఉపయోగపడుతుంది. దానికోసం ఆయన విశేషంగా కృషి చేశారు. ఇటువంటి పరిస్థితిలో పాతకాలంలో అభ్యుదయ వాదులు అందించిన దానికన్నా ఒక పదునైన ఆయుధాన్ని అంబేద్కర్‌నుంచి మనం పొందచ్చు. సామాజిక మార్పుకోసం ఆ ఆయుధంతో ముందు సాగాలి.

# విద్యతోనే ప్రజాస్వామ్య మనుగడ



యుటియఫ్ వ్యవస్థాపక ప్రధానకార్యదర్శి అమరజీవి అప్పారి వెంకటస్వామి 15వ వర్ధంతి సందర్భంగా రాష్ట్రస్థాయి స్మారకోపన్యాసం సభ శ్రీకాకుళం డా॥బిఆర్ అంబేద్కర్ ఆడిటోరియంలో మార్చి 27న విజయవంతంగా జరిగింది.

కేంద్ర ఇంధన శాఖ మాజీ కార్యదర్శి మరియు విశాఖ నగర అభివృద్ధి కమిటీ కన్వీనర్ ఇఏఎస్ శర్మ రిటైర్డ్ ఐఏఎస్ ఆఫీసర్ ప్రధాన వక్తగా జరిగిన సభకు యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఐ. వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించారు.

"సమకాలీన భారత దేశంలో విద్యారంగం - ప్రజాస్వామ్యం" అనే అంశంపై ఇఏఎస్ శర్మ మాట్లాడుతూ దేశంలో ప్రజాస్వామ్యం బలపడాలంటే విద్య అభివృద్ధి చెందాలన్నారు. విద్యార్థుల్లో, యువకుల్లో ప్రశ్నించేతత్వం నెలకొల్పితేనే ఆలోచనలు, విలువలు పెరుగుతాయని అన్నారు. విద్యారంగంలో కీలక పాత్ర వహించే ఉపాధ్యాయులు విద్య ద్వారా ప్రజాస్వామిక విలువల్ని నిలబెట్టగలరని అన్నారు.

సామాజిక స్పృహతో పనిచేయాలనే ఆశయంతో యుటియఫ్‌ని నిర్మించిన అప్పారి ఆశయాన్ని సాధించాలంటే ఉపాధ్యాయులు ఆయన్ని ఆదర్శంగా తీసుకొని పనిచేయాలన్నారు. మహిళలు ఉద్యమాల్లోకి రావాలని పిలుపునిచ్చారు. మహిళలు ముందుకు వచ్చిన రోజు ప్రజాస్వామ్యం బలపడుతుంది, ఉద్యమాలు బలపడతాయన్నారు. ప్రజాస్వామ్యం బలపడితే పాలకవర్గాలకు భయం. అందుకే మహిళా బిల్లు పార్లమెంట్‌లో ఆమోదించలేదని అన్నారు.

దేశంలో పరిస్థితులు వేగంగా మారుతున్నాయి. పాలకుల గురించి ఏం మాట్లాడినా జాతి వ్యతిరేకులు అని ముద్ర వేస్తున్నారు. ప్రస్తుతం స్వచ్ఛ భారత్ కాదు స్వేచ్ఛా భారత్ అవసరమైందని అన్నారు. విద్య మాత్రమే స్వేచ్ఛను ఇస్తుంది. విద్య చైతన్యం, విచక్షణ ఇస్తుంది అందుకే నేడు విశ్వ విద్యాలయాల మీద దాడులు పెరిగాయి. విద్యా విధానాల్లో మార్పులు వస్తున్నాయి. సమాజంలో అసమానతలు పెద్ద సమస్యగా ఉంది.

సామాజిక న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం కలిగిన దేశంగా ఉండాలని రాజ్యాంగం రాసిన అంబేద్కర్‌ను కూడ ప్రక్కన పెడుతున్నారని విమర్శించారు. ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామిక దేశం అయిన భారత దేశంలో ఎన్నికలంటే డబ్బు - సారాయిగా మార్చారన్నారు. మానవ వనరుల అభివృద్ధిలో 131వ స్థానంలో ఉన్న మనం లిక్కర్ అమ్మకాల్లో 3వ స్థానంలో ఉన్నామన్నారు.

ఎన్నికల్లో తమకు ఏమి కావాలో ప్రజలే చర్చించాలన్నారు. ప్రజా మేనిఫెస్టో తయారుచేసి ఓట్ల కోసం వచ్చినవారికి చూపించి ప్రజా మేనిఫెస్టోని అమలు చేయాలనే డిమాండ్ రావాలన్నారు. ప్రజలు ప్రశ్నించడం మొదలెడితే ప్రజాస్వామ్యం బలపడుతుందని అన్నారు. ఉపాధ్యాయులు ప్రజలతో ఉండాలని, ప్రజా సమస్యలు గుర్తించాలి. వాటి పరిష్కార మార్గాలు చూపాలి అప్పుడు ఉపాధ్యాయ ఉద్యమాలకు ప్రజల అండకూడా ఉంటుందని అన్నారు.

రాష్ట్ర అధ్యక్షులు ఐ.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ అప్పారి వెంకటస్వామి మరణించి 15 సంవత్సరాలు అయినా వారు నిర్మించిన ఉద్యమం రోజు రోజుకు ముందుకు వెళ్తోందని అన్నారు. ఉపాధ్యాయ ఉద్యమంలో వచ్చిన పెడధోరణులను ఎదిరించి 1974 ఆగస్టు 10న యుటియఫ్ ఏర్పాటు చేశారన్నారు. అప్పటినుండి అన్ని ప్రాంతాలు, మేనేజ్‌మెంట్లు కేడర్లకు యుటియఫ్ విస్తరించడంలో, రాష్ట్రంలో వేలాదిమంది కార్యకర్తల్ని తయారు చేయటంలో, ఆర్థిక క్రమశిక్షణ, సమరశీల పోరాటాల స్ఫూర్తిని నింపిన వారు ఏవిఎస్. వారి ఆశయాల కనుగుణంగా ఉద్యమాన్ని నిర్మించడమే వారికిచ్చే నివాళి అని అన్నారు.

యుటియఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.బాబురెడ్డి మాట్లాడుతూ బతకలేని బడిపంతుల్ని తలెత్తుకుని సమాజంలో ఉన్నత స్థానంలో నిలబెట్టింది, ఉపాధ్యాయ ఉద్యమాలేనని, ఇప్పుడు అనుభవిస్తున్న సౌకర్యాలన్నీ పోరాటాల ద్వారా సాధించుకున్నవే తప్ప ఎవరు భిక్షగా ఇవ్వలేదని అన్నారు. మారిన రాజకీయ పరిణామాల నేపథ్యంలో సంస్కరణల బాటలో నడిచే నేటి పాలకవర్గాలు ఉన్న హక్కుల్ని కాలరాస్తున్నారని, అందులో భాగమే సామాజిక భద్రతగా ఉన్న పెన్షన్ రద్దు చేసి కాంట్రిబ్యూటరీ పెన్షన్ పథకం ముందుకు తెచ్చారని ఇది ఉద్యోగుల, ఉపాధ్యాయుల, కార్మికులకు తీవ్ర నష్టమని అన్నారు. ఉపాధ్యాయులంతా ఐక్యంగా ఉద్యోగ, కార్మిక సంఘాలతో కలిసి రాష్ట్ర, దేశ స్థాయిలో ఉద్యమాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

విద్యారంగం పట్ల ప్రభుత్వం బాధ్యత నుండి తప్పుకుని కార్పొరేట్ సంస్థలకు అప్పజెప్పే పథకాలు తయారు చేస్తున్నదని, ప్రజల సహకారంతో ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకోవాలని అన్నారు. అనంతరం ఉపాధ్యాయుల సమస్యలపై ఫ్యాప్టోతో విద్యాశాఖా మంత్రి గంటా శ్రీనివాసరావు జరిపిన చర్చల వివరాలు సభకు తెలియజేశారు.

రాష్ట్ర కార్యదర్శి గొంటి గిరిధర్ వందన సమర్పణతో సమావేశం ముగిసింది.. ఈ సభలో రాష్ట్ర సహాధ్యక్షులు కె.విజయగౌరి, రాష్ట్ర కార్యదర్శులు ఎస్‌కె సాబ్జీ, డి.రాములతో పాటు శ్రీకాకుళం జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు రెడ్డి మోహనరావు, రవీంద్రచౌదరితో పాటు పెద్ద సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు. చక్కని ఏర్పాట్లతో శ్రీకాకుళంలో స్ఫూర్తిదాయకమైన సభను నిర్వహించిన జిల్లాశాఖకు, కార్యకర్తలకు అభినందనలు.

# చెముడుపాటి తాత - హామీలు

హుషారుగా ఈల వేసుకుంటూ వచ్చేడు సుబ్బారావు. ఆ సంతోషానికి కారణం ఏమిటోనని ఆరాతీసేను. "ప్రభుత్వం నెమ్మదిగా మన రూట్లోకి వస్తోంది గురూ గారూ! మన వాళ్లు చేసిన ప్రయత్నాలు, ఉద్యమాలు ఫలిస్తున్నాయి" అన్నాడు. "ఉద్యమాలు ఫలితాలనిస్తాయి. కాకపోతే ఆ ఫలితాలు ఒక్కోసారి వెంటవెంటనే వస్తాయి. కొన్ని దీర్ఘకాలం తర్వాత ఫలితాల నిస్తాయి. ఇంతనే ప్రభుత్వం సానుకూలంగా ఉందన్న నీ నిర్ధారణే ఇంటరెస్టింగ్‌గా ఉన్న అంశం. ఏ ప్రాతిపదికన అంటున్నావు ఆ మాట?" అనడిగేను. వివరంగా చెప్పుకొచ్చేడు సుబ్బారావు.

"ఉద్యోగుల, ఉపాధ్యాయులకి ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉం టుంది అని స్వయానా ముఖ్యమంత్రే శ్రీకాకుళంలో ఎన్జీవోల మహా సభలో చెప్పేడు గదా. అందుకే 43% ఫిట్‌మెంట్ ఇచ్చేనని దాఖలా చూపించేడు గదా. విద్యామంత్రి కూడ ఈ మధ్య మన సంఘాలని పిల్చి చర్చలు జరిపి సమస్యల్ని పరిష్కరిస్తామని హామీ ఇచ్చేడు గదా. సాంఘిక సంక్షేమ హాస్టళ్లనన్నింటినీ గురుకుల పాఠశాలలుగా పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తామని సాంఘిక సంక్షేమమంత్రి ప్రకటించేడు గదా. అన్నట్లు మొన్న మార్చి 30న ముఖ్యమంత్రి శాసనమండలిలో డబ్బుకేం కొరతలేదు; విద్యారంగాన్ని మెరుగుపరచడానికి ఎక్కడి నుంచైనా అప్పు తెచ్చైనా ఎంతైనా తెస్తాం. మీరు అభివృద్ధి చేయండి అని చెప్పేడు గదా. ఇంకా ఏం ప్రాతిపదిక కావాలండీ మీకు?" అనడిగాడు.

**కబుర్లు**



ఎంవిఎస్ శర్మ
శాసనమండలి సభ్యులు

"అవునూ, మీ స్కూలులో మిడ్ డే మీల్స్ షెడ్ కట్టేరా?" అనడిగేను. "లేదు గురూగారు; ఫండ్స్ రాలేదట" సుబ్బారావు జవాబు. మీ మండల కేంద్రంలోని జడ్ పి హైస్కూలు కాంపౌండ్‌వాల్ పూర్తైందా? నా ప్రశ్న.

"లేదండీ- శాంక్షన్ కాలేదన్నారు" అతని సమాధానం.

"అక్కడి కంప్యూటర్లని ఈ మధ్య ఎవరో ఎత్తుకు పోయేరట నిజమేనా?" ప్రశ్న.

"అవునండీ. నైట్‌వాచ్‌మన్ లేడు. అసలా పోస్టే శాంక్షన్ చెయ్యలేదట. ఎవరో అదునుచూసి ఎత్తుకెళ్లారు" -సమాధానం.

"మిడ్ డే మీల్స్ బిల్స్ ఎన్ని నెలలు బకాయి?" "ఆరు నెలలపై మాటేనండీ". డిఎస్‌సి ఎప్పుడు ప్రకటించేరు? 2014లోనండీ.

"నియామకాలు జరిగిందెప్పుడు?" "ఏదీ? ఇంకా కాలేదు గదా".

"మీ పక్కహైస్కూల్‌లో టెంత్ పరీక్షలు నేలమీదే కూర్చోని రాస్తు న్నారని పత్రికల్లో చూశాను" "అవున్సార్. అక్కడ బెంచీలు లేవుమరి. మన దౌర్భాగ్యం."

"మీ ఊర్లోనే హైస్కూలు ఉందిగా! అక్కడ ఎగ్జామ్ సెంటర్ ఎందుకు ఇవ్వలేదు".

"అదేసార్! దానికి కాంపౌండ్‌వాల్, గేటు, సెక్యూరిటీ, మంచినీటి సౌకర్యం లేవట. అవుంటేనేగాని ఇవ్వరట సార్".

ఇలా ప్రశ్న, సమాధానం జరిగిపోతున్నాయి. ఈలోపు గురుకుల పాఠశాలల సంఘం కార్యదర్శి వచ్చేడు. "ఏమండీ రంగారావు గారూ! అలా నీరసంగా ఉన్నారు?" అనడి గేను. "ఏంచెప్ప మంటారు? మీ అందరి ఇళ్ళలోనూ విద్యుత్‌దీపాలు మా ఇళ్లల్లో ఇంకా దీపం బుడ్డీలే" అని కవితాత్మకంగా అన్నాడు. ఏమైందండీ? అనడిగాను. "మీకు పిఆర్‌సి వచ్చి చాన్నాళ్లయింది. మాకు మాత్రం ఇదిగో రేపు, మాపు అని దాటేస్తున్నారు. ఇస్తామంటారు. కాని ఇవ్వరు. ఛస్తున్నాం మంత్రులచుట్టూ తిరగలేక'' అని నిట్టూర్చాడు రంగారావు. ఈలోపు భాషా పండితుడు విశ్వనాథశాస్త్రి వచ్చేడు. "ఏమైందయ్యా మీ అప్‌గ్రేడేషన్?" అనడిగాను. "అదేదో బ్రహ్మపదార్థం లాగుందండీ. చాగంటి కోటీశ్వరరావు గారు చెప్తుంటే అర్థమైనట్టే వుంటుంది కాని ఆచరణలో పెడదామంటే కుదరనిపని. అలాగే మంత్రి దగ్గరకెళ్తే అయిపోందిరా పని అనిపిస్తుంది. తిరిగొచ్చాక చూస్తే ఎక్కడవేసిన గొంగళీ అక్కడే ఉన్నట్టు ఉంది. ఏమిటో! అంతుపట్టడం లేదు". అన్నాడు విశ్వనాథ శాస్త్రి.

సుబ్బారావు ఇంతలో దిగ్గున లేచాడు. "గురూ గారూ! మీ దగ్గరి కొచ్చేదాకా గొప్ప కులాసాగా ఉన్నాను. మీరేవో ప్రశ్నలడిగేరు. ఈలోపు రంగారావు గారూ, శాస్త్రి గారూ వచ్చి ఇంకేవో చెప్పేరు. మొత్తం మీద నా గాలి తీసేసేరండీ! ఏమిటి సార్ ఇది?" అన్నాడు.

"ఈ ప్రభుత్వాన్ని, మంత్రుల కబుర్లనీ చూస్తుంటే మా చెముడుపాటి తాతయ్య గుర్తుకొస్తున్నాడయ్యా" అన్నాను. "ఎవరా తాత? ఏమా కథ?" అనడిగేరు ముగ్గురూ.

"చెముడుపాటి తాతయ్యగారు ఒకప్పుడు ఎస్టేట్ జమీందారు. ఆ ఎస్టేట్ కాస్తా స్వతంత్రం వచ్చాక పోయింది. వేరే ఆస్తులూ గట్రా ఏమీ లేవు. కాని ఆయన మాత్రం తెల్లని లాల్చీ, ధోవతీ ధరించి రోడ్డు మీద నడుస్తూ దారినపోయే, వాళ్లని పలకరిస్తూ ఉండేవాడు. అదేమైనా మామూలు పలకరింపులా! హామీల వర్షమే. "ఏమోయ్! మీ ఇల్లు రిపేరు చేయిస్తున్నావట! నా దగ్గరికి పంపు. మంచి టేకు కలప ఉంది. తీసుకు పోయి వాడుకో" ఏమమ్మా! ఆరోగ్యం బాలేదా! నేనుత్తరం రాసిస్తా పట్నం డాక్టరు దగ్గర చూపించుకో. ఫీజు సంగతి నేచూసుకుంటాను". "ఏమోయ్! ఉద్యోగం వచ్చిందా? లేదా! అయితే నేను ఫోను చేస్తాను పోయి ఆ షుగర్ ఫ్యాక్టరీలో మేనేజర్‌గా చేరిపో" "ఏమండీ! డబ్బుకి ఇబ్బందైతే నాకు చెప్పొచ్చుగా. రేపురండి! నేను సర్దుతా" -ఇలా ఆ హామీల వర్షం సాగిపోతూనే ఉంటుంది.

ఇవన్నీ ఎలానెరవేరుస్తాడో అని కుతూహలంకొద్దీ మర్నాడు నేను ఆయనింటికి వెళ్లా. ఎవరూ లేరు. ఇంటికొచ్చాక విషయం చెప్తే మా అమ్మ నవ్వి "ఒరే చెముడుపాటి తాత హామీలని ఎవర్రా నమ్మేది! చేతిలో చిల్లి గవ్వలేదు గాని హామీలకిమాత్రం కొదవ ఉండదు! నీలాంటి వెర్రిబాగుల వాడెవడో నమ్మాలి మరి!" అనంది.

ఇంకాపెయ్యండి సార్! మీ చెముడిపాటి తాతయ్య గురించి ఎందుకు చెప్పేరో నాకర్థమైపోయింది. ఇక ఉంటాను. శెలవ్. అని సుబ్బారావు అదే పోత.

**SMS Alert**

**చందాదారులకు విజ్ఞప్తి :** ఐక్యఉపాధ్యాయ పత్రిక చందాదారులుగా వున్న వారు మీ చందా నంబర్, పేరు, జిల్లా, ఫోన్ నెంబర్ పోస్టుకార్డు / ఇ-మెయిల్ ద్వారా పంపగలరు. ప్రతి నెల పత్రిక 11,12 తేదీలలో పోస్టు అవుతుంది. వెంటనే మీకు మెసేజ్ ఆటో జనరేట్ అయి మీ మొబైల్‌కి మెసేజ్ వస్తుంది. పైన తెలిపిన వివరాలతో పాటు ఒక సంవత్సరం / 5 సం॥ / 10 సం॥ / ఏజెన్సీ ఏదనే వివరం కూడా తెలుపగలరు. **- సంపాదకవర్గం**

# మున్సిపల్ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

మున్సిపల్ ఉపాధ్యాయుల సమస్యలపై దీర్ఘకాలంగా అనేక పోరాటాలు, ప్రాతినిధ్యాలు చేస్తున్నప్పటికీ ప్రధాన సమస్యలు పరిష్కారం కావడం లేదు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మంత్రి, అధికారులతో అనేక ప్రాతినిధ్యాలు చేశాము. పురపాలక శాఖా మాత్యులుగాని, అధికారులుగాని పెద్దగా స్పందించ లేదు. మంత్రి మున్సిపల్ పాఠశాలలో ఐఐటి, ఫౌండేషన్ కోర్సులు పెట్టడమే అభివృద్ధిగా ప్రచారం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో మున్సిపల్ శాఖామంత్రి ఉపాధ్యాయ సంఘాలను చర్చలకు ఆహ్వానించారు.

మున్సిపల్ ఉపాధ్యాయుల సమస్యలపై మంత్రి ఆదేశం మేరకు మార్చి 29న మంత్రి ఛాంబర్‌లో ఉపాధ్యాయ సంఘాలతో చర్చలు జరిగాయి. పురపాలక శాఖామాత్యు లు పి.నారాయణ, కమీషనర్ & డైరెక్టర్ కె. కన్నబాబు, ఓ.ఎస్.డి.చంద్రశేఖర్ యుటియఫ్ నుండి ఐ.వెంకటేశ్వరరావు ఇతర ఉపాధ్యాయ సంఘాల నేతలు చర్చల్లో పాల్గొన్నారు. తొలుత ఉపాధ్యాయుల సమస్యలు కమీషనర్, ఓఎస్‌డి లకు వివరించడమైనది. తదుపరి మంత్రి సమక్షంలో కొన్ని నిర్ణయాలు తీసుకోవడమైనది. మున్సిపల్ ఉపాధ్యాయుల బదిలీలు, రేషనలైజేషన్ ప్రక్రియ ఏప్రిల్ నెలాఖరుకు పూర్తి చెయ్యాలని, అందుకు అవసరమైన చర్యలు వెంటనే ప్రారంభించాలని కమీషనర్‌ను మంత్రి ఆదేశించారు. ఉపాధ్యాయుల సర్వీస్ విషయాలు చూడడానికి ప్రత్యేకంగా స్పెషల్ ఆఫీసర్ ఐ.ఎఫ్.ఎస్. సర్వీస్ అధికారి ఛాంగ్‌ను నియామకం చేయాలని దీనికి జి.ఎ.డి.తో సంప్రదించి రేపే ఉత్తర్వులివ్వాలని కమీషనర్‌ను ఆదేశిం చారు. అయితే అందుకు ఆయన అంగీకరించలేదు. ఉపాధ్యాయుల సర్వీస్‌రూల్స్ వెంటనే విడుదల చేయాలని, పి.యఫ్. సమస్యలు పరిష్కరించాలని, స్కూల్ ఎడ్యుకేషన్‌లో అమలు జరుగుతున్న వాటిని మున్సిపల్ ఉపాధ్యాయులకు కూడా వెంటనే వర్తింపజేయాలని మంత్రి ఆదేశించారు. మున్సిపల్ పాఠశాలలకు మౌలిక వసతులు కల్పిస్తామని మంత్రి స్పష్టం చేశారు. మున్సిపల్ పాఠశాలలు అభివృద్ధి చేయటానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రతి పాఠశాలకు పెద్దఎత్తున నిధులు విడుదల చేస్తామని మంత్రి తెలిపారు.



ఐ.వెంకటేశ్వరరావు
రాష్ట్రఅధ్యక్షులు

మున్సిపల్ పాఠశాలల్లో ఫౌండేషన్ కోర్సులు చెప్పడం కొద్దిమందికే సంబంధించిన విషయమని, పాఠశాల విద్య సిలబస్ లక్షలాదిమంది విద్యార్థుల భవిష్యత్‌ను, మొత్తం సమాజం ప్రయోజనం దృష్టిలో పెట్టుకొని రూపొందించటం జరుగుతుందని కావున మున్సిపల్ పాఠశాలల్లో విద్యార్థులందరికీ నాణ్యమైన విద్యను అందించుటకు చర్యలు తీసుకోవాలని ఐ.వెంకటేశ్వరరావు మంత్రికి స్పష్టం చేశారు.

మున్సిపాలిటీ లలో జిల్లా యూనిట్‌గానూ, విశాఖ, విజయవాడ కార్పోరేషన్లలో కార్పోరేషన్ యూనిట్‌గానూ నియామకాలు చేయాలని జివిడి అనుమతించినట్లు కమీషనర్ తెలిపారు. ప్రస్తుతం సర్వీస్ రూల్స్‌పై విద్యాశాఖ తమ రిమార్క్‌ను పరిశీలించి లా డిపార్ట్‌మెంట్‌కు ఫైలు పంపుతామని అధికారులు తెలిపారు. సర్వీస్‌రూల్స్ విడుదల చేసే సందర్భంలో జిల్లా యూనిట్‌గాను నియామకాలు, ప్రమోషన్లు, రేషనలైజేషన్, బదిలీలు చేసే సందర్భంలో ప్రస్తుతం మున్సిపాలిటీ యూనిట్‌గా నియామకం అయిన ఉపాధ్యాయులకు అదే మున్సిపాలి టీలో కొనసాగడానికి రక్షణ కల్పించాలని ఐ.వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. ప్రమోషన్లు నిరాకరిస్తే వేతన రక్షణ కల్పించాలని, బలవంతంగా బదిలీలు చేయరాదని డిమాండ్ చేయడమైనది. ఆ మేరకు వారికి రక్షణ కల్పిస్తామని మంత్రి, అధికారులు స్పష్టం చేశారు. విశాఖ, విజయవాడ మున్సిపల్ కార్పోరేషన్లలో జిల్లా యూనిట్ నియామకాలు చేసే విధంగా యాక్ట్ సవరణ చేయాలని కమీషనర్‌ను మంత్రి ఆదేశించారు.

**చర్చించిన అంశాలు-యుటియఫ్ ప్రాతినిధ్యం చేసిన డిమాండ్స్:**

1. మున్సిపల్ ఉపాధ్యాయులకు సర్వీస్‌రూల్స్ వెంటనే విడుదల చేయాలి.
2. మున్సిపల్ ఉపాధ్యాయులకు పి.ఎఫ్. పథకాన్ని అమలు చేయాలి. ఇప్పటి వరకు మినహాయించిన సొమ్ము వారి వ్యక్తిగత ఖాతాలకు జమచేయాలి.
3. మున్సిపల్/కార్పోరేషన్ ఉన్నత పాఠశాలల్లో క్యాటగిరి –3 పోస్టులను (ఎస్‌జిటి, పండిట్, పిఇటి) పోస్టులన్నింటిని అప్‌గ్రేడ్ చేయాలి.
4. ప్రాథమికోన్నత తరగతుల పోస్టులను అప్‌గ్రేడ్ చేయాలి.
5. మున్సిపల్ మోడల్ ప్రాథమిక పాఠశాలలను ఏర్పాటు చేయాలి.
6. మున్సిపల్ పాఠశాలల్లో బదిలీలు, రేషనలైజేషన్, ప్రమోషన్ల ప్రక్రియ వేసవిలోనే పూర్తి చెయ్యాలి. ఆన్‌లైన్ కౌన్సిలింగ్ విధానం అమలు చెయ్యాలి. ఇంటర్ మున్సిపాలిటీ బదిలీలు, అంతర్ జిల్లా మున్సిపల్ బదిలీలు సులభతరం చెయ్యాలి.
7. మున్సిపల్ విద్యాశాఖాధికారి పోస్టులు మంజూరు చెయ్యాలి.
8. హెడ్ ఆఫ్ ది డిపార్ట్‌మెంట్‌లో కూడ మున్సిపల్ విద్యకు ప్రత్యేక అధికారిని నియమించాలి.
9. మున్సిపల్/కార్పోరేషన్ శివారు ప్రాంతాలలో అవసరమైన పాఠశాలలు నూతనంగా ప్రారంభించాలి.
10. మున్సిపల్ విద్యను పాఠశాల విద్యలో విలీనం చేయాలి.
11. మున్సిపల్/కార్పోరేషన్ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయుల పోస్టులకు గెజిటెడ్ హోదా కల్పించాలి.
12. మున్సిపల్/కార్పోరేషన్ ప్రధానోపాధ్యాయులకు పాఠశాల జి.ఓ.40 ప్రకారం అధికారాలు బదలాయించాలి.
13. పాఠశాల విద్య పథకాలను మున్సిపల్ పాఠశాలలకు అమలు చేయాలి.
14. మున్సిపల్ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలి.

**విద్యాశాఖ విధాన నిర్ణయాలు**
**మున్సిపల్ విద్యలో అమలు చేయాలి**

పాఠశాల విద్యాశాఖలో ఉపాధ్యాయులకు, పాఠశాలలకు వర్తింప జేస్తున్న విధాన నిర్ణయాలు మున్సిపల్ పాఠశాలల ఉపాధ్యాయులకు వర్తింప చేయడంలో తీవ్రజాప్యం జరుగుతోందని విద్యాశాఖ నిర్ణయాలు మున్సిపల్ పాఠశాలల ఉపాధ్యాయులకు సమాంతరంగా అమలు చేయాలని ఏపియుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఐ.వెంకటేశ్వర రావు డిమాండ్ చేశారు. సర్వీస్‌రూల్స్, ప్రావిడెంట్ ఫండ్, బదిలీలు, ప్రమోషన్లు, రేషనలైజేషన్, మున్సిపల్ మోడల్ ప్రాథమిక పాఠశాలల ఏర్పాటు, పోస్టుల అప్‌గ్రేడేషన్, ప్రధానోపాధ్యాయులకు అధికారాల బదలాయింపు ఎస్ఎస్ఏ, ఆర్ఎంఎస్ఏ పథకాల అమలు వంటి విషయాలు మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ పట్టించు కోవడం లేదని అన్నారు. మంత్రితో జరిగిన చర్చల కొనసాగింపుగా మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కమీషనర్ & డైరెక్టర్ కె.కన్నబాబుతో ఉపాధ్యాయ సంఘాల నేతలు మరోసారి చర్చించారు. కమీషనర్ స్పందిస్తూ విద్యాశాఖలో సర్వీస్ విషయాలపై అవగాహన ఉన్న అధికారులను కన్సల్టెంట్‌గా తీసుకొని ఉపాధ్యాయులు మరియు విద్యారంగ సమస్యల పరిష్కారానికి తగుచర్యలు తీసుకొంటామని తెలిపారు.

# సిపియస్ రద్దు చెయ్యాలి

## శాసనమండలిలో మార్చి 18న పిడియఫ్ ఎమ్మెల్సీల ప్రసంగాలు

శాసన మండలిలో మార్చి 18న పిడియఫ్ ఎమ్మెల్సీలు విఠపు బాలసుబ్రహ్మణ్యం, డా॥ఎం.గేయానంద్, యం.వి.యస్.శర్మ, యండపల్లి శ్రీనివాసులురెడ్డి, బొడ్డు నాగేశ్వరరావు, రాము సూర్యారావు గార్లు రాష్ట్ర ప్రభుత్వం సిపిఎస్‌ని రద్దు చేసి పాత పెన్షన్ విధానం అమలు చెయ్యాలంటూ వాయిదా తీర్మానం ప్రవేశపెట్టారు. దీనిపై ప్రభుత్వం నుంచి సానుకూల సమాధానం వచ్చే వరకు సభను వాయిదా వెయ్యాలని పట్టుబట్టారు. ఈ సందర్భంగా వారు చేసిన ప్రసంగ పాఠాల్ని మీకందిస్తున్నాం)

**విఠపు బాలసుబ్రహ్మణ్యం**



**అధ్యక్షా,**

రాష్ట్రంలో దాదాపు లక్షా 80 వేల మంది ఉద్యోగులు, ఉపాధ్యాయులు 2004 సెప్టెంబర్ తర్వాత నియమించబడ్డవారున్నారు. వీరు పెన్షన్, గ్రాట్యుటీ, ఫ్యామిలీ పెన్షన్ లేక చాలా ఇబ్బంది పడుతున్నారు. కొంతమంది ఉద్యోగంలో వుంటూనే చనిపోయారు. కొంతమంది ముఖ్యంగా వొకేషనల్ టీచర్లు రిటైర్ అయ్యారు. అటువంటి వారికి హెల్త్‌కార్డులు కూడా లేనటువంటి పరిస్థితి నెలకొంది. కొత్తగా అపాయింట్ అవుతున్న వారిలో చాలా ఆందోళనలు చోటు చేసుకొంటున్న దృష్ట్యా వారికి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని కోరుకొంటున్నారు. 'ట్రిపుల్ బెనిఫిటెడ్ స్కీమ్' ఏదైతే వుందో దాన్ని – గ్రాట్యుటీ, పెన్షన్, ఫ్యామిలీ పెన్షన్ విధానాన్ని అమలు చెయ్యాలని నేను కోరుతున్నాను. ఈరోజు క్యాబినెట్ సమావేశం కూడా వుంది. రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకొని దీన్ని అమలు చెయ్యాలని కోరుతున్నాను.

ఇప్పటికీ భారతదేశంలో త్రిపుర, పశ్చిమ బెంగాల్ వంటి రాష్ట్రాల్లో పాత పెన్షన్ విధానమే కొనసాగుతోంది. ఆ రాష్ట్రాల మాదిరిగానే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా పాతపెన్షన్ విధానాన్ని తీసుకొని రావాలి. సభలో ఇద్దరు మంత్రులున్నారు. వీరిని ఆ మేరకు మాకు హామీ ఇవ్వాలని అడుగుతున్నాను. ఆ హామీ లభించేంత వరకు సభ వాయిదా వెయ్యాలని డిమాండ్ చెస్తున్నాము.

(మధ్యలో అంతరాయం)

మా సభ్యుల అభిప్రాయాన్ని కేబినెట్‌లో పెట్టి రేపు ప్రభుత్వ అభిప్రాయాన్ని తెలియజేస్తామని మీరు హామీ ఇస్తున్నారా? లేదా? నెగటివ్‌గాని, పాజిటివ్‌గాని ఇది మా ప్రభుత్వ విధానమని రేపు పొద్దున మాకు సభలో చెప్పడానికి సిద్ధంగా వున్నారా? లేదా?

ఊరకే "మేమేదో ఒకటి చెపుతాము. సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తా" మని చెప్పడం కాదు సార్ మాకు కావల్సింది కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానంపై ప్రభుత్వ వైఖరి. "కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం మాకు పనికి రాదు. మేము ఒప్పుకోము. పాత పెన్షన్ విధానమే అమలు చేస్తామ"ని ప్రభుత్వ వైఖరిగా ప్రకటించమని కోరుతున్నాము.

(సభలో మళ్ళీ అంతరాయం)

ముందొక సారి పెన్షనర్లకు డి.ఎ. ఇవ్వకుండా చేసి ప్రభుత్వాలకు ప్రభుత్వాలే అస్తవ్యస్తమైనాయి. మళ్ళీ ఇప్పుడు ఆ పరిస్థితి తెచ్చుకోకండి. దీని సంగతి మాకు తేలాలి. ఏదో ఒకటి మాకు మీ నుంచి హామీ కావాలి. We need an assurance on this issue. This not a small issue. మేము ఎమ్మెల్యేలందరికీ ఒక లేఖ పంపాము. నిన్న అసెంబ్లీలో కూడా ఈ అంశం చర్చకు వచ్చింది. శ్రీమతి చరితారెడ్డిగారు దీని మీద సుదీర్ఘంగా మాట్లాడారు.

(మధ్యలో శ్రీమతి ప్రతిభా భారతి గారి జోక్యం)

మీరు కూడా మాట్లాడండమ్మా. 2004 తర్వాత నియమించబడి పెన్షన్ లేనివారిలో మీ బంధువులు కూడా వుంటారు. ఇదేమీ చిన్న విషయంకాదు. సుప్రీంకోర్టు కూడా స్పష్టంగా ఉద్యోగి రిటైరైతే.

(మధ్యలో అంతరాయం. టి.డి.పి. సభ్యుల నుంచి అభ్యంతరం. దీన్ని బడ్జెట్‌పై చర్చలో మాట్లాడాలని వాదన)

అధ్యక్షా, జనరల్ బడ్జెట్‌లో చాలా విషయాలు చర్చకు వస్తాయి. చాలా క్లారిఫికేషన్లు అడుగుతాము, ఇది స్పెసిఫిక్‌గా వుండాలి. అందుకనే మేము ఈ వాయిదా తీర్మానం ఇవ్వాల్సి వచ్చింది. లేకపోతే మేము బడ్జెట్‌పై మాట్లాడినప్పుడే దీన్ని గట్టిగా మాట్లాడి సమాధానం కావాలని అడిగేవాళ్ళం. Budget is a big issue. దాంట్లో సి.పి.ఎస్.ను పెడితే 'డివిజన్' కావల్సివస్తుంది. కాబట్టే వాయిదా తీర్మానం ఇవ్వడం ద్వారా సభ దృష్టికి దీన్ని తీసుకొని రావాలనుకొన్నాం. ఏదో ఒక సమాధానం గానీ, హామీ గానీ మాకు వస్తుందనే ఉద్దేశంతోనే ఇలా చేశాము. బడ్జెట్ రిప్లై సమయంలో మేము మాట్లాడాలని మీరు చెపితే అదే Wave of length లో మాట్లాడతాం.

(మళ్ళీ టి.డి.పి. సభ్యుల నుంచి అంతరాయం, చైర్మన్ గారి జోక్యం)

సార్ ఈరోజు క్యాబినెట్ సమావేశం జరగబోతోంది. ఈ అంశాన్ని కేబినెట్ దృష్టికి తీసుకెళతామని అయినా వీరిని చెప్పమనండి. మిగిలిన విషయాలు సభముగిసేలా చూచుకొందాము.

(మంత్రి బొజ్జల గోపాల కృష్ణారెడ్డి చేత ప్రభుత్వం వైపు నుంచి హామీ. క్యాబినెట్ దృష్టికి తెస్తామని ప్రకటన)

(తర్వాత బడ్జెట్‌పై సమాధానం ఇచ్చేందుకు ఆర్థిక శాఖామంత్రి యనమల రామకృష్ణుడిగారి ప్రవేశం)

**అధ్యక్షా!**

పదవీ విరమణ తర్వాత సగం జీతం తీసుకొనే వర్గం ఒకటి వుంటే ఒక్క రూపాయి కూడా పెన్షన్ తీసుకోని వర్గం మరొకటి వుంది. ఇదికూడా అసమాతనే (దీని ముందు మంత్రిగారు దేశంలో సంస్కరణలు తర్వాత అసమానతలు పెరిగిపోయాయని చెప్పారు) మిగతా జనం అసమానతలు తర్వాత మాట్లాడుకొందాం. కనీసం మన ప్రభుత్వ ఉద్యోగుల్లోనయినా ఇంతింత గ్యాప్స్ ఎందుకుండాలి?

సెప్టెంబర్ 2004 తర్వాత చేరిన ఉద్యోగులు ఉపాధ్యాయులు, కార్మికులకు పాత పెన్షన్ విధానం కాకుండా కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్‌ను మీరు అమలు చేశారు. పదవీ విరమణ తర్వాత వారి పరిస్థితి దయనీయంగావుంది. మంత్రిగారు (బొజ్జల గోపాలకృష్ణారెడ్డి) దీన్ని క్యాబినెట్‌లో మాట్లాడతామని చెప్పారు. మీరు కూడా ఇదే మాటచెపితే మాకు శ్రవణానందకరంగా వుంటుంది!

**డా॥ ఎం.గేయానంద్**



**అధ్యక్షా,**

పెన్షన్ స్కీమ్ అనేది ఒక Social Security Scheme. అంటే వాళ్ళు జీవితాంతం ప్రభుత్వ సేవలో పనిచేసిన తరువాత చివరలో వృద్ధాప్యం లో వాళ్ళకు రక్షణగా అది ఉండాలి. కానీ, కేంద్ర ప్రభుత్వం తీసుకున్న స్కీమ్‌లో ఆ రక్షణ అనేది కరువైంది. ఆ డబ్బులు ఏమవుతాయో తెలియదు సార్! కుటుంబానికి రక్షణ లేదు. ఒక వేళ అతను మధ్యలో చనిపోతే ఆ కుటుంబం ఏమవ్వాలి? ఆ పిల్లలు ఏమవ్వాలి? డబ్బులకు కూడా రక్షణ లేదు. ఉద్యోగుల దగ్గర వసూలు చేస్తారు, ఆ డబ్బులు ఏమవుతాయో తెలియదు. యూరప్‌లో ఈ social security measures, pension schemes మీద చాలా పెద్ద ఎత్తున ఆందోళన జరుగుతోంది. అది కావాలని అక్కడ అడుగుతున్నారు. చాలా అభివృద్ధి చెందిన దేశమైన యూరప్‌లోనే పెన్షన్ అడుగుతున్నారు. ఉద్యోగులు అంటేనే ఏదో చిన్న కుటుంబాల నుంచి వచ్చి ఉంటారు. కాబట్టి, వారికి ఆ రక్షణ కల్పించడం అనేది మనదేశం తప్పనిసరిగా చేయాలి. ఈ మేరకు కేబినెట్‌లో చర్చించడమే కాకుండా ఒక తీర్మానం కూడా మనం చేసి కేంద్రానికి పంపాల్సిన అవసరం ఉంది. లక్షలాదిమంది ఉద్యోగులకు సంబంధించిన మనోవేదన ఈరోజు మేము రిఫ్లెక్ట్ చేయడానికి తీర్మానం ఇచ్చాము. దీని గురించి ప్రభుత్వం తప్పని సరిగా స్పందించవలసిందిగా నేనుకోరుతున్నాను సార్.

**యం.వి.యస్.శర్మ**



**అధ్యక్షా!**

2004లో వచ్చినటువంటి స్కీముపైన వివిధ రాష్ట్రాలు వివిధ నిర్ణయాలు చేశాయి. కేంద్రంలో ఉన్నటువంటి యుపిఎ ప్రభుత్వం ఒక తిరోగమనమైన పాలసీని అప్పుడు ఇంపోజ్ చేసింది. అప్పుడు తెలుగుదేశం పార్టీ ప్రతిపక్షంగా ఉన్నప్పుడు ఆ పాలసీని వ్యతిరేకించారు. మా డిమాండ్‌కు మద్దతును తెలియజేశారు. ఆ పార్టీ ఇప్పుడు గవర్నమెంట్‌లోకి వచ్చింది కాబట్టి, ఈ రాష్ట్ర ప్రభుత్వం తమ ఉద్యోగులకు కొత్త పెన్షన్ స్కీము కాదు, పాత పెన్షన్ స్కీమును కొనసాగిస్తామని ఉద్యోగుల సంక్షేమ నిర్ణయాన్ని చేయవచ్చు. కానీ, రెండేళ్ళుగా దీనిపై మేమేమీ చేయలేము, చేయలేమని ఒక ప్రతికూల వైఖరిని తీసుకోవడంతో మొత్తం క్రిందస్థాయిలో ఉన్న ఉద్యోగ వర్గాలలో చాలా ఆందోళ ఉన్నది. చాలామంది కొత్త ఉద్యో గులు, ఈ మధ్యనే రెగ్యులరైజ్ అయిన వాళ్ళు ఉన్నారు. వారికి సీనిరయ్లు మాదిరిగా రిటైరయ్యే టైముకి వచ్చేది ఏమీ లేదని చెప్పడంతో వారు చాలా ఆవేదన, ఆక్రోశాలకు గురవుతున్నారు. ఇక్కడ మంత్రులున్నారు. కాబట్టి, ఒక స్పష్టమైన హామీ ఇవ్వాలి. పాత పెన్షన్ స్కీమును కొనసాగిస్తాము, కొత్త దానిని రద్దు చేస్తామనేదానిపై స్పష్టమైన హామీ ఇస్తే, ఉద్యోగ వర్గాలు సంతోషిస్తారు. దీనిపై మంత్రులు స్పందించాలని కోరుతు న్నాను.



**యండపల్లి శ్రీనివాసులురెడ్డి**

**అధ్యక్షా!**

2004 సంవత్సరం తర్వాత వచ్చిన కాంట్రి బ్యూటరీ పెన్షన్ విధానం భవిష్యత్‌లో పెన్షన్‌కు పెద్ద ప్రమాదకరం. దీనిపై అఖిలభారత ఉద్యోగ ఉపాధ్యాయ వర్గాలు, ఆందోళన చెందుతున్నాయి. దీనిమీద అనేక జాతీయ స్థాయి ఉద్యమాలు జరిగాయి. ఆనాడు త్రిపురరాష్ట్రం, పశ్చిమబెంగాల్ రాష్ట్రం ఈ విధానాన్ని వ్యతిరేకించి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దరించాయి. ఇప్పటికీ త్రిపుర రాష్ట్రం త్రిపుల్ బెనిఫిటెడ్ స్కీమ్‌ను అమలు చేస్తోంది. ఇటీవల తమిళనాడు రాష్ట్రం దీని అధ్యయనం కోసం ఒక హైపవర్ కమిటీ వేసింది. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన పెన్షన్‌ని ఎగ్గొట్టే సి.పి.ఎస్. విధానాన్ని తెలుగుదేశం వ్యతిరేకించింది. కాబట్టి ప్రస్తుతం మంత్రివర్యుల్ని అడుగుతున్నాము. ఈ దుర్మార్గమైన కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేస్తామని హామీ ఇవ్వండి. ఉపాధ్యాయ, ఉద్యోగ ప్రజారంజకమైన ఉపాధ్యాయ ఉద్యోగ వర్గానికి అనుకూలమైన పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని కోరుతున్నాము. ఎందుకంటే పెన్షనర్లు గాలేక వీరుపడే ఇక్కట్లు అంతా ఇంతాకావు. ఇప్పుడు మెజార్టీ బిడ్డలు తల్లిదండ్రుల్ని చూడ్డంలేదు. 95 శాతం పెన్షన్ మీదనే ఆధారపడే కుటుంబాల్ని మనం చూస్తున్నాం. పాత పెన్షన్‌ను కొనసాగించే హామీని ఖచ్చితంగా ఇవ్వాలని అంత వరకు సభను వాయిదా వెయ్యాలని పెన్షనర్‌గా నేను కోరుతున్నాను.

**బొడ్డు నాగేశ్వరరావు**



**అధ్యక్షా,**

ఈ సభ ద్వారా ప్రభుత్వానికి తెలియజేసేది ఒకటే, ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక వర్గాలకు పాత పెన్షన్ విధానం ద్వారా త్రిపుల్ బెనిఫిట్ స్కీమ్ అమలు జరుగుతోంది. దాన్ని 2004 సెప్టెంబర్ నుంచి ఆంధ్రప్రదేశ్‌లో సి.పి.ఎస్. విధానాన్ని తీసుకొని రావడం ద్వారా లక్షలాది మంది కొత్త స్కీమ్‌లోకి వచ్చారు. వీళ్ళదగ్గరి నుంచి వసూలయ్యే మొత్తాలు ఏవైతే వున్నాయో వాటికి ఇప్పటికే సరైన లెక్కలు లేని పరిస్థితి. దాన్ని మ్యూచువల్ ఫండ్స్, షేర్ మార్కెట్‌లో పెట్టి, రిటైర్ అయిన తర్వాత ఇస్తామం టున్నారు. కానీ “ఉపాధ్యాయ, ఉద్యోగ కార్మికులంతా మాకు అంతపెద్ద మొత్తాలు అక్కర్లేదు. పాత పెన్షన్ స్కీమ్ ద్వారానే మాకు పెన్షన్ వర్తింపజెయ్య”మని కోరుతున్నారు. కాబట్టి మీ ద్వారా ఈ సభలో ఆపాత పెన్షన్ స్కీమ్‌ను అమలయ్యేలా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని దానికి ఇక్కడున్న ట్రెజరీ బెంచెస్ స్పష్టమైన హామీ ఇవ్వాలని కోరుతున్నాను.

**రాము సూర్యారావు**



**అధ్యక్షా,**

ప్రతిపక్ష సభ్యులేగాక అధికార సభ్యులు కూడా మానవతా దృక్పథంతో చేస్తున్న ఈ సిపిఎస్ రద్దు డిమాండ్ గురించి ఆలోచించి సభలో చర్చకు అవకాశం ఇవ్వవలసిందిగా పాత పెన్షన్‌ను పునరుద్ధరిం చవలసిందిగా తమరి ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.




కెఎస్ లక్ష్మణరావు
మాజీ శాసన మండలి సభ్యులు





# కేంద్ర, రాష్ట్ర బడ్జెట్‌లు - విద్యారంగం

2016-17 కేంద్ర బడ్జెట్‌ను ఆర్థికమంత్రి అరుణ్‌జైట్లీ, ఆంధ్రప్రదేశ్ బడ్జెట్‌ను ఆర్థికమంత్రి యనమల రామకృష్ణుడు ప్రతిపాదించారు. కేంద్ర బడ్జెట్‌లో గ్రామీణాభివృద్ధికి, రాష్ట్ర బడ్జెట్‌లో సంక్షేమానికి ప్రాధాన్యత యిచ్చామని ప్రభుత్వాలు చెప్పుకున్నప్పటికి, ఆచరణలో బడ్జెట్‌లో ఆర్థిక సంస్కరణలను ప్రోత్సహించేవిధంగా కార్పోరేట్ సంస్థలకు వత్తాసు పలికే విధంగా ఉన్నాయని ప్రొఫెసర్ జయతిఘోష్ పేర్కొన్నారు. విద్యారంగానికి తగినన్ని నిధులు కేటాయించకపోవటమేకాక, బడ్జెట్ ప్రతిపాదనలు ప్రైవేట్ రంగాన్ని ప్రోత్సహించే విధంగా ఉన్నాయి.

**కేంద్ర బడ్జెట్ - ప్రైవేటీకరణ విధానాలు :**

కేంద్ర బడ్జెట్‌లో విద్యారంగానికి 72,394 కోట్లు కేటాయించారు. దీనిలో ప్రాథమిక విద్య, అక్షరాస్యతకు 43,554కోట్లు ఉన్నత విద్యకు 28,840 కోట్లు ప్రతిపాదించారు. గత యేడాదితో పోల్చితే ప్రాథమిక విద్యకు కేవలం 1,368 కోట్లు మాత్రమే అదనంగా కేటాయించారు. జాతీయ విద్యాహక్కు చట్టం అమలు నేపథ్యంలో ఇది ఏ మాత్రం సరిపోదు. వచ్చే రెండేళ్ళలో 62 నూతన నవోదయ విద్యాలయాలను ప్రారంభించాలని నిర్ణయించటం సంతోషకరమైనప్పటికి, సర్వశిక్షా భియాన్‌కు కేటాయించిన 22,500 కోట్లలో కొన్ని నిధులను నవోదయ విద్యాలయాలకు వాడాలని నిర్ణయించటం సరైనదికాదు. 1000 కోట్ల ప్రారంభ మూలధనంతో హయ్యర్ ఎడ్యుకేషన్ ఫైనాన్సింగ్ ఏర్పాటు ఉన్నత విద్య ప్రైవేటీకరణకు దారితీస్తుంది. ఈ సంస్థ మార్కెట్ నుండి నిధులు సేకరించటంతోపాటు కార్పోరేట్ సామాజిక బాధ్యత నిధి నుండి విరాళాలు సేకరించి ఉన్నత విద్యా సంస్థలకు ఆర్థిక సహాయం అందించాలని నిర్దేశించారు. ఈ విధానం పరోక్షంగా ఉన్నత విద్యా సంస్థల ప్రైవేటీకరణకు దోహదపడుతుంది. దేశంలో పది ప్రభుత్వ, మరో పది ప్రైవేట్ విద్యా సంస్థలు ప్రపంచస్థాయి బోధన, పరిశోధన సంస్థలుగా తీర్చిదిద్దాలని, దీనికి పూర్తి విధి విధానాలతో ప్రణాళిక రూపొందించాలని ప్రతిపాదించారు. దీనికి బదులుగా దేశంలో గల 17 ఐఐటిలు, 31 ఎన్ఐటీలు, 40 పరిశోధనా సంస్థల సమస్యలను పరిష్కరించి అంతర్జాతీయ సంస్థలుగా తీర్చిదిద్దాలి.

**నిధులు పొందని ఆంధ్రప్రదేశ్ జాతీయ విద్యాసంస్థలు :**

ఆంధ్రప్రదేశ్ విభజన చట్టంలో హామీయిచ్చిన విధంగా 11 జాతీయ విద్యా సంస్థలను ఏర్పాటు చేయవలసిన బాధ్యత కేంద్రంపై ఉన్నది. ఈ కేంద్ర బడ్జెట్‌లో ఇప్పటికీ శంకుస్థాపన జరిగిన ఎయిమ్స్, వ్యవసాయ విశ్వవిద్యాలయాలకు ఒక రూపాయికూడ ప్రకటించలేదు. ఐఐటి (తిరుపతి) 40కోట్లు, ఐఐఎం (విశాఖపట్నం) 30 కోట్లు, ఎన్ఐటి (తాడేపల్లిగూడెం) 40 కోట్లు, సెంట్రల్ యూనివర్శిటీ 1 కోటి, గిరిజన యూనివర్శిటీకి 1 కోటి, పెట్రో యూనివర్శిటీకి 2 కోట్లు ప్రకటించాయి. ఈ కేటాయింపుల ప్రకారం అయితే ఈ సంస్థలు పూర్తిస్థాయిలో పని చేయడానికి యేళ్ళతరబడి పట్టే అవకాశం ఉన్నది. ఒకో సంస్థకు కనీసం 100 కోట్లు కేటాయించాలి.

**ఏపి బడ్జెట్ - విద్యకు నిధుల శాతం తగ్గుదల :**

2016-17 రాష్ట్ర బడ్జెట్‌లో పాఠశాల విద్యకు 15,502 కోట్లు కేటాయించారు. గతేడాది కేటాయించిన 14,624 కోట్లతో పోల్చిన ప్పుడు అదనంగా 2.878 కోట్లు యిచ్చినట్లు కనబడుతున్నది. కాని గతేడాదికంటే బడ్జెట్‌ను 20.13% పెంచిన ప్రభుత్వం విద్యకు గతం కంటే 1.60% తక్కువ కేటాయింపులు చేసినది. గత రాష్ట్ర బడ్జెట్‌లో విద్యకు 16.44% కేటాయించగా, ఈ బడ్జెట్‌లో 14.84 మాత్రమే కేటాయింపులు ఉన్నాయి. ప్రాథమిక విద్య అభివృద్ధికి ప్రణాళికా పద్దును పెంచవలసిన అవసరం ఉన్నది.

ఉన్నత విద్యకు 2,266కోట్లు, సాంకేతిక విద్యకు 753 కోట్లు మొత్తం 3,019 కోట్లు కేటాయించారు. రాష్ట్రంలోని విశ్వ విద్యాలయా లకు 832.72 కోట్లు అవసరమని ఉన్నత విద్యాశాఖ ప్రతిపాదనలు పంపగా ప్రభుత్వం 725.94 కోట్లు మాత్రమే కేటాయించినది. ప్రైవేట్ యూనివర్శిటీలు వస్తున్న నేపథ్యంలో రాష్ట్రంలోని సాంప్రదాయ యూనివర్శిటీలను బలోపేతం చేయవలసిన అవసరం ఉన్నది. విశ్వ విద్యాలయంలో మౌలిక వసతులు, పోస్టుల భర్తీకి మరో 500కోట్లు అవసరమని విద్యావేత్తలు భావిస్తున్నారు. గతేడాదికంటే ఉన్నత విద్య కేటాయింపులు 359 కోట్లు కోత విధించారు. ఆర్థికమంతి ప్రసంగం లో ఈషా ఫౌండేషన్, ప్రథమ్ వంటి సంస్థలను విద్యారంగంలో ప్రోత్సహిస్తామని చెప్పడం అనేక అనుమానాలకు దారితీస్తున్నది.

**కాగ్ అక్షింతలు :**

కంప్ట్రోలర్ ఆడిటరీ జనరల్ (కాగ్) ఇటీవల విడుదలచేసిన నివేదిక లో బడ్జెట్‌లో కేటాయించిన నిధులు కూడ ఖర్చు చేయటం లేదని ప్రభుత్వానికి అక్షింతలు వేసినది. 2014-15 ఆర్థిక సంవత్సరానికి విద్యాశాఖకు సంబంధించి 9మంది ముఖ్య నియంత్రణాధికారులకు 15,398 కోట్లు కేటాయించగా 14,227 కోట్లు ఖర్చు చేశారు. 1,164 కోట్లు మిగిలిపోయాయి. సర్వశిక్షాభియాన్ కింద జిల్లా ప్రాజెక్ట్ అధికారులకు కేటాయించిన నిధులు వారి ఖాతాల్లోనే ఉండిపోయాయి. 2015 మార్చి వరకు 476.93 కోట్లు జిఓల బ్యాంక్ ఖాతాలలో ఖర్చుపెట్టకుండా ఉండిపోవటం నిర్లక్ష్యానికి నిదర్శనం. పాఠశాలల ప్రహరీల నిర్మాణానికి 12 కోట్లు కేటాయించగా 3.33 కోట్లు విడుదల చేసి 31లక్షలు ఖర్చుచేశారు. నాణ్యమైన విద్యా సదుపాయాలకోసం 4.88 కోట్లు కేటాయించి, పైసాకూడ ఖర్చుచేయలేదు. ఉమ్మడి ఏపిలో పాఠశాలల కంప్యూటరీకరణ పథకం క్రింద 27.74కోట్లు కేటాయించ గా, రాష్ట్ర ప్రభుత్వ వాటా 13.91 కోట్లు విడుదల చేయకపోవటం వలన పథకం అమలు కాలేదు. ప్రాథమిక విద్య ఉచిత పాఠ్యపుస్తకాల పంపిణీకి 2.81 కోట్లు కేటాయించగా ఖర్చుచేయలేదు. ఇలాంటి ఉదాహరణలెన్నో!

రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగంలో బడ్జెట్‌ను కేటాయించటమే కాక, తప్పనిసరిగా ఆ నిధులన్ని ఖర్చుచేయాలి. మానవ వనరుల శాఖా మంత్రి ప్రత్యేకంగా ఈ శాఖపై దృష్టిపెట్టి, అధికారులతో ఎప్పటికప్పుడు చర్చిస్తూ నిధులన్నింటిని పొంది నిర్దేశించిన అంశాలకు ఖర్చు చేయాలి.

### అంతర్ జిల్లా బదిలీలు ఏప్రిల్‌లోనే పూర్తి చేయాలి

ఉపాధ్యాయుల అంతర్ జిల్లాల బదిలీల ప్రతిపాదనలు ఆమోదించాలని మార్చి 17న యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఐ.వెంకటేశ్వరరావు, పిడియఫ్ ఎమ్మెల్సీ వై.శ్రీనివాసులురెడ్డిలు జిఎడి సర్వీసెస్ ముఖ్య కార్యదర్శి (ఎఫ్ఏసి) శశిభూషన్ కుమార్ కలిసి విజ్ఞప్తి చేయడమైనది. దీనిపై ముఖ్యకార్యదర్శి స్పందిస్తూ డిప్యూటీ సెక్రెటరీ, సెక్షన్ అధికారులను ఫైల్ తనకు వెంటనే పంపించాలని ఆదేశించారు. క్లియర్ చేసి విద్యాశాఖకు పంపిస్తామని తెలియజేశారు. తదుపరి మార్చి 24న మరొసారి కలిసి విజ్ఞప్తి చేయడమైనది. కొందరి కేడర్ సర్వీస్ మీద వివరణ కోరుతూ విద్యాశాఖకి ఫైల్ పంపించారు. దీన్ని వెంటనే క్లారిఫై చేసి ఉత్తర్వులు ఇవ్వాలని విద్యాశాఖ కార్యదర్శికి, అడిషనల్ డైరెక్టర్ గౌరిశంకర్‌కి విజ్ఞప్తి చేశారు.

### ఎయిడెడ్ బడ్జెట్ విడుదల - చెల్లింపుకు కృషి

ఎయిడెడ్ ఎలిమెంటరీ బడ్జెట్ విడుదలపై ఆర్థికశాఖ కోరిన వివరణకు డిఎస్‌సి నుండి ఫైల్ వెంటనే పంపించుటకు కృషి చేశాము. జీతాల బడ్జెట్ 36 కోట్లు 26 లక్షలు విడుదల చేయాలని పిడిఎఫ్ ఎమ్మెల్సీలు వి.బాలసుబ్రహ్మణ్యం, వై.శ్రీనివాసులురెడ్డి మార్చి 28న ఆర్థికశాఖ అధికారులు హేమ మునివెంకటప్ప మరియు సునీతగార్లను కలిసి విజ్ఞప్తి చేశారు. ఆర్థికశాఖ కార్యదర్శి తక్షణం ఫైల్ రప్పించుకొని అప్పటికప్పుడు బిఆర్ఓ విడుదల చేయటం జరిగింది. అనంతరం విద్యాశాఖ కార్యదర్శి ఆర్‌పి సిసోడియాని కలిసి అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ కూడ ఇప్పించటం జరిగింది. ఒక్కరోజులోనే డిఎస్‌సి డిటిఏ ఆథరైజేషన్ తీసుకొని డిఇఓలకు ప్రొసీడింగ్స్ పంపారు.

అయితే మార్చి 29, 30 తేదీల్లో టోకెన్స్ నిరాకరించడం, బ్యాంక్ లిస్టులు జనరేట్ కాకపోవడాన్ని మార్చి 31న డిటిఏ, ఆర్థికశాఖ ముఖ్య కార్యదర్శి పివి రమేశ్‌ను కలిసి బిల్లుల చెల్లింపుకు క్లియరెన్స్ ఇవ్వాలని విజ్ఞప్తి చేయడంతో ఆ మేరకు బిల్లుల చెల్లింపులు జరిగాయి.

### ఎయిడెడ్ ఉపాధ్యాయులకు ప్రమోషన్లు ఇవ్వాలి

ఎయిడెడ్ ఉపాధ్యాయులకు వెంటనే ప్రమోషన్లు ఇవ్వాలని విద్యాశాఖ కార్యదర్శికి అనేక ప్రాతినిధ్యాలు చేశాము. దీనిపై ఆర్థిక శాఖ అభ్యంతరాలకు విద్యాశాఖ వివరణ నిచ్చింది. దీనిపై మంత్రులు కమిటీ నిర్ణయం తీసుకోవలసి ఉందని విద్యాశాఖ కార్యదర్శి తెలిపారు. ఇదే సందర్భంలో ఎయిడెడ్ పాఠశాలల్లో నియామకాలు చేయాలని సుప్రీంకోర్టు తీర్పు యిచ్చింది. దీనిని అమలు చేయాలని లేకపోతే అవుతుందని విద్యాశాఖ కార్యదర్శి ఆర్థిక శాఖ కార్యదర్శితో చర్చించారు. డిఎస్‌సి ద్వారా భర్తీ చేసుకోమని ఆర్థికశాఖ తెలిపినట్లు విద్యాశాఖ కార్యదర్శి తెలియజేశారు. అయితే డిఎస్‌సి ద్వారా నియామకాలు మరొక కొత్త నినాదాన్ని తలకెత్తుకోవడమెందుకని పాత పద్ధతిలోనే నియామకాలకు అనుమతిస్తామని విద్యాశాఖ కార్యదర్శి తెలిపారు. దీనిపై ఉత్తర్వులు రావలసి ఉన్నది.

### ఎస్‌జిటిలు అందరికీ ఇంగ్లీషు శిక్షణా ఇవ్వాలి

2016-17 విద్యా సంవత్సరంలో ప్రాథమిక తరగతులు ఇంగ్లీషు టెక్ట్స్ బుక్స్ మారుతున్న నేపథ్యంలో ఎస్‌జిటి ఉపాధ్యాయులందరికి వేసవిలోనే శిక్షణ ఇప్పించాలని ఎస్‌సిఇఆర్‌టి డైరెక్టర్ రాజ్యలక్ష్మికి మార్చి 31న యుటియఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఐ.వెంకటేశ్వరరావు, పి.బాబురెడ్డిలు విజ్ఞప్తి చేశారు. పాఠశాల విద్యా డైరెక్టర్ ఆదేశాలకనుగుణంగా శిక్షణా తేదీలను నిర్ణయిస్తామని రాజ్యలక్ష్మి తెలిజేశారు.

### కర్నూలు, విశాఖ ఉపాధ్యాయులకు హెల్త్‌కార్డులు ఇప్పించాలి

కర్నూలు, విశాఖ కార్పోరేషన్ ఉపాధ్యాయులకు హెల్త్‌కార్డులు ఇప్పించాలని, దీనిలో సాంకేతిక సమస్యలు పరిష్కరించాలని మార్చి 31న డైరెక్టర్ ఆఫ్‌ట్రెజరీస్ & అకౌంట్స్ అధికారులకు ఆర్థిక శాఖ కార్యదర్శి ఎం.రవిచంద్రకు విజ్ఞప్తి చేశాము. ఆర్థిక శాఖా కార్యదర్శి డిటిఏ అధికారులకు డైరెక్ట్ చేశారు. ఈ రెండు కార్పొరేషన్‌లో ఉపాధ్యాయుల వివరాలు మున్సిపల్ హెడ్‌లో ఉన్నాయని వీటిని విద్యాశాఖ హెడ్‌కు బదలాయించాలని డిటిఏ తెలిపారు.

### ఎస్ఎస్ఏ గ్రాంట్ అన్ని పాఠశాలలకు ఇవ్వాలి

రాజీవ్ విద్యామిషన్ వారు విడుదల చేసిన ఎస్ఎస్ఏ గ్రాంట్ కొన్ని జిల్లాల్లో 50లోపు విద్యార్థులున్న పాఠశాలలకు మంజూరు చేయకుండా కొందరు జిల్లా కలెక్టర్లు నిలుపుదల చేశారు. దీనిపై అభ్యంతరం తెలియజేస్తూ విద్యార్థుల సంఖ్యతో నిమిత్తం లేకుండా అన్ని పాఠశాలలకు గ్రాంట్ ఇవ్వాలని ఎస్‌పిడి రమణమూర్తిని మార్చి 31న కలిసి విజ్ఞప్తి చేయగా ఆ మేరకు అప్పటికప్పుడు కలెక్టర్ విడుదల చేయించాలని పిఓలకు మౌఖిక ఆదేశాలు ఇచ్చారు.

### ఏపిజిఎల్ఐ ఇన్స్యూరెన్స్ వ్యాల్యూ పెంచాలి

రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోని ఉద్యోగులు, ఉపాధ్యాయులకు ఏపిజిఎల్ఐ స్లాబ్ రేట్లు రివైజ్డ్ చేసిన ప్రభుత్వం ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు తిరిగి చెల్లించే ఇన్సూరెన్స్ మొత్తాన్ని లెక్కించే సమ్ అస్యూర్డు అమౌంట్ తగ్గించడం సరికాదని మార్చి 22న ఏపిజిఎల్ఐ డైరెక్టర్ మణి శేఖర్‌ని కలిసి ప్రాతినిధ్యం చేయడమైనది.

స్లాబ్‌రేట్లు పెంచుతూ ఇచ్చిన ప్రభుత్వ ఉత్తర్వు జిఓ నం.36, తేది.5.3.2016న (ఇన్సూరెన్స్) సమ్ అస్యూర్డు అమౌంట్ రేట్లు తగ్గించడం వల్ల 35 సం॥లు వయస్సులో ఉన్న ఉద్యోగి గతంలో నెలకు రూ.1000/- చెల్లిస్తే రూ.2,47,300 ఇచ్చేవారు కాని క్రొత్త ఉత్తర్వుల ప్రకారం రూ.1,94,200 మాత్రమే చెల్లిస్తున్నారు. దీనివల్ల ఉద్యోగులు లక్షలాది రూపాయలు నష్టపోతున్నారు. వెంటనే ప్రభుత్వ ఉత్తర్వులు సవరించాలని, ఉద్యోగులకు చెల్లించే సమ్ అస్యూర్డు మొత్తం గతంలో వలెనే కొనసాగించాలని, 10 లక్షల వరకు చెల్లింపులకు ఎలాంటి ఆంక్షలు పెట్టవద్దని విజ్ఞప్తి చేశారు.

### అంత్యక్రియ ఖర్చులు 20వేలు చెల్లించాలి

మరణించిన పెన్షనర్లకు అంతిమ సహాయ ఖర్చులకు (డెత్ రిలీఫ్) చెల్లించే సొమ్ము 10వేల నుండి 15వేలకు మాత్రమే పెంచడాన్ని యుటియఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఐ.వెంకటేశ్వరరావు, పి.బాబురెడ్డి ఖండించారు. పిఆర్‌సి 20వేలు పెంచాలని సిఫారసు చేస్తే అందులోనూ 5వేలు కోత కోయడమేమిటని ప్రశ్నించారు.

చనిపోయిన వారికి చెల్లించే సొమ్ములో కూడా ఆర్థికశాఖ చావుతెలివి ప్రదర్శించిందన్నారు. పేరుమార్చి గందరగోళం సృష్టించి దన్నారు. ఉద్యోగులు చనిపోతే మరో ఉత్తర్వులు యిస్తారా? అని ఆయన ప్రశ్నించారు. పిఆర్‌సి నివేదికను ఒకేసారి ఆమోదించ కుండా ఉత్తర్వులు ఆలస్యంగా యివ్వడం, యిచ్చిన రోజునుండే అమలులోకి వస్తుందని చెప్పడం, కోతలు పెడుతూ ఉత్తర్వులు యివ్వడం అన్యాయమని అన్నారు. జిఓ 39ను సవరించి 20వేలు పెంచుతూ పిఆర్‌సి అమలు తేదీ నుండి అమలు చేస్తూ ఉత్తర్వులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

### ఉమ్మడి సర్వీసరూల్సుపై సి.ఎం. హామీ - పిడియఫ్ ఎమ్మెల్సీలు

ఉమ్మడి సర్వీస్‌రూల్సు కోసం కేంద్రంపై ఒత్తిడి తెచ్చి రాష్ట్రపతి అనుమతి సాధించడంకోసం ప్రత్యేక కృషి చేయాలని పిడియఫ్ ఎమ్మెల్సీలు విఠపు బాలసుబ్రహ్మణ్యం, యండపల్లి శ్రీనివాసులురెడ్డి బొడ్డునాగేశ్వరరావు, రాము సూర్యారావులు సి.ఎం. నారా చంద్రబాబు నాయుదుని అసెంబ్లీ ప్రాంగణంలో కలిసి వివరించారని యుటియఫ్ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఐ.వెంకటేశ్వర రావు, పి.బాబురెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

గత సెప్టెంబర్ నెల నుంచి ఫైలు కేంద్రహెూంశాఖ వద్ద ఉందని, రాష్ట్ర ప్రభుత్వ రాజకీయ ఒత్తిడి అవసరమని వారు ముఖ్యమంత్రి గారికి తెలియజేశారు. దీనికి సి.ఎం. స్పందిస్తూ ఇప్పటికే ఒకసారి కేంద్ర హెూంశాఖ దృష్టికి తాను స్వయంగా తీసుకొని వెళ్ళానని తప్పకుండా ఉమ్మడి సర్వీస్‌రూల్సును తమ ప్రభుత్వం సాధించి తీరుతుందని హామీ ఇచ్చారు.

## ఫ్యాప్టో నాయకులతో విద్యామంత్రి చర్చలు

ఫ్యాప్టో 3 దశల పోరాట కార్యక్రమాల అనంతరం పిడియఫ్ ఫ్లోర్ లీడర్ వి.బాల సుబ్రహ్మణ్యం ఉపాధ్యాయ సంఘాలతో చర్చించాలని మంత్రికి వ్రాసిన లేఖపై స్పందించి విద్యాశాఖమంత్రి శ్రీ గంటా శ్రీనివాసరావు ఫ్యాప్టో నాయకత్వంతో మార్చి 21న సాయంత్రం 5 గంటలకు చర్చలు జరిపారు. ఫ్యాప్టో ప్రతిపాదించిన 23 సమస్యలపై 2 గంటలు పైగా చర్చలు జరిగాయి. ఈ చర్చలో విద్యాశాఖమంత్రి గంట శ్రీనివాసరావు, విద్యాశాఖ కార్యదర్శి ఆర్‌పి సిసోడియా, పాఠశాల విద్యా కమీషనర్ కె.సంధ్యారాణి, ఫ్యాప్టో నాయకులు చర్చలల్లో పాల్గొన్నారు. సుదీర్ఘంగా జరిగిన చర్చలలో మంత్రి సానుకూలంగా స్పందించారు. కొన్ని సమస్యలపై ఫైళ్ళు నడుస్తున్నాయని, ముఖ్యమంత్రి, ఆర్థికశాఖ మంత్రితో చర్చించి త్వరలో ఉత్తర్వులు ఇస్తామని హామీ ఇచ్చారు.

ఉపాధ్యాయుల సమస్యలపట్ల ప్రభుత్వం సానుకూలంగా స్పందించింది. త్వరలో ఉత్తర్వులు ఇస్తామని హామీ ఇచ్చింది. ఉత్తర్వులు రాని యెడల ఎస్‌ఎస్‌సి స్పాట్ కేంద్రాల వద్ద 4వ దశ పోరాట కార్యక్రమం నిర్వహిస్తామని ఫ్యాప్టో స్పష్టం చేసింది.

**చర్చించబడిన డిమాండ్లు:**

1. పండిట్, పిఇటి పోస్టుల అప్‌గ్రేడేషన్ కేబినెట్‌లో ఆమోదింపజేసి త్వరలో ఉత్తర్వులు ఇస్తామని, అన్ని పోస్టుల్ని అప్‌గ్రేడ్ చేస్తామని, వీటిని దశలవారీగా భర్తీ చేస్తామని హామీ ఇచ్చారు.
2. 398/- స్పెషల్ టీచర్లకు నోషనల్ ఇంక్రిమెంట్లు కొరకు సమాచారం సేకరిస్తున్నామని 10 జిల్లాల నుండి సమాచారం వచ్చిందని మిగిలిన 3 జిల్లాల నుండి సమాచారం రప్పించి వెంటనే ప్రతిపాదనలు ఆర్థికశాఖకు పంపుతామని స్పష్టం చేశారు.
3. సర్వీస్ రూల్స్ విషయమై ఇటీవల కేంద్ర మంత్రులతో చర్చించా మని మరోసారి ముఖ్యమంత్రి ద్వారా ప్రయత్నించి త్వరలో సమస్య పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. ఈలోగా అడ్‌హాక్ రూల్స్ రూపొందించి బదిలీ ద్వారా ఎంఇఓ పోస్టులు భర్తీ చేసేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు.
4. సిపిఎస్ విధానం కేంద్ర ప్రభుత్వ విధానాల్లో భాగంగా ఉంది. ఈ సమస్యను లోతుగా అధ్యయనం చేయాలని అధికారులను ఆదేశించారు. తదుపరి తగు నిర్ణయం తీసుకుంటామన్నారు.
5. మున్సిపల్ ఉపాధ్యాయుల సర్వీస్ రూల్స్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్‌కు పంపామన్నారు.
   మున్సిపల్ పాఠశాల విద్యను స్కూల్ ఎడ్యుకేషన్‌లో విలీనం చేయాలని కోరగా ఇరు శాఖల మంత్రులు చర్చించుకొని విద్యాశాఖలో విలీనం చేసే విషయమై తగు నిర్ణయం తీసుకుంటు మన్నారు.
6. ఎయిడెడ్ ఉపాధ్యాయుల ప్రమోషన్లు, ఖాళీల భర్తీకి త్వరలో ఉత్తర్వులు ఇస్తామన్నారు.
7. రేషనలైజేషన్ జిఓలు 55,61లను రద్దుచేసి, నూతన స్టాఫ్ ప్యాట్రన్ రూపొందించి ఉపాధ్యాయ సంఘాలతో చర్చించిన అనంతరం రేషనలైజేషన్ ప్రక్రియను చేపడతామన్నారు.
8. 2014 డిఎస్‌సి వారికి జూన్ 1 నాటికి నియామక ఉత్తర్వులు ఇస్తామని, ఒక నెల రోజులుపాటు ట్రైనింగ్ ఇస్తామని తెలియ జేశారు. తగినన్ని ఖాళీలు లేని జిల్లాలలో సెలెక్ట్ అయిన అభ్యర్థులను డిఇఓ పూల్‌వుంచి రేషనలైజేషన్ ప్రక్రియ అనంతరం పోస్టింగ్స్ ఇస్తామని తెలిపారు.
9. స్థానిక సంస్థల ఉపాధ్యాయులకు అర్థజీతపు సెలవు నగదుగా మార్చుకునే విషయమై ఆర్థిక శాఖకు ప్రతిపాదనలు వెంటనే పంపుతామని తెలిపారు.
10. యాక్ట్ 1/2005, 37/2005 చట్టాలను ప్రాస్పెక్టివ్‌గా అమలుచేసే విషయం అధికారులతో చర్చించి సానుకూల నిర్ణయాన్ని తీసుకుంటామని తెలిపారు.
11. 50 సం॥లు నిండిన ఉపాధ్యాయులకు ఆటోమేటిక్ అడ్వాన్స్‌మెంట్ స్కీమ్ అమలుకు డిపార్టమెంట్ పరీక్షల నుంచి మినహాయింపు కోరుతూ ప్రతిపాదనలు ఆర్థిక శాఖకు పంపుతామన్నారు.
12. 2015-16 విద్యా సంవత్సరంలో గుర్తించిన 3886, ఈ సంవత్సరం డైస్ వివరాల ప్రకారం గుర్తించిన 350 మోడల్ ప్రాథమిక పాఠశాలల్లో ఐదుగురు టీచర్లు, 5 గదులుండే విధంగానూ, టాయిలెట్స్, మంచినీరు, ప్రీప్రైమరీ తరగతులు, అహ్లాదకరమైన వాతావరణం ఉండేలా తీర్చిదిద్దుతామన్నారు. దీనికి 10 కోట్లు కేటాయించామని మంత్రి చెప్పారు.
13. ఆర్‌ఎంఎస్‌ఏ ప్రధానోపాధ్యాయులకు పెండింగ్‌లో ఉన్న జీతాలను ఖాళీ ఎంఇఓ పోస్టుల నుంచి చెల్లించేందుకు ఉత్తర్వులు ఇస్తామని తెలిపారు.
14. శాసనసభ నియోజక వర్గానికి ఒక డిప్యూటీ డివైఇఓ పోస్టును మంజూరు చేస్తామని అంగీకరించారు.
15. 2008 డిఎస్‌సిలో హామీ పత్రాల ద్వారా చేరిన ఉపాధ్యాయుల పే ఫిక్సేషన్‌లో ఏర్పడిన సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.
16. అంతర్‌జిల్లా బదిలీల ప్రక్రియను ఏప్రిల్ నెలలోనే పూర్తిచేయాలని, 2013, 2015లలో బదిలీ అయ్యి రిలీవ్ కానివారిని ఏప్రిల్ 23న రిలీవ్ చేయాలని కోరగా వీటిపై త్వరలోనే ఉత్తర్వులిస్తామని తెలిపారు.
    చివరగా విద్యాశాఖమంత్రి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేట్ సంస్థలకు అప్పగించ బోమని, 10 కోట్లు ప్రత్యేంగా కేటాయించి ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేస్తామని అందుకు మీ సూచనలు, సహకారం అందించాలని కోరారు.

## హెల్త్‌కార్డులు అమలుపై సమీక్ష

హెల్త్‌కార్డులు అమలుపై గత సమావేశం తీసుకొన్న నిర్ణయాల అమలును ఏప్రిల్ 1వ తేదీన జాన్‌బాగ్‌లో ఎన్‌టిఆర్ వైద్య సేవా కార్యాలయంలో సిఇఓ రవిశంకర్ అధ్యతన సమావేశమై జెఎసి నాయకులతో చర్చించడం జరిగింది. ఎన్‌టిఆర్ వైద్య సేవా సిబ్బంది, అన్న సంజీవిని అధికారులు, పోస్టల్ అధికారులు పాల్గొన్నారు. వర్క్‌ఛార్జుడు, వైద్యవిధాన పరిషత్, డిప్యూటేషన్‌పై ఉన్నవారు. కర్నూలు, విశాఖ మున్సిపల్ ఉపాధ్యాయులు సుమారు 40 వేల మందికి హెల్త్‌కార్డులు విడుదలకు చర్యలు తీసుకోవాలని గట్టిగా చెప్పాము. దీనికి సంబంధించి సాంకేతిక సమస్యలు పరిష్కరించాలన్నాము. ఆషా ఆసుపత్రుల యాజమాన్యం ఏప్రిల్ 10 నాటికి ప్యాకేజీ రేట్ల జాబితాను ప్రభుత్వానికి సమర్పిస్తాయని, దానిపై ఎన్‌టిఆర్ వైద్యసేవ సమీక్షించి ప్యాకేజి రేట్లు ఫైనల్ చేస్తామని సిఇఓ తెలియజేశారు. హైదరాబాద్‌లోని మిగిలిన ఆసుపత్రులు, చెన్నై, బెంగుళూరు, నెల్లూరులోని ఆసుపత్రులు ఉద్యోగుల ఆరోగ్య పథకంలోకి త్వరలో తీసుకువస్తామని సిఇఓ చెప్పారు. 25 దీర్ఘకాలిక వ్యాధులకు డాక్టర్లు వ్రాసిన మందుల చీటిని ఆన్‌లైన్‌లో అన్న సంజీవిని వారికి అప్‌లోడ్ చేస్తే వారు ఉద్యోగి/పెన్షనర్‌కు దగ్గరలోనున్న పోస్టాఫీసు ద్వారా బ్రాండెడ్ జనరిక్ మందులు రెండురోజుల్లో సరఫరా చేస్తారని చెప్పారు.

40 సంవత్సరాలు దాటిన ఉద్యోగులకు భార్య/భర్తకు కూడా మాస్టర్ హెల్త్‌చెకప్ అవకాశం కల్గించాలని చెప్పగా అందుకు అంగీకరించారు. హెల్త్‌కార్డుల సమాచారం సవరణలకు అవకాశం కల్పించాలని కోరగా అందుకు అంగీకరించారు. హెల్త్‌కార్డులపై ఇప్పటికి కొన్ని ఆసుపత్రులు వైద్యాన్ని నిరాకరిస్తున్నాయని చెప్పగా ఆ ఆసుపత్రుల యాజమాన్యాలకు ఆదేశాలు ఇస్తామని అమలు చేయకపోతే చర్యలు తీసుకొంటామని తెలిపారు. జెఎసి ఛైర్మన్ పి.అశోక్‌బాబు, సెక్రెటరీ జనరల్ ఐ.వెంకటేశ్వరరావు, కోఛైర్మన్లు బి.వెంకటేశ్వర్లు, ఎన్.రఘురాంరెడ్డి, డిప్యూటీ సెక్రెటరీ జనరల్ ఎన్.చంద్రశేఖరరెడ్డి, కోశాధికారి వీరేంద్రబాబు, వెంకటసుబ్బయ్య చర్చల్లో పాల్గొన్నారు.

# ఏవిఎస్ వర్ధంతి సభలు

**శ్రీకాకుళం జిల్లా**

**అమరజీవి అప్పారి వెంకటస్వామి స్ఫూర్తిప్రదాత**

యుటియఫ్ వ్యవస్థాపక ప్రధానకార్యదర్శి అప్పారి వెంకటస్వామి 15వ వర్ధంతి సభ శ్రీకాకుళం యుటియఫ్ కార్యాలయంలో జరిగింది. యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి గొంటి గిరిధర్ ప్రసంగిస్తూ అన్ని యాజమాన్యాల, అన్ని ప్రాంతాల, అన్ని కేడర్ల ఉపాధ్యాయుల, పాఠశాలల సమస్యల పరిష్కారానికై అమరజీవి అప్పారి వెంకటస్వామి అలుపెరగని పోరాటం చేశారని, తన జీవితాన్ని త్యాగం చేశారని కొనియాడారు. యుటియఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శిగా ఉపాధ్యాయ ఉద్యమ నాయకులందరికీ స్ఫూర్తి ప్రదాతగా నిలిచారని ఆయన అడుగుజాడల్లో నడుచుకోవడం ద్వారా నివాళులర్పించాలని కోరారు.

యుటియఫ్ జిల్లా కోశాధికారి పోతూరు అప్పారావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జెవివి జిల్లా ప్రధానకార్యదర్శి పి.కూర్మారావు, యుటియఫ్ జిల్లా కార్యదర్శులు కె.వి.శ్రీరామమూర్తి, వై.ఉమాశంకర్, జిల్లా నాయకులు కెపిడి ప్రసాద్, యుఏ సూర్యనారాయణ, సి.శ్రీనివాస్, శ్రీకాకుళం రూరల్ ప్రధానకార్యదర్శి తవిటి బాబు, నాయకులు ఐ.రామారావు, రాజశేఖర్, టి.రామారావు, సూర్యప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

**సీతంపేట :**

సీతంపేట యుటియఫ్ శాఖ ఆధ్వర్యంలో అమరజీవి అప్పారి వెంకటస్వామి 15వ వర్ధంతి సభ స్థానిక సిఐటియు కార్యాలయంలో జిల్లా కార్యదర్శి ఆరిక భాస్కర రావు అధ్యక్షతన జరిగింది. అప్పారి ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం తన జీవితాన్ని యుటియఫ్‌కి అంకితం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ ప్రధాన కార్యదర్శి బి.సోమయ్య, కె.కృష్ణారావు, ఎ.పున్నయ్య తదితరులు హాజరయ్యారు.

**విజయనగరం జిల్లా**

విజయనగరం కేంద్రంలో వర్ధంతి సభ జరిగింది. ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ ఎంవిఎస్ శర్మ పాల్గొని విద్యారంగ పరిణామాలు – ఎదుర్కొంటున్న సవాళ్ళు అంశంపై ప్రసంగించారు. చారిత్రాత్మక అవసరంగా ఏర్పడిన యుటియఫ్ మరింత సామాజిక స్పృహతో మార్పులను చూడాలన్నారు. ప్రజలతో మమేకం కావాలన్నారు. రాష్ట్ర సహాధ్యక్షులు కె.విజయగౌరి మాట్లాడుతూ స్వచ్ఛందంగా ఉద్యోగ విరమణ చేసి రాష్ట్ర వ్యాప్తంగా సంఘ నిర్మాణాన్ని ఏర్పర్చి, సమిష్టి తత్వాన్ని కార్యకర్తలకు అలవరిచి, ఐక్యఉద్యమాలకు నాయకుడయ్యారని ఆయన నిరాడంబర జీవితం ఆచరణీయమని అన్నారు.

జిల్లా అధ్యక్షులు కె.శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఈ సభలో రాష్ట్ర కార్యదర్శి డి.రాము, జిల్లా ప్రధానకార్యదర్శి కె.శేషగిరి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎం.కృష్ణారావులు జిల్లా ఉద్యమానికి ఏవిఎస్ మార్గదర్శకత్వాన్ని, అనుబంధాన్ని వివరించారు. జిల్లా సహాధ్యక్షులు జి.నిర్మల, కోశాధికారి రమేష్, జిల్లా కార్యదర్శులు జి.వెంకటరావు, జెఏఆర్ ఈశ్వరరావు, ఎ.సత్యశ్రీనివాస్, పి.శ్రీనివాస్‌లతోపాటు మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**బొబ్బిలి :**

బొబ్బిలి స్థానిక తాండ్రపాపారాయ మున్సిపల్ పాఠశాలలో జిల్లా కార్యదర్శి వి.ప్రసన్నకుమార్ అధ్యక్షతన జరిగిన వర్ధంతి సభలో రాష్ట్ర సహాధ్యక్షులు కె.విజయగౌరి పాల్గొని ప్రసంగించారు. ఆనాటి తరం నాయకుల త్యాగాలు, మార్గదర్శకం, ఆర్గనైజేషన్ నిర్మించడం, టీచర్ల జీవన స్థితిగతులను మార్చడంలో విజయాలు సాధించడంలో ఆదర్శప్రాయుడని, ఆయన అడుగుజాడల్లో నడవటమే ఏవిఎస్‌కు ఘన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు వి.ప్రసన్న కుమార్, వై.స్వామినాయుడు, పి.మధుసూధనరావు, జి.వెంకటరావు లతోపాటు 5 మండలాల నాయకులు కె.రామకృష్ణ, కేశవరావు, రాంబాబు, గంగులు, సత్యన్నారాయణలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**సాలూరు :**

సాలూరు పట్టణ కేంద్రంలో డబ్బివీధి మున్సిపల్ హైస్కూలులో సాలూరు మండలశాఖ అధ్యక్షులు ఎ.సీతయ్య అధ్యక్షతన ఏవిఎస్ వర్ధంతి సభ జరిగింది. ఈ సభలో పాల్గొన్న రాష్ట్ర సహాధ్యక్షులు కె. విజయగౌరి మాట్లాడుతూ చారిత్రాత్మకంగా ఏర్పడిన సంఘాన్ని విశాల వేదికగా నిర్మించడంలో పట్టుదలను కార్యకర్తలకు అందించారని అన్నారు. కార్యక్రమంలో మండల ప్రధానకార్యదర్శి బి.విజయ్‌కుమార్, పాచిపెంట మండల ప్రధానకార్యదర్శి గణపతి, నాయకులు సన్యాసి రావు, సింహాచలం, వెంకటరావు, మన్మధరావులతోపాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**విశాఖపట్నం జిల్లా**

**నర్సీపట్నం :**

యుటియఫ్ వ్యవస్థాపకులు అమరజీవి అప్పారి వెంకటస్వామి ఆశయాలను నేటితరం ఉపాధ్యాయులు ఆదర్శంగా తీసుకోవాలని యుటియఫ్ జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ దాసరి నాగేశ్వరరావు అన్నారు. మార్చి 21న స్థానిక ఎన్జీఓ హోమ్‌లో అప్పారి వెంకటస్వామి 15వ వర్ధంతి సభ జరిగింది.

ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఇటంశెట్టి సత్తిబాబు, ఎస్.స్పర్జన్‌రాజు అప్పారి చిత్రపటానికి పూలమాలవేశారు. గంటేడ అప్పలరాజు, కె.శోభన్‌బాబు, వేచలపు నాగేశ్వరరావు, మురళి, ఎ.సాంబమూర్తి, సిహెచ్ ఫ్రాన్సిస్ పాల్గొన్నారు.

**తూర్పుగోదావరి జిల్లా**

మార్చి 23న ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ఆలమూరునందు యుటియఫ్ తూర్పుగోదావరి జిల్లా ఆధ్వర్యంలో జరిగిన అమరజీవులు అప్పారి వెంకటస్వామి మరియు వత్సవాయి సూర్యనారాయణ రాజుల వర్ధంతి సభ జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన స్మారక విద్యా సదస్సులో ముఖ్య అతిథిగా ఎంవిఎస్ శర్మ ప్రసంగించారు. ఈ సదస్సుకు జిల్లా అధ్యక్షులు డివి రాఘవులు అధ్యక్షత వహించారు. శర్మ మాట్లాడుతూ విద్యావికాస ఉద్యమాన్ని విజయవంతం చేసి ప్రభుత్వ పాఠశాలలను రక్షించుకోకపోతే సంఘాల పోరాట శక్తి కూడా తగ్గుతుందన్నారు. గత మూడు దశాబ్దాల నుండి పాలకవర్గాలు కార్పొరేట్లకు అధిక ప్రాధాన్యత ఇచ్చి ప్రైవేట్ విద్యాసంస్థలను ప్రోత్స హించడం వల్లే ప్రభుత్వ పాఠశాల వ్యవస్థకు ఈ దుస్థితి వచ్చింద న్నారు.

ఉభయగోదావరి జిల్లాల టీచర్ ఎమ్మెల్సీ రాము సూర్యారావు మాట్లాడుతూ వచ్చే విద్యా సంవత్సరం జిల్లాలోని అన్ని ఉన్నత పాఠశా

లలకు మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానన్నారు. యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఐ.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ అప్పారి వెంకటస్వామి చేసిన త్యాగాన్ని నేటితరం ఉపాధ్యాయులు ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. అలాగే జిల్లా ఉద్యమాన్ని నిర్మించిన సూర్యనారాయణ రాజు సేవలు ఎనలేనివని అన్నారు. అవినీతికి వ్యతిరేకంగా వారు చేసిన పోరాటాలను గుర్తుచేశారు.

ఉద్యమ సీనియర్ నాయకులు జి.చిట్టిబాబు మాట్లాడుతూ ఈ జిల్లా ఉద్యమాన్ని ఏ విధంగా కంటికి రెప్పలా కాపాడుకుంటున్నామో తెలియజేశారు. మరొక ఉద్యమ సీనియర్ నాయకులు పి.పుల్లయ్య మాట్లాడుతూ అమరజీవులతో తనకుగల సాన్నిహిత్యాన్ని గుర్తుకు చేసుకున్నారు. అమరజీవి అప్పారి వెంకటస్వామి తనయుడు హైకోర్టు సీనియర్ న్యాయవాది అప్పారి సత్యప్రసాద్ మాట్లాడుతూ తాను ఈ రోజు ఈ స్థాయికి ఎదగడానికి యుటియఫ్ ఉద్యమమే కారణమని అన్నారు. ఏవిఎస్ చిత్రపటానికి సీనియర్ నాయకులు ముషిణి సూర్యనారాయణ, జి.సుధాకర్, వివిఎస్ఆర్ చిత్రపటానికి పాతూరి శ్రీనివాస్, భగత్‌సింగ్ చిత్రపటానికి పి.పుల్లయ్య, జి.చిట్టిబాబులు పూలమాలలతో నివాళులర్పించారు.

ఈ సందర్భంగా యుటియఫ్ తూర్పుగోదారి జిల్లా ప్రచురించిన 'అమరజీవులకు అరుణాంజలి' పుస్తకాన్ని ఉద్యమ సీనియర్ నాయకులు జి.చిట్టిబాబు ఆవిష్కరించారు. జిల్లా బాధ్యులు జి.ప్రభాకరవర్మ, టి. కామేశ్వరరావు, జోగా అప్పారావు, ఎన్.అరుణకుమారి, కెవి ప్రసాద్ బాబు, సీనియర్ నాయకులు పి.జానకీరామ్ తదితరులు పాల్గొన్నారు. జిల్లా కార్యదర్శి ఎస్.జ్యోతిబసు ఆహ్వానం పలికిన ఈ కార్యక్రమానికి ఆలమూరు మండలశాఖ ప్రధానకార్యదర్శి గూటం ప్రసాదరావు వందన సమర్పణ చేశారు. ఆలమూరు మండల శాఖ బాధ్యులు వైవివి రమణ, బాపూజీ తదితరులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

## కృష్ణా జిల్లా

జిల్లాలోని వివిధ ప్రాంతాలలో ఏవిఎస్ వర్ధంతి సభలు నిర్వహించ డం జరిగింది. ఏవిఎస్‌గారి జీవితచరిత్ర యుటియఫ్ కార్యకర్తలు ఆదర్శంగా తీసుకోవాలని యుటియఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.బాబురెడ్డి గుడివాడలో జరిగిన ఏవిఎస్ వర్ధంతి సభలో అన్నారు. ఏవిఎస్ ఉద్యమ స్ఫూర్తి, నిరాడంబరతను గూర్చి రాష్ట్ర అధ్యక్షులు ఐ.వెంకటేశ్వర రావు బంటుమిల్లిలో జరిగిన వర్ధంతి సభలో కార్యకర్తలకు వివరించారు. జిల్లాలో గన్నవరం, మచిలీపట్నం, విజయ వాడ, మైలవరం, చల్లపల్లి, అవనిగడ్డ, తిరువూరు, ఎ.కొండూరు, కైకలూరుల లో ఏవిఎస్ వర్ధంతి సభలు జరిగినవి. ఈ కార్యక్రమాల్లో రాష్ట్ర అధ్యక్షులు ఐ.వెంకటేశ్వరరావు, ప్రధానకార్యదర్శి పి.బాబురెడ్డి, కోశాధికారి కె.సంజీవరెడ్డి, జిల్లా అధ్యక్షులు ఎస్‌పి మనోహర్‌కుమార్, ప్రధాన కార్యదర్శి కెఏ ఉమామహేశ్వరరావు, సహాధ్యక్షులు కె.భగీరధి, ఎంఎస్‌సి రాజ్, కోశాధికారి ఎ.కృష్ణసుందరరావు, రాష్ట్ర పూర్వ కార్యదర్శి పి.వెంకటేశ్వరరావు, మాజీ జిల్లా గౌరవాధ్యక్షులు జి.పాల్ బాబురావు, మాజీ అధ్యక్షులు పార్వతీశం, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ కెఏ సుబ్బారావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి.లీల, జి.రమేష్, బి. గోపాలకృష్ణ, జిల్లా కార్యదర్శులు ఎం.డేవిడ్‌రాజు, వి.రాధాకృష్ణ, కెవి ప్రసాద్, షౌకత్ హుస్సేన్, ఎ.సుందరయ్య, డి.శ్రీనివాస్, బి.కనకరావు, జె.లెనిన్‌బాబు, బి.గోవర్ధన్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాంప్రసాద్, సీతా రామయ్య, ఎం.శ్రీనివాస్, డి. అపర్ణ, పి.ప్రసాద్, ఐ.కొర్నేలు మరియు సీనియర్ నాయకులు, మండలాల నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రకాశం జిల్లా

**పొదిలి :**

యుటియఫ్ ప్రాంతీయ కార్యాలయమునందు అప్పారి వెంకట స్వామి 15 వర్ధంతి సభ జరిగింది. సభకు జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ వివిఎస్‌కె రాజేశ్వరరావు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా జిల్లా ప్రధానకార్యదర్శి పి.రమణారెడ్డి మరియు కార్యదర్శి ఎస్‌వి కొండారెడ్డి పాల్గొన్నారు. పొదిలి, కొణకనమిట్ల, మర్రిపూడి మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి.వెంకటేశ్వర్లు, జి.రమణారెడ్డి, ఆర్.రాజారావు, ఎస్‌హెచ్ అబ్దుల్, బి.బుజ్జిబాబు, ఎస్.క్రిష్ణారావు మరియు కె.లక్ష్మి నారాయణ, పి.శ్రీనివాసరెడ్డి, కృష్ణారెడ్డి, కెజె మోహన్‌రావు పాల్గొన్నారు.

## నెల్లూరు జిల్లా



యుటియఫ్ వ్యవస్థాపక ప్రధానకార్యదర్శి అప్పారి వెంకటస్వామి 15వ వర్ధంతి సభ పద్మావతి కమ్యూనిటి హాలు, నెల్లూరునందు ఘనంగా జరిగింది. సీనియర్ నాయకులు కొండాచారి ఏవిఎస్ చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన పిడిఎఫ్ ఫ్లోర్ లీడర్ విఠపు బాలసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ అప్పారి వెంకటస్వామి చేసిన వ్యక్తిగత జీవిత త్యాగం మరువలేనిదన్నారు. తిరుగులేని సంఘంగా యుటియఫ్‌ను తీర్చిదిద్దడంలో అప్పారి కృషి ఎనలేనిదన్నారు. ఆయన నేర్పిన ఆర్థిక క్రమశిక్షణ నేటికీ రాష్ట్రంలో అన్ని స్థాయిల నాయకత్వంలో కనిపిస్తోందన్నారు.

రాష్ట్ర అధ్యక్షులు ఐ.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఉపాధ్యాయ సంక్షేమం కోసమే కాదు సమాజంలో అసమానతలు రూపుమాపడం ధ్యేయంగా, ఏవిఎస్ జీవితం త్యాగం చేశారన్నారు. సీనియర్ నాయకులు కొండాచారి మాట్లాడుతూ అప్పారి కల్గించిన ప్రేరణే తాను జీవితాంతం ఉద్యమంలో పనిచేయుటకు రిటైర్డ్ అయి 20ఏళ్ళు అయినా ఇప్పటికీ ఉపాధ్యాయ ఉద్యమంలో పనిచేస్తూ వుండడానికి కారణం అని అన్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బి.శ్రీదేవి, అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు కె.తులసీరాంబాబు, ఎన్. నవకోటేశ్వరరావు, గౌరవాధ్య క్షులు ఎం.మస్తానయ్య, ఉపాధ్యక్షులు రాజశేఖర్, పరంధామయ్య, ఎన్‌వి సుబ్బారావు, కార్యకర్తలు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## చిత్తూరు జిల్లా

యుటియఫ్ వ్యవస్థాపక ప్రధానకార్యదర్శి అప్పారి వెంకటస్వామి వర్ధంతి సభ చిత్తూరు యుటియఫ్ భవనంలో ఘనంగా జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యదర్శి ఎం.సోమచంద్రా రెడ్డి, జిల్లా అధ్యక్షులు ఎం.సోమశేఖర్ నాయుడు, జిల్లా గౌరవాధ్యక్షులు జి.శ్రీరామమూర్తి పాల్గొన్నారు. జి.శ్రీరామమూర్తి మాట్లాడుతూ యుటియఫ్ సంఘాన్ని స్థాపించి ఉపాధ్యాయ ఉద్యమంలో చరిత్ర

సృష్టించిన మహనీయుడు అప్పారి వెంకటస్వామిని కొనియాడారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు పరంధామ నాయుడు, పట్టాభి, ప్రభాకర్, మండల నాయకులు ఆంజనేయులు, రాఘవయ్య, నాగరాజులు, కన్నయ్య నాడు, రెడ్డెప్ప, గోవిందస్వామి, ఆనంద, బాలసుబ్రహ్మణ్యం, బానుప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

**పలమనేరు :**




యుటియఫ్ వ్యవస్థాపక ప్రధానకార్యదర్శి కామ్రేడ్ అప్పారి వెంకటస్వామి 15వ వర్ధంతి సభను యుటియఫ్ పలమనేరు డివిజన్ కార్యాలయంలో మార్చి 21న నిర్వహించారు. అప్పారి వెంకటస్వామికి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎన్.సోమచంద్రారెడ్డి మాట్లాడుతూ సంఘ సూత్రాలయిన అధ్యయనం, అధ్యాపనం, సామాజిక స్పృహ అన్న అంశాలను ఉపా ధ్యాయులలోకి తీసుకుపోయారన్నారు. నేటి తరం ఆయన ఆశయాలను కొనసాగిం చడమే అప్పారికి ఇచ్చే అసలైన నివాళి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు సిపి ప్రకాష్, పి.సుధాకర్ రెడ్డి, పలమనేరు డివిజన్ నాయకులు గురుమూర్తి శెట్టి, రామ్మోహన్, పాపయ్య, జయచంద్ర కుమార్, గౌస్, ప్రసన్నకుమార్, సిద్ధయ్య తదితరులు పాల్గొన్నారు.

**కర్నూలు జిల్లా**

యుటియఫ్ ప్రాంతీయ కార్యాలయంలో అమరజీవి అప్పారి వెంకట స్వామి వర్ధంతి సభ మండలశాఖ గౌరవాధ్యక్షులు ఎంవి సుబ్బారెడ్డి అధ్యక్షతన జరిగింది. రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఎన్.నరసింహుడు మాట్లాడుతూ అప్పారి వెంకటస్వామి వంటి నాయకులు పోరాటాలతో సాధించిన సౌకర్యాలు ఒక్కటొక్కటిగా ప్రభుత్వాలు తొలగిస్తున్నా యన్నారు. సమస్యల పరిష్కారానికి సమరశీల పోరాటాలు చేయడమే ఏవిఎస్‌కు యిచ్చే ఘనమైన నివాళి అన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవాధ్యక్షులు బి.మాణిక్యంశెట్టి, రాష్ట్ర కౌన్సిలర్ ఎన్ఎస్ బాబు, జిల్లా కార్యదర్శి బివై సుబ్బరాయుడు, మండల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు అన్వర్‌బాష, ప్రసాద్‌రెడ్డి, నాయకులు లక్ష్మికాంత్‌రెడ్డి, రమేష్, మురళీకృష్ణారెడ్డి, ప్రతాపరెడ్డి, రవికుమార్ రెడ్డి, ఖలీల్ అహ్మద్, చంద్రమోహన్, మురళీమోహన్ తదితరులు పాల్గొన్నారు.

**అనంతపురం జిల్లా**

యుటియఫ్ అనంతపురం జిల్లా ఆధ్వర్యంలో యుటియఫ్ వ్యవస్థాపక ప్రధానకార్యదర్శి అమరజీవి అప్పారి వెంకటస్వామి 15వ వర్ధంతి సభ స్థానిక ఉపాధ్యాయ భవనములో మార్చి 23న జిల్లా అధ్యక్షులు ఎం.సుధాకర్ అధ్యక్షతన జరిగింది. రాష్ట్ర కార్యదర్శి ఎస్.మహమ్మద్ జిల్లాన్ మాట్లాడుతూ అప్పారి వెంకటస్వామి ఆయనే భౌతికంగా మరణించినా జ్ఞాపకాలు, ఆదర్శాలు, త్యాగాలు, నిత్య నూతనంగా విలసిల్లుతునే వున్నాయన్నారు. విద్యారంగ పరిరక్షణ కోసం పోరాటా లను ఉధృతం చేయడం, సంఘ నిర్మాణాన్ని పటిష్టపరచుకోవడము మన కర్తవ్యం అని అన్నారు. జిల్లా అధ్యక్షులు సుధాకర్ మాట్లాడుతూ 15 యేళ్ళ సర్వీసును త్యాగం చేసి 1978లో వాలంటరీ రిటైర్మెంట్ తీసుకొని సంఘ అభివృద్ధికి అంకితమైనారన్నారు. జిల్లా గౌరవాధ్యక్షులు సికె నాగేంద్రబాబు మాట్లాడుతూ యాజమాన్యాల, క్యాడర్ల అడ్డుగోడల్ని బద్ధలు కొడుతూ రాష్ట్రమంతటికీ ఒకే సంఘంగా ఆవిర్భవించిందన్నారు.

ప్రధానకార్యదర్శి కె.నాగేంద్ర మాట్లాడుతూ అప్పారి వెంకటస్వామి సుదీర్ఘకాలం ప్రధానకార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించి సంఘాన్ని బలపరచారన్నారు. ఉద్యమమే ఊపిరి, పత్రికే ప్రాణంగా తన జీవితా న్నంతా ఉపాధ్యాయ ఉద్యమం కోసం ధారపోశాడు అన్నారు.

కోశాధికారి బి.రామకృష్ణ, జిల్లా కార్యదర్శి కోటేశ్వరప్ప, సహాధ్య క్షులు ఉషారాణి, ఆడిట్ కన్వీనర్ సాయినాథ్‌బాబులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో కొండప్ప, నల్లప్ప, గోపాల్, విక్టర్, సలావుద్దీన్, అనిల్, వెంకటేశ్, అహోబిలేసు, చంద్రారెడ్డి, నాగరాజు, వెంకట రాముడు, శివయ్య, మధుసూధన, శ్రీనివాసులు అనిల్, రాజగోపాల్, రామాంజనేయులు, హంపయ్య, ఆదినారాయణ, నారాయణ స్వామి తదితరులు పాల్గొన్నారు.

**విద్యాశాఖామంత్రి హామీలు అమలు చేయాలి**

**నెల్లూరు ఆఫీస్ బేరర్స్ సమావేశం - పి.బాబురెడ్డి**

ఉపాధ్యాయుల సమస్యలపై ఫ్యాప్టోతో మార్చి 21న జరిగిన చర్చల్లో విద్యాశాఖామంత్రి యిచ్చిన హామీలకు జిఓలు ఇవ్వాలని యుటియఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి, ఫ్యాప్టో కో-కన్వీనర్ పి.బాబురెడ్డి డిమాండ్ చేశారు. నెల్లూరు జిల్లా యుటియఫ్ కార్యాలయంలో మార్చి 30న జిల్లా అధ్యక్షులు కె.తులసిరాంబాబు అధ్యక్షతన జరిగిన ఆఫీసు బేరర్ల సమావేశంలో యుటియఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.బాబురెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయుల సమస్యలపట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. విద్యాశాఖామంత్రి హామీ లు అమలు జరగకపోతే, ఎస్ఎస్‌సి స్పాట్ వ్యాల్యుయేషన్ కేంద్రాలలో ఫ్యాప్టో ఆధ్వర్యంలో పోరాటం చేపడతామని అన్నారు.

ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి సి.చంద్రశేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.నవకోటేశ్వరరావు, జిల్లా గౌరవాధ్యక్షులు ఎం. మస్తానయ్య, అసోసియేట్ అధ్యక్షులు జిజె రాజశేఖర్, వి.రమాదేవి, కోశాధికారి కె.నాగిరెడ్డి మరియు జిల్లా కార్యదర్శులు పాల్గొన్నారు.

**కడపలో సిపిఎస్ విధానం రద్దు చేయాలి**

**పండిట్, పిఇటిల అప్‌గ్రేడేషన్ చేయాలి**

యుటియఫ్ కడప జిల్లా సమావేశం ఎస్‌వి డిగ్రీ కళాశాలలో ఎస్ ఓబుల్‌రెడ్డి అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ డా॥ ఎం. గేయానంద్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యారంగ ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించటంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. ప్రభుత్వ విద్యారంగం బలోపేతానికి చిత్తశుద్ధితో పని చేయాలన్నారు. ఎమ్మెల్సీ యండపల్లి శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ శాసనమండలిలో విద్యారంగ, ఉపాధ్యాయ సమస్యలపై మండలిలో సమాధానాలు ఇస్తున్నారు తప్ప సమస్యలు పరిష్కరించటం లేదన్నారు.

యుటియఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.బాబురెడ్డి మాట్లాడుతూ భాషా పండితులు, పిఇటిల అప్‌గ్రేడేషన్ చేయటానికి ప్రభుత్వాలు తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎస్‌సి పరీక్షల స్పెషల్ ఆఫీసర్ ఎస్.జిలానీ భాషా, జిల్లా విద్యాశాఖాధికారి బి.ప్రతాప్‌రెడ్డి, జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శు లు ఎస్.ఓబుల్‌రెడ్డి, బి.లక్ష్మీరాజ ప్రసంగించారు. జిల్లా సహాధ్యక్షులు ఎం.విజయకుమార్, కార్యదర్శులు చంద్రశేఖర్, కె.గంగన్న, డి.క్రిష్ణా రెడ్డి, ఆర్.లోకేశ్వరరెడ్డి, వై.రవికుమార్, జెడ్ జయరామయ్య, బి.హరి ప్రసాద్, ప్రేమ్‌కుమార్, ఎస్.జాబీర్, వివిధ మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవాలు

## శ్రీకాకుళం జిల్లా

### మహిళలు స్వీయరక్షణ చేసుకోవాలి

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మార్చి 8న శ్రీకాకుళం ఎన్జీఓ హోంలో యుటియఫ్, ఐద్వా, శ్రామిక మహిళ సంఘాల ఆధ్వర్యంలో యుటియఫ్ జిల్లా మహిళా విభాగం కన్వీనర్ బి.ధనలక్ష్మి అధ్యక్షతన సదస్సు జరిగింది. ధనలక్ష్మి ప్రసంగిస్తూ మహిళలు స్వీయరక్షణ చేసు కోవాలని, మహిళలపై జరుగుతున్న అకృత్యాలు, అరాచకాలను కట్టడి చేసేందుకు, రక్షణ కోసం ప్రభుత్వాలు చిత్తశుద్ధితో కృషి చేయాలని డిమాండ్ చేశారు. ఐద్వా జిల్లా కార్యదర్శి శ్రీదేవి పాణిగ్రహి ప్రసంగిస్తూ ఎంతోమంది మహిళలు స్ఫూర్తి దాయకంగా వున్నారని వారిని ఆదర్శంగా తీసుకొని మహిళలు అభివృద్ధికావాలని కోరారు. మహిళా సాధికారత సాధించాలని కోరారు. యుటియఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె.రామలక్ష్మి ప్రసంగిస్తూ సమాజంలో మహిళలు గౌరవప్రదం, ఆత్మ గౌరవంగా వుండే విధంగా మహిళా ఉద్యమం కొనసాగాలని పిలుపునిచ్చారు.

ఎన్జీఓ జిల్లా అధ్యక్షులు జిల్లా జెఏసి చైర్మన్ హనుమంతు సాయిరాం ప్రసంగిస్తూ ఉద్యమాలలో మహిళలు స్ఫూర్తిదాయకంగా పాల్గొంటు న్నారని ప్రశంసించారు. యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి గొంటి గిరిధర్ ప్రసంగిస్తూ మహిళా ఉద్యమానికి యుటియఫ్ సంపూర్ణ సహకారం అందిస్తుందని హామీ ఇచ్చారు. యుటియఫ్ జిల్లా కార్యదర్శి బి.విజయ కుమారి సమాజంలో వున్న మహిళల సమస్యలమీద చైతన్యం కలిగించి సమస్యల పరిష్కారానికి కలిసికట్టుగా కృషి చేద్దామని పిలుపునిచ్చారు.

కార్యక్రమంలో యుటియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి చౌదరి రవీంద్ర, జిల్లా కోశాధికారి పి.అప్పారావు, యుటియఫ్ నాయకులు బి.భారతి, పి.రమణికుమారి, జి.రాధాకుమారి, కె.ఇందిరమ్మ, ఎన్.సుశీల, ఎం. పార్వతమ్మ, వివిధ కార్మిక ప్రజాసంఘాల నాయకులు ఎస్.సురమ్మ, పి.అరుణ, జానకి, కె.అన్నపూర్ణ, దాలమ్మ, కాతెమ్మ, గౌరి, జానకి, టి.తిరుపతిరావు, పి.కూర్మారావు తదితరులు పాల్గొన్నారు.

**రాజాం :**

యుటియఫ్ రాజాం మండల శాఖ ఆధ్వర్యంలో డోలపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు అరసాడ రవి అధ్యక్షతన సదస్సు జరిగింది. మహిళలు అన్ని రంగాలలో అవకాశాల ను అందిపుచ్చుకొని ఉన్నత శిఖరాలను అదిరోహించాలని అన్నారు. యుటియఫ్ జిల్లా అధ్యక్షులు ఆర్.మోహన రావు మాట్లాడుతూ మహిళా సాధికారితతో సమాజ అభివృద్ధికి సాధ్యమని, సమానపనికి సమాన గౌరవము, వేతనము అందాలని కోరారు. కార్యక్రమంలో టి.బలరాం, హెచ్ఎం జి.సిగడాం, యుటియఫ్ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు పక్కివాసు, మారెళ్ల కృష్ణమూర్తి, సీనియర్ నాయకులు జె.నీలయ్య, వాసుదేవరావు, శ్రీనివాసరావు, ఇన్‌చార్జి హెచ్ఎం కృష్ణారావు, జగదీష్ మురళీ తదితర పాఠశాలల ఉపా ధ్యాయులు పాల్గొన్నారు.

## విజయనగరం జిల్లా

మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఐద్వా, శ్రామిక మహిళ, యుటియఫ్ ఆధ్వర్యంలో సదస్సులు జరిగాయి.

**ఎల్.కోట్ :**

మండల సహాధ్యక్షురాలు జి.భారతి అధ్యక్షతన సభ జరిగింది. రాష్ట్ర సహాధ్యక్షులు కె. విజయగౌరి పాల్గొని విద్యలో, సాధికారతలో సమాన భాగస్వామ్యానికై ఉద్యమిద్దామని పిలుపునిచ్చారు. జిల్లా కార్యదర్శి జెఏవిఆర్ ఈశ్వర రావు, రవికుమార్, జగదీష్, సన్యాసి నాయుడు, బాపన్న, నాగలక్ష్మి, దేవుడమ్మలతోపాటు మండల జిల్లా పరిషత్, కెజిబివి, మోడల్ పాఠశాలల యాజమాన్యాల మహిళా టీచర్లు పాల్గొన్నారు.

**విజయనగరం :**

విజయనగరం జిల్లా కేంద్రంలో ఎల్‌బిజి భవనంలో జరిగిన సదస్సులో జి.నిర్మల, బి.సుధారాణిలు పాల్గొని ప్రసంగించారు.

**రామభద్రపురం :**

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భానుమతి అధ్యక్షతన జరిగిన సదస్సులో యుటియఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు కె.విజయగౌరి, ఐద్వా రాష్ట్ర నాయకులు వి.ఇందిర, శ్రామిక మహిళా నాయకులు మేరీ, పాఠశాల ప్రధానో పాధ్యాయులు ఎం.శంకరరావు, నూకరత్నంలు పాల్గొని ప్రసంగించారు. యుటియఫ్ నాయకులు వి.ప్రసన్న, జి.శ్రీనివాస్, సురేష్, ఈశ్వరరావు, సర్వలక్ష్మి, ఉమ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

**పార్వతీపురం :**

పార్వతీపురంలో హిందీ కళాశాలలో యుటియఫ్ నాయకులు భరతలక్ష్మి అధ్యక్షతన సదస్సు జరిగింది. సదస్సులో వక్తలుగా ప్రముఖ కవి గంటేడ గౌరునాయుడు, యుటియఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు కె.విజయగౌరి, ఐద్వా జిల్లా అధ్యక్షులు ఆర్.శ్రీదేవి, శ్రామిక మహిళా నాయకులు బి.లక్ష్మిలు మాట్లాడారు.

**సాలూరు :**

సాలూరులో పెదకోమటి పేట మున్సిపల్ హైస్కూలులో మహిళా టీచర్ల సదస్సు నిర్వహించారు. యు.సంధ్యారాణి అధ్యక్షతన జరిగిన సదస్సులో ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు బి.విజయ్ కుమార్. కె.లీల, కుమారి, రాధిక, ఆర్.పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

**తెర్లాం :**

తెర్లాం మండల కేంద్రంలో ఎంఆర్‌సి భవనంలో ఎం.స్వాతి అధ్యక్షతన జరిగిన సదస్సులో ఐద్వా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వి.ఇందిర, యుటియఫ్ నాయకులు సంగీత, ఉమామహేశ్వరి, స్వాతి, మహిళా సాధికారత, వినిమయ సంస్కృతి, లింగవివక్షత అంశాలపై ప్రసంగిం చారు. ఈ కార్యక్రమంలో ఎండిఓ బి.ఉషారాణి, ఎంఆర్ఓ రాజకుమారి, మండల శాఖ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఎం.సింహాచలం నాయుడు, ఎన్.అజయ్‌కుమార్, శివాజీ తదితరులు పాల్గొన్నారు.

**మక్కువ :**

మక్కువ మండల కేంద్రంలో కెజిబివి పాఠశాలలో ప్రత్యేక అధికారిణి కె.మంగ అధ్యక్షతన సదస్సు జరిగింది. యుటియఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు కె.విజయగౌరి, జిల్లా కార్యదర్శి పి.మధు, మంగతాయారు, శుభలక్ష్మి పాల్గొన్నారు.

**బొబ్బిలి :**

పట్టణ కేంద్రంలో వేణుగోపాల కల్యాణ మండపంలో సదస్సు జరిగింది. వి.ఇందిర మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధి భద్రత లేకుండా హక్కులను హరిస్తున్న పాలకుల విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. యుటియఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు కె.విజయగౌరి, రామ లక్ష్మి, రమణమ్మ, ఇ.దేవి, లక్ష్మీకాంతం, ఎస్ఎఫ్ఐ సురేష్‌లు పాల్గొన్నారు.

**డెంకాడ, భోగాపురం, పూసపాటిరేగ :**

డెంకాడలో మండల సహాధ్యక్షులు జైనాబీ అధ్యక్షతన సదస్సు జరిగింది. జిల్లా సహాధ్యక్షులు జి.నిర్మల పాల్గొని మహిళా సాధికారిత, విద్య, ప్రభుత్వ విధానాలపై మాట్లాడారు. భోగాపురంలో నిర్మల ఆధ్వర్యంలో సదస్సు జరిపారు. పూసపాటిరేగలో మానవహారం నిర్వహించారు.

**విశాఖపట్నం జిల్లా**

మార్చి 8న విశాఖ నగరంలో నాలుగు ఉన్నత పాఠశాలల్లో సదస్సులు జరిగాయి. జెడ్పీ ఉన్నత పాఠశాల, తోటగరవులో జరిగిన కార్యక్రమానికి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు ఎస్.పద్మ నాయకత్వం వహించారు. ఉపాధ్యాయులకు ఆటల పోటీలు, విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ప్రధానోపాధ్యాయులు డానియల్ కుమార్ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. ఐద్వా రాష్ట్ర అధ్యక్షురాలు ప్రభావతి, వరల్డ్ విజన్ పతినిధి ఫ్రాన్సిస్, యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వై.ఎ.ఆర్.కె.ప్రసాద్, జి.ఉష ముఖ్యవక్తలుగా పాల్గొన్నారు.

క్వీన్‌మేరీ బాలికోన్నత పాఠశాలలో జిల్లా కార్యదర్శి టి.అప్పారావు, మహిళా విభాగం నాయకురాలు ఎ.విజయ కుమారి ఆధ్వర్యంలో జరిగింది. జిల్లా ఉపవిద్యాశాఖాధికారిణి నాగమణిగారు, ఐద్వా నగర కమిటీ నాయకురాలు మాధవి, జివిఎంసి కమిటీ కోశాధికారిణి ఎస్.శోభ పాల్గొన్నారు. జివిఎంసి నాయకురాలు ఎస్.శాంతి ఆధ్వర్యం లో కెఎన్ఎం బాలికోన్నత పాఠశాలలో మాజీ హెచ్.ఎం.అన్నమ్మ, ప్రధానోపాధ్యా యురాలు విజయకుమారి ముఖ్యవక్తలుగా పాల్గొన్నారు. గోపాలపట్నం బాలికోన్నత పాఠశాలలో యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి, ఐద్వా నాయకురాలు రమణి అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో పాల్గొని ఉపాధ్యాయుల నుద్దేశించి మాట్లాడారు. ఆనందపురం, బుచ్చయ్య పేట మండల కమిటీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమాలు ఆయా మండలాలలో జరిగాయి. ఈ కార్యక్రమాలలో జివిఎంసి నాయకులు రాంబాబు, జగన్ తదితర నాయకులు సహకారం అందించారు.

**తూర్పుగోదావరి జిల్లా**

**రాజోలు :**

మార్చి 8న రాజోలు స్థానిక ఉన్నత పాఠశాల ఆవరణలో యుటియఫ్ ఆధ్వర్యంలో మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న మహిళా ఉపాధ్యాయులకు ఆటలు పాటలు పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను రాజోలు సర్పంచ్ మటకృష్ణకుమారి, ఏడుకొండలు ప్రారంభించారు. షార్ట్‌పుట్, మ్యూజికల్‌చైర్, చెస్, వ్యాసరచన, వకృత్వం వంటి పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో రోహిణి, యుటియఫ్ నాయకులు ఎస్.పుల్లయ్య, యు.శ్రీనివాస్, రాంకుమార్, సిహెచ్.దుర్గాప్రసాద్, కె.శకుంతల, అడబాల కాశీ తదితరులు పాల్గొన్నారు.

**పశ్చిమగోదావరి జిల్లా**

**తాడేపల్లి గూడెం :**

మహిళా దినోత్సవం సదస్సు పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లి గూడెం మండల పరిషత్ కార్యాలయమనందు మార్చి 8న హరిప్రియ అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్షులు ఐ.వెంక టేశ్వరరావు, ఎంఇఓ, ఎండిఓ, రాష్ట్ర కార్యదర్శి ఎస్.జయప్రభ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తణుకు మండల ఉపా ధ్యాయునులకు వివిధ అంశములపై నిర్వహించిన ఆటల పోటీలులో గెలుపొందిన ఉపాధ్యాయినులకు రాష్ట్ర అధ్యక్షులు ఐ.వెంకటేశ్వరరావుచే బహుమతి ప్రధానోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్ టిజె జయకుమార్, ఎస్.పాపలింగేశ్వరరావు, బందా శ్రీనివాస్‌రావు, ఆమల జోత్స్నకుమార్ పాల్గొన్నారు. కె.వరలక్ష్మి, కె.మాధవి, ఎస్. ఆదిలక్ష్మి, బి.ఉమామహేశ్వరరావు, ఎం.భీమేశ్వరి, వి.పెర్సి, బాల సరస్వతిలు తదితరులు పాల్గొన్నారు.

**కృష్ణా జిల్లా**

**విజయవాడ :**

విజయవాడ యుటియఫ్ రాష్ట్ర కార్యాలయంలో మార్చి 8న మహిళా దినోత్సవ సభ రాష్ట్ర కార్యవర్గసభ్యులు పి.లీల అధ్యతన జరిగింది. మహిళా కన్వీనర్ సాయిరున్నీసాబేగం, రాష్ట్ర కౌన్సిలర్ డి.అపర్ణ, జిల్లా కార్యదర్శి శాంతి, జెవివి కన్వీనర్ జి.సుమలత, సిఐటియు శ్రీదేవి పాల్గొన్నారు. లీల మాట్లాడుతూ మహిళా దినోత్సవాలు జరిగినా పార్లమెంట్‌లో 33% రిజర్వేషన్ సాధించుకున్న రోజు అసలైన మహిళా సాధికారత అన్నారు. రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.బాబురెడ్డి, కోశాధికారి కె.సంజీవరెడ్డి, జిల్లా అధ్యక్షులు ఎన్‌పి మనోహర్‌కుమార్, ప్రధానకార్యదర్శి కెఏ ఉమామహేశ్వర రావు, జిల్లా కోశాధికారి ఏ.కృష్ణ సుందరరావు తదితరులు పాల్గొన్నారు. అనంతరం సిఐటియు, ఐద్వా, జెవివి, యుటియఫ్ ఆధ్వర్యంలో ర్యాలీ విజయవాడ నగరంలో నిర్వహించబడింది.

**పెనమలూరు :**

పెనమలూరు మండలంలో ఆటలపోటీలు నిర్వహించి బహుమతి ప్రధానం చేయడమైనది. "మహిళా సాధికారత"ను గురించి ప్రసంగించిన వారికి మెమోంటోలు ఇవ్వడమైనది. ఈ కార్యక్రమానికి మండల అధ్యక్షురాలు బొర్రా కనకదుర్గ హాజరై, యుటియఫ్ సంఘంలో ఇలాంటి కార్యక్రమాలు, మహిళలను ఉత్సహపరిచే, ప్రోత్సహించేవిగా ఉన్నాయన్నారు. ఐద్వా జిల్లా కన్వీనర్ విజయ, సిఐటియు అధ్యక్షులు రఘునీ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి.లీల, ఉపాధ్యాయినులు పాల్గొన్నారు.

**గుంటూరు జిల్లా**

మార్చి 6న గుంటూరు జిల్లా యుటియఫ్ కార్యాలయంలో ఐద్వా, యుటియఫ్, ప్రజానాట్యమండలి, సిఐటియు సంయుక్తంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించాయి. సభకు శ్రామిక నాయకురాలు డి.శివకుమారి అధ్యక్షత వహించారు. సిఐటియు రాష్ట్ర అధ్యక్షురాలు పుణ్యవతి మాట్లాడుతూ సమానత్వం, కనీస వేతనాలు వంటి ఉన్నత లక్ష్యాలతో ఉద్భవించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం చరిత్రగతినే మార్చిందన్నారు.

ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎంజె నిర్మల మాట్లాడుతూ చిన్ననాటి నుండే పిల్లలకు సమానత్వ భావాలు అలవర్చాలన్నారు. మహిళలకు నిర్ణయాలు తీసుకునేలా ప్రోత్సహించాలన్నారు. సభలో యుటియఫ్ రాష్ట్ర నాయకురాలు సిహెచ్.పద్మావతి, మోటూరు ఉదయం ట్రస్ట్ లీగల్ సెల్ కన్వీనర్ కె.పద్మ, ఐద్వా నగర కార్యదర్శి ఎల్.అరుణ, శ్రామిక మహిళా నగర నాయకురాలు షేక్ షకీల, కాపు శ్రీనివాస్, పివి రమణ, నాగమల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

**అచ్చంపేట :**

మార్చి 5న అచ్చంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో

అంతర్జాతీయ మహిళా దినోత్సవం మండలశాఖ అధ్యక్షులు ఎం. శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగింది. జిల్లా కార్యదర్శి ఏఎన్ కుసుమకుమారి పాల్గొని స్త్రీల హక్కులు, బాధ్యతలను వివరిస్తూ ఉద్యమాలలో, ధర్నా కార్యక్రమా ల్లో మహిళల హాజరు పెంచుకోవాలని సూచించారు. కుమారి సింహాచలంను, కె.లక్ష్మి, సౌజన్య, ఎంపిపి ఆర్. పిచ్చమ్మ, రజని, బేబి ప్రసన్న, ఉషారాణిలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి అహ్మద్, కోశాధికారి ఖాజవలి, సహాధ్యక్షులు డి.ధనలక్ష్మి, పద్మలత, సౌజన్య, మేరి సునీత, కె.హనుమంతరావు, జె.శ్రీనివాసరావు, పి.శౌరి రెడ్డిలు పర్యవేక్షించారు. అంగన్వాడీ, హెల్త్ కార్యకర్తలు, ఉపాధ్యాయినీలు పాల్గొన్నారు.

**మంగళగిరి :**

యుటియఫ్ మంగళగిరి శాఖ ఆధ్వర్యంలో మార్చి 8న మంగళ గిరి పెన్షనర్స్ హోమ్‌నందు మండల శాఖ అధ్యక్షులు పి.రోస్‌రాణి అధ్యక్షతన సదస్సు జరిగింది. ఎంపిడిఓ జి.పద్మ ప్రసంగిస్తూ మహిళలు స్వయం నిర్ణ యాధికారం కల్గిఉండాలని అన్నారు. ఐద్వా జిల్లా ఉపాధ్యక్షులు కె.పద్మ మహిళలకు సంబంధించిన చట్టాలపట్ల అవగాహన కల్పిస్తూ, ప్రస్తుత మహిళల స్థితిగతులను వివరించారు. ఎంఇఓ జార్జి, యుటియఫ్ జిల్లా సహాధ్యక్షురాలు బి.ఆదిలక్ష్మి, జిల్లా కార్యదర్శి కె.నాగకుసుమ కుమారి, బి.నిర్మల కుమారి, డి.మాల కొండయ్య, యు.రాజ శేఖర్, ఎ.వెంకటేశ్వరరావు, ఏ.నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రకాశం జిల్లా

**కొరిశపాడు :**

యుటియఫ్ కొరిశపాడు మండలశాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమం జెడ్‌పిహెచ్ఎస్, మేదరమెట్లనందు హెచ్ఎం ఆర్.ఝాన్సీలక్ష్మీభాయి అధ్యక్షతన జరిగింది. కార్యక్రమంలో అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కె.విజయచందర్, ఎంపిపి రావి ప్రభావతి, ఎంపిడిఓ బివి సాయికుమారి, సర్పంచి పి.నాగలక్ష్మి, జెడ్‌పిటిసి జి.రావమ్మ, అద్దంకి మున్సిపల్ ఛైర్మన్ పి.దయామణి, ఏపిపి చంద్రకుమారి, ఎంఆర్ఓ, యుటియఫ్ జిల్లా నాయకురాలు కె. ఝాన్సీలక్ష్మీభాయి, సిహెచ్ కృష్ణకుమారి, కె.రత్నకుమారి తదితరులు పాల్గొన్నారు.

## చిత్తూరు జిల్లా

**పలమనేరు :**

ప్రస్తుత సమాజంలో మహిళలు అన్ని రంగాలలో రాణించాలని, అప్పుడే సమాజంలోని రుగ్మతలు, అసమానతలు తొలగించబడి, సమ సమాజం నిర్మించబడుతుందని రత్నా బయోటెక్ ఛైర్మన్ రత్నారెడ్డి మహిళలకు పిలుపునిచ్చారు. స్థానిక మున్సిపల్ కౌన్సిల్ సమావేశపు మందిరంలో యుటియఫ్, సిఐటియు, జెవివి, ఐద్వా సంఘాల ఆధ్వర్యంలో ప్రధానోపాధ్యాయులు కె.పద్మావతి అధ్యక్షతన అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరిగింది.

రాష్ట్ర కార్యదర్శి ఎన్.సోమచంద్రా రెడ్డి మాట్లాడుతూ సమాజంలో స్త్రీ, పురుష నిష్పత్తి రోజురోజుకూ తగ్గిపోతోందని అన్నారు. జెవివి నాయకులు యుంగధర్, ఎంఇఓలు సాయిలీల, శాంతకుమారి, పలమనేరు ప్రభుత్వ వైద్యశాల అధికారిణి శారదమ్మ, ప్రధానోపాధ్యాయులు సుజాత, నసీంతాజ్, హేమావతి, శ్రామిక మహిళ అధ్యక్షురాలు భువనేశ్వరి, మున్సిపల్ కార్యాలయ నిర్వహణాధికారి రాధ, సిఐటియు డివిజన్ కన్వీనర్ ఓబుల్‌రాజు, యుటియఫ్ జిల్లా డివిజన్ నాయకులు సిపి ప్రకాష్, గురుమూర్తిశెట్టి, పాపయ్య, నాగభూషణం, విజయ్ కుమార్, నటరాజ తదితరులు పాల్గొన్నారు.

**సూళ్ళూరుపేట :**

యుటియఫ్ ఆధ్వర్యంలో సూళ్ళూరుపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమం ప్రాంతీయ మహిళా కన్వీనర్ కె.అరుణకుమారి అధ్యక్షతన జరిగింది. సమావేశానికి యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి సి.చంద్ర శేఖర్, యుటియఫ్ జిల్లా అసోసియేట్ అధ్యక్షులు జిజె రాజశేఖర్ హాజరై మహిళల హక్కులు వాటిని సాధించుకోవడానికి అనుసరించాల్సిన విధానాల గురించి తెలియజేసిరి. సూళ్ళూరుపేట కెనరాబ్యాంకు మేనేజర్ సూర్యలత, పేర్నాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సివిల్ అసిస్టెంట్ సర్జన్ డా॥ ఎం.పద్మావతి, సిఐటియు నాయకురాలు చిత్ర, తడ మండల యుటియఫ్ మహిళా కార్యదర్శి భువనేశ్వరి, యుటియఫ్ సూళ్ళూరు పేట అధ్యక్షులు కె.ప్రభాకర్, ప్రధానకార్యదర్శి బి.చంద్రశేఖర్, కోశాధికారి సుజ్ఞాన్, కార్యదర్శి జి.రవి, తడ మండడల అధ్యక్షులు బాబు, ప్రధానకార్యదర్శి కె.సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## కర్నూలు జిల్లా

**ఆదోని :**

యుటియఫ్ ఆదోని మండలశాఖ ఆధ్వర్యంలో ఆదోనినందు మహిళా దినోత్సవం వాణికుమారి అధ్యక్షతన జరిగింది. జిల్లా ఉపాధ్యక్షురాలు నాగమణి ప్రసంగించారు. స్త్రీ విద్యా వంతురాలు అయినప్పుడే అక్షరాస్యత శాతం వృద్ధి చెందుతుందన్నారు. స్త్రీలకు రక్షణ కల్పించడంలో ప్రభుత్వాలు విఫలమవుతున్నాయన్నారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

**ఎమ్మిగనూరు :**

మహిళల సాధికారత లక్ష్యంతో ముందడుగు వేయాలని యుటియఫ్ జిల్లా సహోపాధ్యక్షురాలు నాగమణి తెలిపారు. వీవర్స్‌కాలనీలో మార్చి 7న మహిళా దినోత్సవ సభ యుటియఫ్ జిల్లా అధ్యక్షులు డి.రామశేషయ్య పాల్గొన్నారు. మహిళలకు రాజకీయంలో రిజర్వేషన్లు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో యుటియఫ్ జిల్లా కార్యదర్శి ఎల్లప్ప, ఐసిడిఎస్ పర్యవేక్షకురాలు నాగమణెమ్మ, తులసి, పావని, సుమలత, పరిమళ పాల్గొన్నారు.

## అనంతపురం జిల్లా :

అనంతపురం జిల్లాశాఖ ఆధ్వర్యంలో స్థానిక ఉపాధ్యాయ భవనంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవము జరిగింది. యుటియఫ్ సహాధ్యక్షులు జి.ఉషారాణి అధ్యక్షత వహించారు. రాష్ట్ర కౌన్సిలర్ ఎన్.సరళ మాట్లాడుతూ సమాన విద్యలోనూ అసమానతలు వున్నాయని, జిల్లా కార్యదర్శి రూత్ మాట్లాడుతూ మహిళలు సాధికారిత సాధించడానికి అనేక ఆటంకాలు సమాజంలో ఎదురవుతాయని వాటన్నింటిని మనము అధిగమించాలని అన్నారు. జిల్లా గౌరవాధ్యక్షులు సికె నాగేంద్ర బాబు మాట్లాడుతూ అణిచివేయడే వారికి సపోర్టుగా, మహిళల హక్కుల కోసం పోరాటాలకు మద్ధతుగాను, అన్ని రంగాలలో మహిళాభివృద్ధికి యుటియఫ్ తోడ్పాటునందిస్తుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో యుటియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి కె.నాగేంద్ర, సహాధ్యక్షులు రమణయ్య, కోశాధికారి రామకృష్ణ, సాయినాథ్‌బాబు, అనిల్, సుబ్బారాయుడు, జాన్, కె.శ్రీదేవి, నందినిదేవి, క్రిష్ణవేణి, షరీఫాభీ, రూప, రాఘవేంద్రయ్య, హనుమా, సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

పి.బాబురెడ్డి,యుటియఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి

# విలీనం పేరుతో పాఠశాలల మూసివేత

గత విద్యా సంవత్సరంలో ఆదర్శ ప్రాథమిక పాఠశాలలు ఏర్పాటు చేస్తూ ప్రాథమిక పాఠశాలల రేషనలైజేషన్ పూర్తిచేశారు. ఫలితంగా 3886 ఆదర్శ ప్రాథమిక పాఠశాలల ఏర్పాటు చేయగా 1486 ప్రాథమిక పాఠశాలలు మూతపడ్డాయి. 2016-17 విద్యా సంవత్సరంలో రేషనలైజేషన్ యుపి మరియు ఉన్నత పాఠశాలల్లో చేపట్టుటకు చర్యలు ప్రారంభించారు.

ఏప్రిల్ 4వ తేదీన పాఠశాల విద్యా కమీషనర్ కె.సంధ్యారాణిగారి ఆధ్వర్యంలో రేషనలైజేషన్ కమిటీ మరియు సక్సెస్ పాఠశాలల అభివృద్ధి కమిటీలు సమావేశం విజయవాడలో జరిగింది. రేషనలైజేషన్ కమిటీ చైర్మన్ ఎంఆర్ ప్రసన్నకుమార్, సక్సెస్ పాఠశాలల అభివృద్ధి కమిటీ చైర్మన్ సి.పుల్లయ్య నూతన ప్రతిపాదనలు చర్చకు పెట్టారు. ఈ సమావేశంలో యుటియఫ్ నుండి రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.బాబురెడ్డి, ఎస్‌టియు, ఏపిటిఎఫ్(257), ఏపిటిఎఫ్ (1938), హెచ్ఎంఏ, పిఆర్‌టియు, ఆపస్ సంఘాలు, ఎమ్మెల్సీలు గాదె శ్రీనివాసులునాయుడు, ఎఎస్ రామకృష్ణ పాల్గొన్నారు.

## ప్రభుత్వ ప్రతిపాదనలు

**ప్రాథమిక పాఠశాలలు :**

- 19మందిలోపు విద్యార్థులున్న (5639) పాఠశాలల్లో ఒక టీచరును మాత్రమే కొనసాగిస్తారు.
- ఈ సంవత్సరం నుండి 100మందిపైన విద్యార్థులున్న ప్రాథమిక పాఠశాలలు ఆదర్శ ప్రాథమిక పాఠశాలలుగా ఏర్పాటు చేస్తారు.
- 30-60మధ్య విద్యార్థులుండి 1 కి.మీ.లోపు ఉన్న ప్రాథమిక పాఠశాలలను విలీనం చేసి క్రొత్తగా ఆదర్శ ప్రాథమిక పాఠశాలలు ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు.

**యుటియఫ్ అభిప్రాయం :** ప్రతి ప్రాథమిక పాఠశాలలో కనీసం ఇద్దరు టీచర్లు ఉండాలి.

- 80మందిపైన విద్యార్థులున్న ప్రాథమిక పాఠశాలలు ఆదర్శ ప్రాథమిక పాఠశాలలుగా ప్రకటించాలి. అవి భవిష్యత్‌లో మరింత అభివృద్ధి అయ్యే అవకాశం ఉంటుంది.
- 30-60 విద్యార్థుల ప్రాథమిక పాఠశాలల విలీనం విరమించుకోవాలి.

**ప్రాథమికోన్నత పాఠశాలలు :**

- యుపి పాఠశాలలు రద్దుచేసి టూ టైర్ సిస్టమ్ ఏర్పాటు చేయాలనేది ప్రభుత్వ ప్రతిపాదన. ఇకపై ప్రాథమిక మరియు ఉన్నత పాఠశాలలు మాత్రమే కొనసాగుతాయి.
- 6,7,8 తరగతులలో 75పైన, 6,7 తరగతుల్లో 60పైన విద్యార్థులున్న పాఠశాలలు హైస్కూలుగా అప్‌గ్రేడ్ చేస్తామని, అంతకంటే తక్కువగా ఉన్న పాఠశాలలు డౌన్‌గ్రేడ్‌చేసి ప్రాథమిక పాఠశాలలుగా కొనసాగింపు.
- ఈ సందర్భంలో 3 కి.మీ.లోపు హైస్కూల్ ఉంటే యుపి స్కూల్‌ను హైస్కూల్‌లో విలీనం చేయాలని ప్రతిపాదించారు.

**యుటియఫ్ అభిప్రాయం :**

ఆర్‌టిఇ చట్టం ప్రకారం 3 కి.మీ. పరిధిలో యుపి పాఠశాల ఉండాలి. ఇవి రద్దుచేస్తే ఎక్కువమంది బాలికలు, ఎస్‌టి విద్యార్థులు, డిసెబిలిటీ చిల్డ్రన్ డ్రాప్‌అవుట్ అవుతారు. ప్రభుత్వం యుపి పాఠశాలలు రద్దుచేసే విషయం పునరాలోచించాలి.

ప్రతి యుపి స్కూల్‌లో 6గురు స్కూల్ అసిస్టెంట్ టీచర్లను ఇచ్చి బలోపేతం చేయాలి.

**ఉన్నత పాఠశాలలు :**

రాష్ట్రంలో 4998 హైస్కూల్సు ఉండగా 3351 సక్సెస్ పాఠశాలలుగా ఉన్నాయి.

- 75మందిలోపు విద్యార్థులున్న (144) పాఠశాలలు మూసివేయాలి.
- ప్రతి ఉన్నత పాఠశాలల్లో 240మంది విద్యార్థుల వరకు 7+1 (పిఇటి) + 1 (హెచ్ఎం) కేటాయింపు. తెలుగు, ఇంగ్లీషు మీడియం సెక్షన్లకు వేరువేరు స్టాఫ్ (9+7) కేటాయింపు.
- ఆపై ప్రతి 40మందికి ఒక పోస్టు కేటాయింపు.
- 50మంది విద్యార్థులు ఇంగ్లీషు మీడియంలో ఉన్నచోట ఇంగ్లీషు మీడియం మూత వేయడం.
- 500మంది ఇంగ్లీషు మీడియం విద్యార్థులు ఉన్నచోట ప్రత్యేకంగా ఇంగ్లీషు మీడియం పాఠశాలల ఏర్పాటు.
- పక్కపక్కనే రెండు ఉన్నత పాఠశాలలు ఉన్నచోట ఒకటి తెలుగు మీడియం, ఒకటి ఇంగ్లీషు మీడియం పాఠశాలలుగా ఏర్పాటు.

**యుటియఫ్ అభిప్రాయం :** అన్ని ఉన్నత పాఠశాలల్లో రెండు మీడియంలు ఉండాలి. ప్రత్యేకంగా టీచర్లను కేటాయించాలి.

టీచర్ పోస్టుల కేటాయింపు 75-240 వరకు 7+1+1 అనేదిగా కాకుండా సెక్షన్‌లవారీగా లెక్కించి టీచర్ పోస్టులు కేటాయించాలి. (దీనిపై ప్రతిపాదనలు కోరారు).

సమావేశంలో వచ్చిన అభిప్రాయాలతో కలిపి డ్రాఫ్ట్ తయారుచేసి ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపుతామని అధికారులు ప్రకటించారు.

## జనం కోసం

జనం కోసం జన్మించు
జనం కోసం జీవించు
జనంకోసం చదువు
జనంతో చదువు
జనాన్ని చదువు
జనంకోసం మాట్లాడు
జనం తరపున మాట్లాడు
ధనం అశాశ్వితం
జనం శాశ్వతం
జనం కోసం సంపాదించు
జనం కోసం ఖర్చుపెట్టు
అలా జీవించిన నాడు
నువ్వు మరణించినా
జనం గుండెల్లో
ఉదయిస్తావు 'అరుణతార'గా

- కె.జనార్ధనస్వామి, పి.గన్నవరం, తూ॥గో॥ జిల్లా

# ప్రశ్నోత్తరాలు



*నిర్వహణ :* **టిఎస్ఎల్ఎన్ మల్లేశ్వరరావు,**
ఐక్య ఉపాధ్యాయ సంపాదకవర్గ సభ్యులు
**mail : ikyopadhyaya1975@gmail.com**

ప్రశ్న : **నా మూలవేతనం రూ.43680/-. నా వయస్సు 45 సం॥లు. నేను ఏపిజిఎల్ఐ ప్రీమియంగా రూ.1400/- లు మార్చి నెల నుండి మినహాయింపు చేస్తున్నాను. నేను వైద్య ధృవపత్రం సమర్పించాలా?**

**- ఎస్.కె.జిలాని, కడప జిల్లా**

**జవాబు :** అవసరం లేదు. జిఓ నం.26; తేది.22.02.1995 ప్రకారం చెల్లించవలసిన ప్రీమియంకన్నా అదనంగా చెల్లించుటకు ప్రతిపాదనలు సమర్పించే వారు గుడ్ హెల్త్ సర్టిఫికెట్ సమర్పించవలసి వుంటుంది. మీ మూలవేతనం ప్రకారం చెల్లించవలసిన ప్రీమియం రూ.1400/-లు కాబట్టి మీరు ఎటువంటి వైద్య ధృవ పత్రం సమర్పించనవసరం లేదు.

ప్రశ్న : **నేను 01.08.2015 నుండి రెండు నెలలు ఎఫ్ఏసి ప్రధానోపాధ్యాయునిగా పనిచేసి అలవెన్స్ తీసుకొని యున్నాను. ఇప్పుడు పెరిగిన డిఏ తేడాను క్లెయిమ్ చేయవచ్చా?**

**- బి.కిషోర్, శ్రీకాకుళం**

**జవాబు :** చేయవచ్చును. 01.01.2015 తదుపరి పనిచేసిన ఎఫ్ఏసి కాలానికి, సరెండరు లీవు కాలానికి కరువు భత్యం తేడా క్లెయిమ్ చేయవచ్చును.

ప్రశ్న : **ప్రాన్‌కార్డ్ పోయినది. నేను డూప్లికేట్ ప్రాన్‌కార్డ్ పొందే విధానం తెలియజేయండి.**

**- పార్థసారధి, ఒంగోలు**

**జవాబు :** ప్రాన్‌కార్డ్ పోయినచో www.npscra.nsdl.co.in వెబ్‌సైట్‌లో లాగిన్ అయి, ఇ-ప్రాన్ ద్వారా ప్రాన్‌కార్డ్ పొందచ్చు.

ప్రశ్న : **ఎంప్లాయీస్ వెల్ఫేర్ ఫండ్‌గా గెజిటెడ్ ఉద్యోగులు ఎంత చెల్లించాలి?**

**- వై.సుధాకర్, గుంటూరు**

**జవాబు :** అన్ని కేడర్‌ల ఉద్యోగులు ఉద్యోగ సంక్షేమ నిధి క్రింద రూ.20/-లు మార్చి నెల జీతపు బిల్లుతో మిన హాయింపు చేయాలి.

ప్రశ్న : **ఒక ఉపాధ్యాయులు సస్పెండ్ అయినారు. వారికి క్యుములేటివ్ ఎఫెక్ట్ లేకుండా ఇంక్రిమెంట్ నిలుపుదల చేస్తూ ఉత్తర్వులు యిచ్చారు. ఆ ఉపాధ్యాయుడికి 12 సం॥ల స్కేలు మంజూరు చేయాలంటే ఆ కాలాన్ని కూడ లెక్కలోకి తీసుకోవచ్చా?**

**-పి.మాణిక్యం, పశ్చిమగోడదావరి**

**జవాబు :** తీసుకోచ్చు. క్యుములేటివ్ ఎఫెక్ట్ లేకుండా ఇంక్రి మెంట్ నిలుపుదల చేసిన కాలాన్ని కూడా (మెమో నం.41082; తేది.30.12.196 ప్రకారం) అప్రయత్న పదోన్నతికి పరిగణనలోకి తీసుకోవచ్చు.

ప్రశ్న : **ఏపిజిఎల్ఐ నుండి పొందిన ఋణానికి వడ్డీ చెల్లించాలా?**

**- కె.సుహాసిని, కృష్ణా జిల్లా**

**జవాబు :** అవును. ఋణము మంజూరు చేసే సమయంలోనే వడ్డీకూడా అంచనావేసి సమాన నెలసరి వాయిదా లను నిర్ధారిస్తారు.

ప్రశ్న : **మా నాన్నగారు హాస్పిటల్‌లో చికిత్స పొంది డిశార్జ్ అయిన రెండు నెలల తదుపరి మరణించినారు. మెడికల్ రీయింబర్స్‌మెంట్ కొరకు ప్రతిపాదనలు ఎప్పటిలోగా పంపుకోవాలి? బిల్లుల జిరాక్స్ కాపీలను అటెస్ట్ చేయంచాలా?**

**బి,.రామకృష్ణ, రాపర్తి, పిఠాపురం(మం)**

**జవాబు :** హాస్పిటల్ నుండి డిశార్జ్ అయిన 6 నెలలలోపు మెడికల్ రీయింబుర్స్ ప్రతిపాదనలు పంపుకోవాలి. జిరాక్స్ కాపీలను గెజిటెడ్ అధికారి ధృవీకరింప చేయాలి.

ప్రశ్న : **మా స్నేహితుడు జూన్ నెలలో పదవీ విరమణ చేయు చున్నాడు. 25 సం॥ల సర్వీసు పూర్తిచేసుకొని యున్నాడు. కొత్త పిఆర్‌సిలో వెయిటేజీ 8 సం॥లు పెంచారు కదా! అతనికి పూర్తి పెన్షన్ వస్తుందా?**

**- ఎమ్.బాలకృష్ణమూర్తి, రాజమండ్రి**

**జవాబు :** మీరు పేర్కొన్న 8 సం॥ల వెయిటేజీకి సంబంధిం చిన ఉత్తర్వులు కాని స్థానిక సంస్థల ఉపాధ్యాయుల అర్ధజీతపు సెలవుకు నగదుగా మార్చుకునే ఉత్తర్వులు కాని విడుదల కాలేదు. వేతన సవరణ సంఘం సిఫార్సులలో మాత్రమే ఉన్నవి.

ప్రశ్న : **మిలిగిన సెలవులు వున్నప్పటికీ జీత నష్టపు సెలవు పెట్టుకోవచ్చా? ఎన్ని రోజుల వరకూ పెట్టుకోవచ్చు? ఎవరు మంజూరు చేస్తారు.**

**- కె.లావణ్య, కృష్ణాజిల్లా**

**జవాబు :** పెట్టుకోవచ్చు. ఒకేసారి 5 సం॥లకు మించకుండా పెట్టుకోవాలి. వ్యక్తిగత లేదా వైద్య కారణములపై 4 నెలల వరకు ఎంఇఓ/హెచ్ఎం, 6 నెలల వరకు ఉప విద్యాశాఖాధికారి, 1 సం॥ వరకు జిల్లా విద్యా శాఖాధికారి 2 సం॥ల వరకు డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్, ఆపై కాలానికి విద్యాశాఖ కార్యదర్శికి మంజూరు అధికారిగా వుంటారు.

ప్రశ్న : **నేను 18 సం॥లు సర్వీస్ పూర్తి చేసుకొని యున్నాను. వాలంటరీ రిటైర్మెంట్ తీసుకోవచ్చా? జిఓ 45 వర్తిస్తుందా?**

**- బి.వి.రమణమూర్తి, గుంటూరు**

**జవాబు :** వాలంటరీ రిటైర్మెంట్‌కు 20 సం॥ల సర్వీస్ పూర్తిచేసి ఉండాలి. ప్రత్యేక పరిస్థితులలో యిచ్చిన ఆ జిఓ మీకు వర్తించాలంటే మీరు కూడా అనుమతి పొందవలసి వుంటుంది.

## పాఠకులకు గమనిక

ఇ-మెయిల్ **(ikyopadhyaya1975@gmail.com)** లేదా లేఖల ద్వారా ప్రశ్నలు పంపేవారు వారి పేరు, గ్రామం, జిల్లా పేరు, ఫోన్ నంబరు, ఐక్య ఉపాధ్యాయ చందానంబరు తప్పనిసరిగా వ్రాయాలి. ప్రశ్నలు సూటిగా, స్పష్టంగా ఉండాలి. జిఓ / మెమో కాపీలు కావలసిన వారు సంబంధిత జిల్లాలలో యుటియఫ్ కార్యాలయాలను లేదా బాధ్యులను సంప్రదించాలి. పత్రికా కార్యాలయం నుండి జిఓ / మెమో కాపీలు పంపుటకు వీలుకాదు.

# సదస్సులు - సమావేశాలు

## విజయనగరం జిల్లా

### రాజ్యాంగాన్ని కాపాడుకోవడం సవాలే

విజయనగరం జిల్లాలో గురజాడ అధ్యయన వేదిక ఆధ్వర్యంలో విజయనగరం, పార్వతీపురం, బొబ్బిలి, సాలూరు 4 ప్రాంతాలలో "రాజ్యాంగ విలువలు - ఎదుర్కొంటున్న సవాళ్లు" అనే అంశంపై స్టడీ సర్కిల్సు జరిగాయి. పార్వతీపురంలో ఎమ్మెల్సీ ఎంవిఎస్ శర్మ, బొబ్బిలిలో గురజాడ అధ్యయనవేదిక జిల్లా కన్వీనర్ కె.శేషగిరి, సాలూరులో యుటియఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు కె. విజయగౌరి ఈ అంశంపై మాట్లాడారు. రాజ్యాంగం భారత దేశంలో పౌరులకు అన్నిరకాల స్వేచ్ఛనిచ్చిందని, భావప్రకటన స్వేచ్ఛ, మతస్వేచ్ఛ హక్కుల ను పరిరక్షించుకునే హక్కులు కల్పించిందన్నారు. బహుళజాతి సంస్థలపై ఆధారపడటం, విదేశీ పెట్టుబడిదారులకు దాసోహం అవుతుందని, ఇటువంటి ప్రమాదాలను, రాజ్యాంగానికి వస్తున్న ముప్పును ఎదుర్కోవడానికి ఇటువంటి అధ్యయన వేదికలు ఎంతైనా అవసరమని వక్తలు అన్నారు.

## తూర్పుగోదావరి జిల్లా

**జగ్గం పేట :**

యుటియఫ్, జెవివి సంయుక్తంగా విద్యావికాస వేదికగా ఏర్పడి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయుటకు 'మన బడి'పేరుతో మండలాలలోని పాఠశాలల్లో నమోదు పెంచుటకు ప్రత్యేక కార్యక్రమం చేపట్టారు. దీనిలో భాగంగా 'మనబడి' కరపత్రం, వాల్‌పోస్టర్‌ను స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల ఉపాధ్యక్షులు ఎం.భద్రం, జెవివి గౌరవాధ్యక్షులు వై.రఘురామ్‌చే ఆవిష్కరించుట జరిగింది.

ఎంపిడిఓ నరసింహారావు, యుటియఫ్ జిల్లా కార్యదర్శి పి.నాగేశ్వర రావు, టి.సూర్యనారాయణ, గౌరవాధ్యక్షులు పి.సూర్యనారాయణ, పివివి సత్యనారాయణ, ఎంవి సాయిరామ్, జిఎస్‌హెచ్‌పి వర్మ, జి.వెంకటేశ్వరరావు, ఎస్.నాగేశ్వరరావు, జి.రామారావు, జి.రాజేంద్ర ప్రసాద్, ఎన్‌విఎస్ రామకృష్ణ, గంగాధర్, శ్రీహరి, ఈశ్వరరావు పాల్గొన్నారు.

## పశ్చిమగోదావరి జిల్లా

**పోడూరు :**

యుటియఫ్ పోడూరు మండలశాఖ ఆధ్వర్యంలో మార్చి 19న 16వ ప్రతిభా పాటవ పరీక్షల బహుమతి ప్రధానోత్సవ సభ జరిగింది. దిగుపాటి విజయగోపాల్ అధ్యక్షతన జరిగిన సభలో యుటియఫ్ ప్రధానకార్యదర్శి బొక్కా శేషగిరిరావు మాట్లాడుతూ ఈ పరీక్షలు 2000 సం॥ నుండి నిర్వహిస్తున్నామన్నారు.

రాష్ట్ర కార్యదర్శి షేక్ సాబ్జీ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్య కేటాయింపులు తగ్గించాయన్నారు. జిల్లా అధ్యక్షులు పి.జయకర్ మాట్లాడుతూ విద్యార్థులలో దాగి వున్న ప్రతిభను వెలికి తీయటానికి, పరీక్షలంటే టెన్షన్ పోగొట్టడానికి ఈ పరీక్షలు ఉపయోగపడతా యన్నారు. జిల్లా ప్రధానకార్యదర్శి బి. గోపీమూర్తి మాట్లాడుతూ ఆక్స్‌ఫర్డ్ యూనివర్శిటీ వాటి చేసిన సర్వేలో తెలుగుమీడియంలో చదివిన విద్యార్థులు మాత్రమే అత్యంత ప్రతిభ కలిగి ఉన్నారని ప్రకటించార న్నారు. ప్రభుత్వ ఆధీనంలో విద్యను ప్రోత్సహిస్తే అక్కడ మంచి ఫలితాలు సాధిస్తున్నాయన్నారు. గుంటూరి పెద్దిరాజు, గుంటూరి రాణి, పి తులసిరావు తదితరులు ప్రసంగించారు.

## గుంటూరు జిల్లా

### విజయవంతంగా జరుగుతున్న స్టడీ సర్కిల్స్

గుంటూరు జిల్లాలో 13 ప్రాంతీయ కేంద్రాల్లో స్టడీ సర్కిల్స్ జరుగుతున్నాయి. రేపల్లె, తెనాలి, బాపట్ల, పొన్నూరు, మంగళగిరి, నరసరావుపేట, చిలకలూరిపేట, సత్తెనపల్లి, పిడుగురాళ్ళ, గురజాల, మాచర్ల, వినుకొండ, గుంటూరు, క్రోసూరులో స్టడీ సర్కిల్స్ జరుగు తున్నాయి. ప్రతి నెలలో ఒక సామాజిక అంశంపై స్టడీ సర్కిల్‌లో ప్రసంగం, చర్చ జరుగుతున్నాయి. మార్చినెలలో "కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (సిపిఎస్)"పై కూడా ప్రాంతీయ కేంద్రా లతోపాటు, కొన్ని మండల కేంద్రాల్లో కూడా అవగాహనా సదస్సులు జరిగాయి. యుటియఫ్ జిల్లా ప్రిన్సిపల్ ఆఫీస్ బేరర్స్, ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వర రావు, మాజీ ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు రిసోర్స్‌పర్సన్స్‌గా వ్యవహరించారు.

### ఉపాధ్యాయులు ఇంగ్లీషుపై మంచి పట్టు కలిగి ఉండాలి

యుటియఫ్ గుంటూరుజిల్లా శాఖ ఆధ్వర్యంలో మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు జరుగనున్న ప్రొఫెషనల్ ఎఫిషియన్సీ టెస్ట్ (ప్రతిభా పాటవ పరీక్ష)పై ఏప్రిల్ 2న యుటియఫ్ జిల్లా కార్యాలయంలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. జిల్లా అధ్యక్షుడు కె.నాగమల్లేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ప్రారంభ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మంచి లక్ష్యంతో ప్రారంభించిన మోడల్ స్కూల్స్‌ను మరింత పటిష్టం చేయడం కోసం ఉపాధ్యాయులు ఇంగ్లీషు భాషపై మంచి పట్టు కలిగి ఉండడం ఈనాటి పరిస్థితుల్లో అత్యవసరమని అన్నారు. యుటియఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు యుటియఫ్ మొదటి నుంచీ అన్ని రకాల పరీక్షలపై అవగాహన నిర్వహించడంలో ముందుటుందని చెప్పారు. యుటియఫ్ ప్రధానకార్యదర్శి ఎం.హనుమంతరావు, జిల్లా సహాధ్యక్షురాలు బి.ఆదిలక్ష్మి, జిల్లా కోశాధికారి పి.ప్రేమ్‌కుమార్, జిల్లా కార్యదర్శులు పిఐ పాల్‌రాజ్, ఎం.కళాధర్, సింగ్ తదితరులు పాల్గొన్నారు. రిసోర్స్ పర్సన్స్‌గా రాధాకృష్ణ, చావా శ్రీనివాసరావు, పి.అనంతలక్ష్మీ వ్యవహరించారు.

## నెల్లూరు జిల్లా

### జిల్లా కార్యవర్గ సమావేశం

యుటియఫ్ నెల్లూరు జిల్లా కార్యవర్గ సమావేశం మార్చి 20న నెల్లూరులో జరిగింది. సమావేశానికి జిల్లా అధ్యక్షులు కె.తులసీ రాంబాబు అధ్యక్షతన వహించారు. ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్షులు ఐ.వెంకటేశ్వరరావు పాల్గొని సందేశమిచ్చారు. జిల్లాలో అన్ని మండలాల నుండి అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు పాల్గొని మండలాల రిపోర్టు ఇచ్చారు. జిల్లా ప్రధానకార్యదర్శి ఎన్.నవకోటేశ్వరరావు జిల్లా రిపోర్టు ఇచ్చారు. విద్యాభివృద్ధికి, హక్కుల సాధనకు చేయాల్సిన కర్తవ్యాలను సమావేశం చర్చించింది. భవిష్యత్ కార్యక్రమాలను సమావేశం రూపొందించి ప్రకటించింది. సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలి. రాష్ట్రంలో పాత పెన్షన్ విధానం అమలు జరపాలని, ఉమ్మడి సర్వీస్ రూల్స్‌ను వెంటనే రాష్ట్ర ప్రభుత్వం తెప్పించాలని, ఎంఇఓ, డివైఇఓ పోస్టులను భర్తీ చేయాలని తదితర సమస్యలు పరిష్కరించాలని సమావేశం తీర్మానించింది.

# సిపిఎస్‌పై రాష్ట్రవ్యాప్త సదస్సులు, ర్యాలీలు

## శ్రీకాకుళం జిల్లా

**రాజాం :**

ప్రభుత్వ ఉన్నత పాఠశాల రాజాం నందు మార్చి 5న మండల యుటియఫ్ అధ్యక్షులు పాలవలస సురేష్‌కుమార్ అధ్యక్షతన సమావేశం జరిగింది. జిల్లా అధ్యక్షులు ఆర్.మోహన్‌రావు హాజరై మాట్లాడుతూ సిపిఎస్ రద్దుకు యుటియఫ్ కట్టుబడి ఉందని, దీని విషయమై భవిష్యత్తు పోరాటాలకు ఉపాధ్యాయులు సిద్ధ పడాలని కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్ పల్లమురళీ, జిల్లా కార్యదర్శి గిరిడ చంద్రశేఖర్, డివిజన్ కార్యదర్శి పక్కివాసు, జిల్లా ఆడిట్ సభ్యులు డి.భాస్కరరావు, రాజాం మండల ప్రధానకార్యదర్శి మరెళ్ల కృష్ణమూర్తి రేగిడి, సంతకవిటి, వంగర, జి.సిగడం అధ్యక్ష, కార్యదర్శులు సిహెచ్. వైకుంఠరావు, వై.కిషోర్, డి.కృష్ణరావు, బి.గౌరిశ్వరరావు, ఎ.మహేష్, చంద్రశేఖర్, బాబురావు, సురేష్, జి.విష్ణు, సీనియర్ నాయకులు జె. నీలయ్య తదితరులు పాల్గొన్నారు.

## విజయనగరం జిల్లా

**సాలూరు :**

మండల ప్రధానకార్యదర్శి బి.విజయకుమార్ అధ్యక్షతన జరిగిన సదస్సులో జిల్లా ప్రధానకార్యదర్శి కె.శేషగిరి పాల్గొని ప్రసంగించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలలో భాగంగా సామాజిక భద్రత లేని సిపిఎస్ విధానాలు వచ్చాయన్నారు. ఐక్యంగా పోరాడి విధానాన్ని రద్దుకై కృషి చేద్దామని అన్నారు. నిరసన ర్యాలీని నిర్వహించి శాసన సభ్యులు పీడిక రాజన్నదొరకు విజ్ఞాపన పత్రం అందజేశారు. సాలూరు, పాచిపెంట, మక్కువ మండలాల నాయకులు, టీచర్లు పాల్గొన్నారు.

**బొబ్బిలి :**

మార్చి 4న నిరసన ప్రదర్శన గాంధీ విగ్రహం నుండి ఎంఎల్ఏ నివాసం వరకు జరిపారు. ర్యాలినీ యుటియఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు కె.విజయగౌరి ప్రారంభిస్తూ సిపిఎస్ రద్దు అయ్యేవరకు నిరంతర పోరాటాలు కొనసాగిస్తామని అన్నారు. అనంతర స్థానిక ఎమ్మెల్యే సుజయకృష్ణ రంగారావుకి వినతిని అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి జి.వెంకటనాయుడు, వై.ఎస్.నాయుడు, పి.మధులతో పాటు స్థానిక మండలాల ఉపాధ్యా యులు, యుటియఫ్ నాయకులు పాల్గొన్నారు.

**తెర్లాం :**

ఎంఆర్‌సి కార్యాలయం నుండి రెవెన్యూ కార్యాలయం వరకు టీచర్ల ప్రదర్శన జరిగింది. అనంతరం జరిగిన ధర్నాలో రాష్ట్ర సహాధ్యక్షులు కె.విజయగౌరి మాట్లాడారు. సిపిఎస్ విధానాన్ని రద్దుచేసేవరకు యుటియఫ్ పోరాడుతుందని అన్నారు. పిడిఎఫ్ ఎమ్మెల్సీలు ప్రభుత్వంపై ఒత్తిడి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమం మండల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఎం.సింహాచలం నాయుడు, ఎన్.అజయ్‌కుమార్, శివాజీ ఆధ్వర్యంలో జరిగింది. జెఏసి నాయకులు నాగేశ్వరరావు, జగన్నాథరావులు నిరసనకు మద్దతు తెలియ జేశారు. ఎంఆర్ఓకి వినతిని అందజేశారు.

## విశాఖపట్నం జిల్లా

కంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం రద్దు చేయాలని, పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మార్చి 11న విశాఖపట్నం జిల్లాలో ఒకేసారి జిల్లాలోని అయిదు ప్రధాన కేంద్రాల్లో ర్యాలీలు నిర్వహించడం జరిగింది.

**విశాఖ సిటీ :**




జివిఎంసి గాంధీ విగ్రహం దగ్గర ప్రారంభమైన ర్యాలీ కలెక్టర్ ఆఫీస్ వరకు ర్యాలీ కొనసాగింది. రాష్ట్ర కార్యదర్శి డి.రాము ర్యాలీలో పాల్గొన్నారు. జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.కె.జాజులు, వై.ఎ.ఆర్.కె.ప్రసాద్, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు ఎస్.పద్మ, జిల్లా కార్యదర్శులు ఎస్.నాగరాజు నాయకత్వం వహించారు.

**నక్కపల్లి :**

నక్కపల్లిలో కాంప్లెక్స్ నుండి ఎమ్మార్వో కార్యాలయం వరకు జరిగిన ర్యాలీ జరిగింది. యుటిఎఫ్ జిల్లా కార్యదర్శులు జి.రాజబాబు, సత్యనారాయణ స్థానిక నాయకులు వెంకటరావు, అంబేద్కర్, ఎస్‌రాయవరం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్.వెంకటరావు, శ్రీను, రామారావు, కృష్ణంరాజు, ఎం.రామకృష్ణ తదితరులు నాయకత్వం వహించారు.

**నర్సీపట్నం :**

నర్సీపట్నంలో యుటియఫ్ ఆధ్వర్యంలో సిపిఎస్‌పై ర్యాలీ నిర్వహించడం జరిగింది. రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ కె. సత్తిరాజు మాట్లాడుతూ సిపిఎస్ రద్దు అయ్యేవరకు యుటియఫ్ పోరాటం చేస్తూనే ఉందన్నారు. దీనికొరకు ఎస్‌టిఎఫ్ఐ ఆధ్వర్యంలో దేశవ్యాప్త ఉద్యమం చేపడుతున్నామన్నారు.

అసోసియేషన్ ప్రెసిడెంట్ దాసరి నాగేశ్వరరావు మాట్లాడుతూ సమరశీల పోరాటాల చరితగల యుటియఫ్ మాత్రమే దీనిపై చిత్త శుద్ధితో పోరాటం చేస్తుందన్నారు. పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలన్నారు. ర్యాలీ ఆర్టీసి కాంప్లెస్ నుండి ఆర్డీఓ కార్యాలయం వరకు కొనసాగింది. ఈ కార్యక్రమంలో యుటియఫ్ నాయకులు ఇటంశెట్టి సత్తిబాబు, ఎస్.స్పూర్జన్‌రాజు, ఎం.చిట్టియ్య, ఎ.సాంబమూర్తి, వేచలపు నాగేశ్వరరావు, చిట్ల అప్పారావు, కోడి రాజబాబు, గంటేడ అప్పలరాజు, ఫ్రాన్సిస్ తదితరులు పాల్గొన్నారు.

**చోడవరం :**

యుటిఎఫ్ ప్రాంతీయ కార్యాలయం నుండి ఎమ్మార్వో కార్యాలయం వరకు ర్యాలీ సాగింది. జిల్లా గౌరవాధ్యక్షులు ఆర్.రామకొండారావు, జిల్లా కార్యదర్శి ఎస్.జగ్గారావు, ఆడిట్ కమిటీ కన్వీనర్ జి.చిన్నబ్బాయి నాయకత్వంలో ర్యాలీ జరిగింది. చోడవరం, వి.మాడుగుల, బుచ్చయ్య పేట, చీడికాడ, రావికతం, దేవరాపల్లి మండలాల నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**తూర్పుగోదావరి జిల్లా**

రాష్ట్ర కమిటి పిలుపు మేరకు సిపిఎస్ రద్దుకై మార్చి 5న పెద్దాపురం, రాయవరం, మార్చి 8న రాజోలు, అమలాపురం, ముమ్మిడివరం, కొత్తపేట, మండలపేట, కాకినాడ, జగ్గంపేట, అడ్డతీగల, మార్చి 9న రామచంద్రపురం, రాజమండ్రి, ప్రత్తిపాడులలో ర్యాలీలు జరిగాయి. కొత్తపేట శాసన సభ్యులు చిర్ల జగ్గిరెడ్డి, రామచంద్ర పురం శాసన సభ్యులు తోట త్రిమూర్తులు గార్లకి వినతిపత్రాల సమర్పించారు. జగ్గంపేట శాసన సభ్యులు జ్యోతుల నెహ్రూ, పెద్దాపురం శాసన సభ్యులు మరియు ఉపముఖ్యమంత్రి ఎన్.చినరాజప్ప గార్లకి వినతి పత్రాలు వారి కార్యాలయాలలో ఇచ్చి వారికి ఫాక్స్‌ద్వారా చేరేటట్లు చేయడం జరిగింది.

**పి.గన్నవరం :**

మార్చి 4న మండల ప్రజాపరిషత్ ప్రాథమిక పాఠశాల, పి.గన్న వరం యందు సిపిఎస్‌పై అవగాహన సదస్సు జరిగింది. జిల్లా ప్రధాన కార్యదర్శి టి.కామేశ్వరరావు, జిల్లా కార్యదర్శి ఎం.వెంకటేశ్వరరావు, రాష్ట్ర కౌన్సిలర్ కె.సురేష్‌కుమార్, పి.గన్నవరం మండల శాఖ బాధ్యులు వి.రత్నం, కెవి రమణ, ఎం.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

**రాజమండ్రి :**

మార్చి 4న రాజమండ్రిలో సిపిఎస్‌పై అవగాహన సదస్సు జరిగింది. సిపిఎస్‌పై రాష్ట్ర కార్యదర్శి కెఎస్ఎస్ ప్రసాద్ అవగాహన కల్పించారు. సదస్సులో జిల్లా అసోసియేట్ అధ్యక్షు రాలు ఎన్.అరుణకుమారి, రాష్ట్ర కౌన్సిలర్ బి.ఆంజనేయులు, రాజ మండ్రి పట్టణశాఖ బాధ్యులు ఆర్‌వివి సూర్యనారాయణమూర్తి, అలీమ్ బేగ్ తదితరులు పాల్గొన్నారు.

**రంగంపేట :**

మార్చి 8న రంగంపేటలో సిపిఎస్‌పై అవగాహన సదస్సు జరిగింది. సిపిఎస్‌పై రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ కె.సత్తిరాజు అవగాహన కల్పించారు. సదస్సులో జిల్లా కార్యదర్శి టిజి వాషింగ్టన్, రంగంపేట మండల శాఖ బాధ్యులు సిహెచ్ గోవింద రావు, కె.రమేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

**ప్రత్తిపాడు :**

మార్చి 9న మండల ప్రజాపరిషత్ కార్యలయం, ప్రత్తిపాడునందు సిపిఎస్‌పై అవగాహన సదస్సు జరిగింది. సిపిఎస్‌పై రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ కె.సత్తిరాజు అవగాహన కల్పించారు. ప్రతిపాడు, కిర్లంపూడి, ఏలేశ్వరం, రౌతులపూడి, శంఖ వరం మండలాల నుండి సిపిఎస్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు. సదస్సులో జిల్లా కార్యదర్శులు ఎస్ఎస్‌వి చలపతి, ఆర్.వి.రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

**కాకినాడ :**

మార్చి 12న యుటియఫ్ హోం కాకినాడనందు రంగంపేటలో సిపిఎస్‌పై అవగాహన సదస్సు జరిగింది. సిపిఎస్‌పై రాష్ట్ర కార్యదర్శి కెఎస్ఎస్ ప్రసాద్ అవగాహన కల్పించారు. సదస్సులో రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ కె.సత్తిరాజు, జిల్లా బాధ్యులు జి.ప్రభాకరవర్మ, జోగా అప్పారావు, సిహెచ్‌వి రమణ, చక్రవర్తి, చలపతి, కాకినాడ నగరశాఖ బాధ్యులు సుబ్బారావు, సూర్యక్రం తదితరులు పాల్గొన్నారు.

**గండేపల్లి :**

మార్చి 17న గండేపల్లియందు సిపిఎస్‌పై అవగాహన సదస్సు జరిగింది. సిపిఎస్‌పై రాష్ట్ర కార్యదర్శి కెఎస్ఎస్ ప్రసాద్ అవగాహన కల్పించారు. జిల్లా అసోసియేట్ అధ్యక్షురాలు ఎన్.అరుణకుమారి యుటియఫ్ చరిత్ర పాఠాన్ని కార్యకర్తలకు బోధించారు. సదస్సులో జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ తోలేటి సూర్యనారాయణ, మండల శాఖ బాధ్యులు నారాయణ, రఫీ, యంవి సాయిరామ్, ఎం. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

**సఖినేటిపల్లి :**

మార్చి 18న కొల్లాబత్తులవారి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అంతర్వేదిపాలెంనందు సిపిఎస్‌పై అవగాహన సదస్సు జరిగింది. సిపిఎస్‌పై జిల్లా ప్రధానకార్యదర్శి టి.కామేశ్వర రావు అవగాహన కల్పించారు. సదస్సులో జిల్లా కార్యదర్శి ఎన్.విశ్వ నాథ్, సఖినేటిపల్లి మండల శాఖ బాధ్యులు కె.రామసత్యనారాయణ, పి.సూర్యచంద్రరావు, చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

**కొత్తపేట :**

మార్చి 18న కొత్తపేట, పి.గన్నవరం శాఖల కార్యకర్తలకు శిక్షణా తరగతులు జరిగాయి. యుటియఫ్ విశిష్టత గురించి జిల్లా గౌరవాధ్య క్షులు జి.ప్రభాకరవర్మ, కాంట్రిబ్యూటరీ పెన్షన్ పథకంపై అవగాహనను రాష్ట్ర కార్యదర్శి కెఎస్ఎస్ ప్రసాద్, లీవ్ రూల్స్ జిల్లా అధ్యక్షులు డివి రాఘవులు బోధించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పెంకే వెంకటేశ్వరరావు, ఎంఇఓ వై.సత్తిరాజు, కొత్తపేట మండల శాఖ బాధ్యులు వి.లక్ష్మణరావు, పి.మురగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

**రావులపాలెం :**

మార్చి 18న రావులపాలెం, ఆత్రేపురం శాఖల కార్యకర్తలకు శిక్షణా తరగతులు జరిగాయి. యుటియఫ్ విశిష్టత గురించి జిల్లా గౌరవాధ్య క్షులు జి.ప్రభాకరవర్మ, కాంట్రిబ్యూటరీ పెన్షన్ పథకంపై అవగాహనను రాష్ట్ర కార్యదర్శి కెఎస్ఎస్ ప్రసాద్, లీవ్ రూల్స్ జిల్లా అధ్యక్షులు డివి రాఘవులు బోధించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎస్.జ్యోతి బసు, సంబంధిత శాఖల బాధ్యులు కె.లక్ష్మీపతిరావు, ఎన్.దేవిడ్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

**జగ్గంపేట :**

మార్చి 19న పెన్షనర్స్ భవనం, జగ్గంపేటనందు సిపిఎస్‌పై అవగాహన సదస్సు జరిగింది. జిల్లా ప్రధానకార్యదర్శి టి.కామేశ్వర రావు, జిల్లా కార్యదర్శి పి.నాగేశ్వరరావు, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ తోలేటి సూర్యనారాయణ, జగ్గంపేట మండల శాఖ బాధ్యులు పివివి సత్య నారాయణ, ఎంవి సాయిరామ్ తదితరులు పాల్గొన్నారు.

**కపిలేశ్వరపురం :**

మార్చి 20న మండల ప్రజాపరిషత్ ప్రాథమిక పాఠశాల, ఉత్తర ఖండ్రిగనందు సిపిఎస్‌పై అవగాహన సదస్సు జరిగింది. సిపిఎస్‌పై రాష్ట్ర కార్యదర్శి కెఎస్ఎస్ ప్రసాద్ అవగాహన కల్పించారు. సదస్సులో జిల్లా అధ్యక్షులు డివి రాఘవులు, జిల్లా ప్రధాన కార్యదర్శి టి.కామేశ్వరరావు, కపిలేశ్వరపురం మండలశాఖ బాధ్యులు ఎస్ఎస్ఎన్ మూర్తి, పి.సురేంద్రకుమార్ తదితరులు పాల్గొన్నారు.

**మలికిపురం :**

మార్చి 21న మండల వనరుల కేంద్రం, మలికిపురంనందు సిపిఎస్‌పై అవగాహన సదస్సు జరిగింది. సిపిఎస్‌పై జిల్లా ప్రధాన కార్యదర్శి టి.కామేశ్వరరావు అవగాహన కల్పించారు. సదస్సులో జిల్లా కార్యదర్శి బేతినీడి శ్రీనివాసరావు, మలికిపురం మండల బాధ్యులు కెవి రాధాకృష్ణ, కె.కిషోర్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

**మామిడికుదురు :**

మార్చి 22న మండల వనరుల కేంద్రం, మామిడికుదురునందు సిపిఎస్‌పై అవగాహన సదస్సు జరిగింది. సిపిఎస్‌పై జిల్లా ప్రధాన కార్యదర్శి టి.కామేశ్వరరావు అవగాహన కల్పించారు. సదస్సులో జిల్లా కార్యదర్శి బేతినీడి శ్రీనివాసరావు, కుటుంబ సంక్షేమ పథకం డైరెక్టర్ సిహెచ్ కేశవరావు, సీనియర్ నాయకులు కుడిపూడి సత్యనారాయణ, మామిడికుదురు మండల శాఖల బాధ్యులు వై.నాగేశ్వరరావు, కె.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

**అనపర్తి :**

మార్చి 25న జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాల, అనపర్తినందు సిపిఎస్‌పై అవగాహన సదస్సు జరిగింది. సిపిఎస్‌పై జిల్లా ప్రధాన కార్యదర్శి టి.కామేశ్వరరావు అవగాహన కల్పించారు. యుటియఫ్ ఉద్యమ చరిత్ర పాఠాన్ని జిల్లా గౌరవాధ్యక్షులు జి.ప్రభాకరవర్మ బోధించారు. విద్యారంగ పరిణామాలను జిల్లా అధ్యక్షులు డివి రాఘవులు బోధించారు. సదస్సులో మాజీ ఎమ్మెల్సీ కచ్చా జార్జివిక్టర్, అనపర్తి మండల శాఖ బాధ్యులు వివి నరసారెడ్డి, వీర్రెడ్డి, బిక్కవోలు మండల శాఖ బాధ్యులు యు.అంజనీకుమార్, కె.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

**రాజోలు :**

తూర్పుగోదావరి జిల్లా రాజోలు మండల శాఖ ఆధ్వర్యంలో కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్‌పై మార్చి 27న అవగాహన సదస్సు రాజోలు మండలశాఖ అధ్యక్షులు ఉండవల్లి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగినది. ఈ సమావేశమునకు యుటియఫ్ తూర్పుగోదావరి జిల్లా ప్రధాన కార్యదర్శి టి.కామేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరైనారు. జిల్లా కార్యదర్శులు నల్లి విశ్వనాథ్, బేతినీడి శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు కుడిపూడి సత్యనారాయణ హాజరైనారు. పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలనీ కామేశ్వరరావు తన ప్రసంగంలో తెలియ జేశారు. సిపిఎస్ విధానం వల్ల కలిగే నష్టాలను ఉపాధ్యాయులకు వివరించారు.

ఈ కార్యక్రమంలో రాజోలు మండల గౌరవాధ్యక్షులు నగరం పుల్లయ్య, ప్రధానకార్యదర్శి కడలి రామ్‌కుమార్, చింతా దుర్గాప్రసాద్, బిళ్ళ రాచయ్య, అడబాల కాశీ విశ్వేశ్వరరావు, మోటూరి సుబ్బారావు, జిఎస్‌విఎస్ మూర్తి, మట్టపర్తి నరసింహారావు, గుబ్బల శ్రీనివాస్, గటిగంటి శ్రీనివాస్, జివి భాస్కరరావు, జి.బృహస్పతి, కె.ఏసుబాబు, ఎ.సత్తిబాబు, కె.రామదుర్గారావు, ఎ.త్రిమూర్తులు, సిహెచ్‌వి రమణారావు, కె.శకుంతుల, ఎన్‌సిహెచ్ జ్యోతి, సిహెచ్ లీలావతి, జి.పెద్దింట్లమ్మ, డి.ఉమాదేవి, మామిడికుదురు మండలం నుండి కుటుంబ సంక్షేమ డైరెక్టర్ సిహెచ్ కేశవరావు, ప్రధానకార్యదర్శి కె.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

**కిర్లంపూడి :**

మార్చి 28న ప్రభుత్వ ఉన్నత పాఠశాల, కిర్లపూడినందు కాంట్రిబ్యూటరీ పెన్షన్ పథకం మరియు సర్వీస్ రూల్స్‌పై అవగాహన సదస్సు జరిగింది. సర్వీస్‌రూల్స్‌పై రాష్ట్ర కార్యదర్శి కెఎస్ఎస్ ప్రసాద్, సిపిఎస్‌పై జిల్లా ప్రధానకార్యదర్శి టి.కామేశ్వరరావు అవగాహన కల్పించారు. సదస్సులో జిల్లా కార్యదర్శి ఎస్ఎస్‌వి చలపతి, కుటుంబ సంక్షేమ పథకం డైరెక్టర్స్ ఒ.నాగేశ్వరరావు, ఐ.రాంబాబు, కిర్లంపూడి మండల శాఖ బాధ్యులు కె.ఆదినారాయణ, ఏవివి రమణ, సివి కృష్ణమూర్తి, వీరబాబు, ప్రత్తిపాడు మండల శాఖ బాధ్యులు సిహెచ్ సత్యనారాయణ, రామలింగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

**రామచంద్రపురం :**

యుటియఫ్ రామచంద్రపురం పట్టణ, మండల శాఖలు మరియు కె.గంగవరం మండల శాఖలు సంయుక్త ఆధ్వర్యంలో సిపిఎస్ విధానం రద్దు కోరుతూ రామచంద్రపురంలో మార్చి 9న రాజగోపాల్‌ సెంటర్ నుండి ఆర్‌డిఓ ఆఫీసు వరకు ర్యాలీ నిర్వహించుట జరిగింది. అనంతరం సిపిఎస్ విధానం వల్ల వచ్చే నష్టాలపై అవగాహన సదస్సు నిర్వహించుట జరిగింది. ఈ ర్యాలీనందు రాష్ట్ర కౌన్సిలర్ జి.సుధాకర్, జిల్లా కార్యదర్శి ఎంఆర్‌సి మోహన్, పెంకే వెంకటేశ్వరరావు, రామచంద్రపురం పట్టణ శాఖ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు సిహెచ్‌వివి సత్యనారాయణమూర్తి, జివి హనుమాన్, రామచంద్రపురం మండల అధ్యక్షులు పి.వెంకటేశ్వరరావు, గంగవరం మండల ప్రధానకార్యదర్శి ఎం.ప్రదీప్, సీనియర్ కార్యకర్తలు కెవివి సత్యనారాయణమూర్తి, డి.ఏడుకొండలు, కె.శ్రీరాములు, వై.వెంకట్రావు, వి.లక్ష్మీప్రసన్న 60మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**రాజోలు :**

కాంట్రిబ్యూటరీ పెన్షన్ పూర్తిగా రద్దు చేయాలని యుటియఫ్ రాజోలు మండల శాఖ మార్చి 8న ర్యాలీ నిర్వహించింది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు నల్లి విశనాథ్, బేతినీడి శ్రీనివాస రాజోలు, మల్కిపురం, మామిడికుదురు, సఖినేటిపల్లి మండలాల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**రాజమండ్రి :**

మార్చి 28న యుటియఫ్ కార్యాలయం, రాజమండ్రినందు ఉద్యమ శిక్షణా తరగతులు జరిగాయి. యుటియఫ్ ఉద్యమ చరిత్ర పాఠాన్ని జిల్లా గౌరవాధ్యక్షులు జి.ప్రభాకరవర్మ, లీవ్‌రూల్స్ పాఠాన్ని డివి రాఘవులు బోధించారు. ఈ శిక్షణా తరతులలో జిల్లా అసోసియేట్ అధ్యక్షురాలు ఎన్.అరుణకుమారి, రాజమండ్రి రూరల్ శాఖ బాధ్యులు ఎ.ఎన్.సుధారాణి, ఎస్.సరోజినీదేవి తదితరులు పాల్గొన్నారు.

**పెద్దాపురం :**

మార్చి 29న యాసలపు సూర్యారావు భవన్‌నందు పెద్దాపురం రూరల్ మరియు పట్టణ శాఖల కార్యకర్తల శిక్షణా తరగతులు జరిగాయి. యుటియఫ్ ఉద్యమ చరిత్ర జిల్లా గౌరవాధ్యక్షులు జి.ప్రభాకరవర్మ, సిపిఎస్‌పై అవగాహన జిల్లా ప్రధాన కార్యదర్శి జి.కామేశ్వరరావు, నూతన విద్యారంగ పరిణామాలను జిల్లా అధ్యక్షులు డి.వి.రాఘవులు, సర్వీస్ రూల్స్ రాష్ట్ర కార్యదర్శి కెఎస్ఎస్ ప్రసాద్ బోధించారు. సదస్సులో జిల్లా కార్యదర్శులు టిజి వాషింగ్టన్, వి.చంద్రశేఖరరావు, పెద్దాపురం పట్టణ శాఖ బాధ్యులు ఎం.శివప్రసాద్, జి.వెంకట్రావు, రూరల్ శాఖ బాధ్యులు కె.సూరి బా3బు, వివిఆర్ సీతారామారావు, బి.అనంతరావు తదితరులు పాల్గొన్నారు.

**అన్నవరం :**

మార్చి 30న అన్నవరం దేవస్థానం ఎయిడెడ్ ఉన్నత పాఠశాల యందు శంఖవరం, రౌతులపూడి, తొండంగి శాఖల కార్యకర్తల శిక్షణా తరగతులు జరిగాయి. సర్వీస్ రూల్స్ రాష్ట్ర కార్యదర్శి కెఎస్ఎస్ ప్రసాద్, కాంట్రిబ్యూటర్ పెన్షన్‌పై అవగాహనను జిల్లా ప్రధాన కార్యదర్శి టి.కామేశ్వరరావు బోధించారు. సదస్సులో జిల్లా కార్యదర్శులు చక్రవర్తి, రమణమూర్తి, సంబంధిత మండల శాఖ బాధ్యులు ఆర్. త్రిమూర్తులు, కె.చంటిబాబు, డి.శివబాబు, రామచంద్రరావులు, తాత బాబు, కెవి రమణ తదితరులు పాల్గొన్నారు.

**ఏలేశ్వరం :**

మార్చి 31న మండల వనరుల కేంద్రం, ఏలేశ్వరంనందు ఏలేశ్వరం, అడ్డతీగల, రాజవొమ్మంగి శాఖల కార్యకర్తల శిక్షణా తరగతులు జరిగాయి. యుటియఫ్ విశిష్టత జిల్లా అసోసియేట్ అధ్యక్షురాలు ఎన్.అరుణకుమారి, కాంట్రిబ్యూటరీ పెన్షన్ పథకంపై అవగాహనను రాష్ట్ర కార్యదర్శి కెఎస్ఎస్ ప్రసాద్ బోధించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పి.నాగేశ్వరరావు, సంబంధిత మండల శాఖ బాధ్యులు ఎబివి ప్రసాద్, జె.సోమరాజు, యం.రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## పశ్చిమగోదావరి జిల్లా

**భీమవరం :**

ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు హానిచేసే కాంట్రిబ్యూటరీ పెన్షన్ పథకం (సిపిఎస్)ను రద్దు చేయాలని, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని మార్చి 8న జరిగింది. యుటియఫ్ భీమవరం డివిజన్ ఆధ్వర్యంలో జరిగిన ర్యాలీకి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సిహెచ్ పట్టాభిరామయ్య, జిల్లా కార్యదర్శులు ఎంఐ విజయ కుమార్, పి.సీతారామరాజు, ఆడిట్ కమిటీ సభ్యులు పి.శ్రీనివాస రాజులు నాయకత్వం వహించారు.

ఈ సందర్భంగా భీమవరం శాసనసభ్యులు, స్థానిక తహశీల్దారుకు కోర్కెలతో కూడిన వినతపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక శాఖల నాయకులు పిఎస్ విజయరామరాజు, డి.కనకయ్య, వీరవాసరం, డి.పుల్లారావు, కె.శ్రీనివాస రవిచంద్ర కుమార్, ఎ.రామ శేషు, టి.వెంకటేశ్వర రావు, బుచ్చి రావు, శ్యామల రావు, పిల్లి శ్రీనివాస్, ఆర్.ఆర్.శర్మ, వై.నర్సింహమూర్తి, ఎన్. నరసింహయ్య, కె.త్రిమూర్తు, కె.చంద్రరావులు పాల్గొన్నారు.

## కృష్ణా జిల్లా

**తిరువూరు :**

తిరువూరులో మార్చి 17న సిపిఎస్ ఉపాధ్యాయులకు సదస్సు నిర్వహించడమైనది. రాష్ట్ర కోశాధికారి కె.సంజీవరెడ్డి, కృష్ణా జిల్లా అధ్యక్షులు ఎపి మనోహర్‌కుమార్, జిల్లా కోశాధికారి ఏ.కృష్ణ సుందరరావు, జిల్లా కార్యదర్శి ఎ.సుందరయ్య, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎం.శ్రీనివాస్, డి.అపర్ణలు, ఆడిట్ కమిటీ సభ్యులు పి.శీనయ్య తదితరులు పాల్గొన్నారు.

**విస్సన్నపేట :**

మార్చి 18న సిపిఎస్ సదస్సు నిర్వహించడమైనది. రాష్ట్ర కోశాధికారి కె.సంజీవరెడ్డి, కృష్ణా జిల్లా అధ్యక్షులు ఎస్‌పి మనోహర్ కుమార్, జిల్లా కోశాధికారి ఎ.కృష్ణాసుందరరావు, జిల్లా కార్యదర్శి డి.శ్రీనివాసరెడ్డి మరియు మండలాల ప్రధాన బాధ్యులు పాల్గొన్నారు.

**నూజివీడు :**

మార్చి 19న నూజివీడులో సిపిఎస్ సదస్సు నిర్వహించడమైది. రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.బాబురెడ్డి, రాష్ట్ర కోశాధికారి కె.సంజీవరెడ్డి, జిల్లా అధ్యక్షులు ఎస్‌పి మనోహర్‌కుమార్, కోశాధికారి ఏ.కృష్ణసుందర రావు, జిల్లా కార్యదర్శి జి.వెంకటేశ్వరరావు మరియు మూడు మండలాల ప్రధాన బాధ్యులు, సీనియర్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**గుడివాడ :**

సిపిఎస్ విధానం రద్దు చేయాలని కోరుతూ యుటియఫ్ గుడివాడ పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే వెంకటేశ్వర రావు(నాని)కి మార్చి 11న వినతిపత్రం సమర్పించడం జరిగింది. కార్యక్రమంలో బండి గొవర్ధనరావు, నీలం ప్రభాకర్, వివి ప్రసాదరావు, ఈడె వెంకటేశ్వర రావు, వి.మురళీకృష్ణ, పాషా, శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

మార్చి 20న గుడివాడలో సిపిఎస్‌పై సదస్సు స్థానిక ఎన్‌జిఓ హొమ్‌నందు నిర్వహించబడింది. రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.బాబురెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జి.రమేష్, పి.లీల, రాష్ట్ర కోశాధికారి కె. సంజీవరెడ్డి, జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఎస్‌పి మనోహర్ కుమార్, కెఎ ఉమామహేశ్వరరావు, జిల్లా కార్యదర్శి బి.గోవర్ధనరావు, రాష్ట్ర కౌన్సిలర్స్ రాంప్రసాద్, సీతారామయ్య, ఆడిట్ కమిటీ కన్వీనర్ కెఏ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

**విజయవాడ నగరశాఖ :**

యుటియఫ్ రాష్ట్ర కార్యాలయంలో సిపిఎస్, ఏపి జిఎల్ఐపై అవగాహన సదస్సు విజయవాడ యుటియఫ్ నగరశాఖ ఆధ్వర్యంలో మార్చి 22న నిర్వహించారు. యుటియఫ్ రాష్ట్ర ప్రధానకార్యర్శి పి.బాబురెడ్డి మాట్లాడుతూ ఉద్యోగులు, ఉపాధ్యాయులకు ఏపిజిఎల్ఐ స్లాబ్ రేట్లు రివైజ్ చేసిన ప్రభుత్వం తిరిగి చెల్లించే ఇన్యూరెన్స్ మొత్తాన్ని లెక్కించే సమ్ అస్యూర్డు ఎమౌంట్ తగ్గించడాన్ని ఖండించారు. నెలకు రూ.1000/-లు చెల్లించే ఉద్యోగికి గతంలో చెల్లిస్తున్న రూ.2,47, 300/- నుండి రూ.1,94,200/- మేరకు తగ్గించడం మూలంగా ఉద్యోగులు లక్షలాది రూపాయలను నష్టపోవాల్సి వస్తుందన్నారు.

పాత పెన్షన్ విధానాన్ని అందరికీ వర్తింపజేయాలని లేని పక్షంలో దశలవారీ ఉద్యమాలు నిర్వహించి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏపిజిఎల్ఐ రాష్ట్ర స్టాఫ్ జనరల్ సెక్రటరీ టి.సంజీవ నాయుడు పాల్గొని ఏపిజిఎల్ఐ విధి విధానాలను వివరించారు. నవంబర్ 1 నాటికి 18 సంవత్సరాల నుండి 55 సంవత్సరాల వయస్సు మధ్యగల ఉద్యోగులందరు ఈ స్కీమ్‌లో చేరేందుకు అర్హులని తెలిపారు. నగరశాఖ అధ్యక్షులు ఏవిఎన్ఆర్ మూర్తి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో యుటియఫ్ రాష్ట్ర కోశాధికారి కె.సంజీవరెడ్డి, రాష్ట్ర కౌన్సిలర్ ఐ.కొర్నేలు, జిల్లా యుటియఫ్ అధ్యక్షులు ఎస్‌పి మనోహర్‌కుమార్, జిల్లా కార్యదర్శి కె.మల్లికార్జునరెడ్డి, జిల్లా కోశాధికారి ఎ.కృష్ణసుందరరావు, రాష్ట్ర మహిళా కార్యదర్శి పి.లీల, నగరశాఖ ప్రధానకార్యదర్శి ఎం.శ్రీనివాస రావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**బంటుమిల్లి :**

మార్చి 24న బంటుమిల్లిలో సిపిఎస్ సదస్సు నిర్వహించడమైనది. రాష్ట్ర అధ్యక్షులు ఐ.వెంకటేశ్వరరావు పాల్గొని సిపిఎస్ విధానం రద్దు చేయించేవరకు యుటియఫ్ నాయకత్వం నిద్రపోదని దానికి సిపిఎస్ ఉపాధ్యాయులు యుటియఫ్ చేపట్టే పోరాటాలలో పాల్గొనాలని కోరారు. జిల్లా ప్రధానకార్యదర్శి కెఏ ఉమామహేశ్వరరావు, జిల్లా కార్యదర్శి షౌకత్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

**గన్నవరం :**

మార్చి 28న గన్నవరంలో సిపిఎస్ సదస్సు నిర్వహించడం జరిగింది. రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.బాబురెడ్డి, జిల్లా అధ్యక్షులు ఎస్‌పి మనోహర్‌కుమార్, సహాధ్యక్షులు కె.భగీరధి, కోశాధికారి ఏ.కృష్ణ సుందరరావు, జిల్లా కార్యదర్శి కె.వరప్రసాద్, రాష్ట్ర కౌన్సిలర్ పి.ప్రసాద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**మచిలీపట్నం :**

మార్చి 28న మచిలీపట్నంలో జరిగిన సిపిఎస్ సదస్సుకు రాష్ట్ర కోశాధికారి కె.సంజీవరెడ్డి, జిల్లా ప్రధానకార్యదర్శి కెఏ ఉమామహేశ్వర రావు, రాష్ట్ర కార్యదర్శులు జె.లెనిన్‌బాబు, అగస్టీన్ పాల్గొన్నారు.

**మైలవరం :**

మార్చి 29న మైలవరంలో మైలవరం, జి.కొండూరు, ఇబ్రహీం పట్నం మండలాలలో సిపిఎస్ ఉపాధ్యాయులకు సిపిఎస్‌పై సదస్సు నిర్వహించడమైనది. రాష్ట్ర కోశాధికారి కె.సంజీవరెడ్డి జిల్లా కోశాధికారి ఏ.కృష్ణసుందరరావు, జిల్లా కార్యదర్శి డి.శ్రీనివాస్, జిల్లా మాజీ గౌరవాధ్యక్షులు జి.పాల్‌బాబురావు పాల్గొన్నారు.

**చల్లపల్లి :**

మార్చి 30న చల్లపల్లి సిపిఎస్ ఉపాధ్యాయుల సదస్సు నిర్వహించ బడింది. ఈ సదస్సుకి ప్రధానకార్యదర్శి కె.ఏ.ఉమామహేశ్వర రావు, జిల్లా కార్యదర్శి వి.రాధాకృష్ణ వివిధ మండలాల ప్రధాన బాధ్యులు పాల్గొన్నారు.

**అవనిగడ్డ :**

సిపిఎస్ విధానాన్ని తక్షణమే రద్దు చేయాలని యుటియఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఎన్‌పి మనోహర్‌కుమార్, కెఏ ఉమామహేశ్వరరావు, అన్నారు. స్థానిక జడ్పీ హైస్కూల్ ప్రాంగణంలో బి.కనకారావు అధ్యక్షతన మార్చి 30న సదస్సు జరిగింది. అవనిగడ్డ సర్పంచ్ పృద్వీరాజ్, వి.రాధాకృష్ణ పాల్గొన్నారు.

**కైకలూరు :**

మార్చి 31న కైకలూరులో సిపిఎస్‌పై సదస్సు జిల్లా కార్యదర్శి ఎం.డేవిడ్ రాజ్ అధ్యక్షతన నిర్వహించబడింది. రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.బాబురెడ్డి, జిల్లా కోశాధికారి ఏ.కృష్ణసుందరరావు, రాష్ట్ర కౌన్సిలర్ సిహెచ్.వరలక్ష్మి, కైకలూరు, మండవల్లి మరియు కలిదిండి మండ లాల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు సిపిఎస్ ఉపాధ్యాయులు హాజర య్యారు. సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని జరిగే పోరాటాల్లో అందురు చురుకుగా పాల్గొనాలని కోరారు.

**పెడన :**

కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ రద్దు చేయాలని కోరుతూ మార్చి 13న పెడన మరియు బంటుమిల్లి మండల శాఖలు పెడన నియోజకవర్గ శాసన సభ్యులు కాగిత వెంకట్రావుకు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో యుటియఫ్ జిల్లా కార్యదర్శి ఎండి షౌకత్‌హుసేన్, స్థానిక శాఖల నాయకులు పాల్గొన్నారు.

## గుంటూరు జిల్లా

కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (సిపిఎస్) విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ యుటియఫ్ గుంటూరు జిల్లా శాఖ పక్షాన వేమూరు శాసన సభ్యులు నక్కా ఆనందబాబుని కలిసి మెమోరాండం ఇవ్వడం జరిగింది. సిపిఎస్‌ను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయడానికి అనుకూలంగా అసెంబ్లీల్లో తీర్మానం చేసేటందుకు సహకరించాలని ఎమ్మెల్యేకి వివరించడం జరిగింది. ముఖ్యమంత్రికి దృష్టికి తీసుకెళ్ళి సమస్య పరిష్కరించడానికి కృషి చేస్తానని నక్కా ఆనందబాబు స్పందించారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో జిల్లా గౌరవాధ్యక్షులు ఏ.నాగేశ్వరరావు, రాష్ట్ర సహాధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు కె.నాగమల్లేశ్వర రావు, ఎం.హను మంతరావు, కోశాధికారి పి.ప్రేమ్‌కుమార్, జిల్లా కార్యదర్శి పిఐ పాల్‌రాజు తదితరులు ఉన్నారు.

**వినుకొండ :**

కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం రద్దుచేస్తూ శాసనమండలిలో తీర్మానం చేయడానికి కృషి చేయాలని కోరుతూ యుటియఫ్ జిల్లా కమిటీ వినుకొండ ఎమ్మెల్యే జివి ఆంజనేయులుకు మార్చి 7న ప్రాతినిధ్యం చేయడం జరిగింది. 2004 సెప్టెంబర్ తరువాత ఉద్యోగంలో చేరిన వారికి సిపిఎస్ విధానం అమలు చేయడంవల్ల పదవీ విరమణ అనంతరం పెన్షన్ లేకుండా పోతుందని, గ్రాట్యుటీ, కమ్యుటేషన్, కుటుంబ పెన్షన్, పిఎఫ్ సౌకర్యం కోల్పోతున్నారని ఎమ్మెల్యేకు తెలిపారు. ఈ సందర్భంగా జివి ఆంజనేయులు మాట్లాడుతూ ముఖ్యమంత్రిని సంప్రదించి, న్యాయం జరిగే విధంగా కృషి చేస్తానని తెలిపారు.

రాష్ట్ర సహాధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.నాగమల్లేశ్వరరావు, ఎం.హనుమంతరావు, గౌరవాధ్య క్షులు ఏ.నాగేశ్వరరావు, కోశాధికారి పి.ప్రేమ్‌కుమార్, జిల్లా కార్యదర్శి పి.ఐ.పాల్‌రాజు తదితరులు పాల్గొన్నారు

**మాచర్ల :**




కాంట్రిబ్యూటరీ పెన్షన్ పథకం రద్దుపరచి పాత పెన్షన్ అమలు చేయాలని మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డికి యుటియఫ్ మాచర్ల మండల శాఖ వినపత్రం అందించింది. సిపిఎస్ పథకాన్ని రద్దు చేసి పాత పెన్షన్ పద్ధతినే అమలు చేయు టకు సహకారం అందించి శాసనసభలో దీని ప్రస్తావన తీసుకొని రావలసినదిగా ఎమ్మెల్యేను కోరారు. ఎమ్మెల్యేకు వినతిపత్రం అందించిన వారిలో యుటియఫ్ జిల్లా కార్యదర్శి ఎస్‌కె గాలిబ్ సాహెబ్, నాయకులు ఎ.నాసర్ రెడ్డి, టి.గోవిందరెడ్డి, జెవికెఎస్ ప్రసాదు, ఎస్‌కె నసీర్, బి. శ్రీనివాసరావు, బుసా శ్రీనివాసరావు, ఇట్టా శ్రీను, ఎస్‌కె ముస్తాఫా, జెవికెఎస్ ప్రసాద్, పల్లా రామారావు, ఎస్‌కె సైదా, పి.పట్టాభి రామరావు, విజె ఫ్రాంక్లిన్, ఇట్టా శ్రీనివాసరావులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రకాశం జిల్లా

**ఒంగోలు :**

ఉపాధ్యాయుల, ఉద్యోగుల కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్‌ను రద్దు చేయాలని, పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరుతూ యుటియఫ్ ప్రకాశం జిల్లా శాఖ నాయకులు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి శిద్దా రాఘవరావును కలిసి మార్చి 6న విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో యుటియఫ్ ప్రకాశం జిల్లా శాఖ అధ్యక్షులు డి.వీరాంజ

నేయులు, జిల్లా కోశాధికారి ఎస్.రవి, రాష్ట్ర కౌన్సిలర్లు జి.హరిబాబు, శ్రీనివాస రెడ్డి, చీమకుర్తి మండల శాఖల అధ్యక్షులు నల్లూరి వెంకటేశ్వరరావు, కె.హనుమంతరావు పాల్గొన్నారు.



**బేస్తవారి పేట :**

ప్రకాశం జిల్లా బేస్తవారిపేట మండల పరిషత్ కార్యాలయంలో కంబం, అర్ధవీడు మరియు బేస్తవారిపేట మండలాలు, సిపిఎస్ ఉద్యోగులకు అవగాహన సదస్సులో రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.బాబు రెడ్డి పాల్గొన్నారు. సిపిఎస్ రద్దుకై యుటియఫ్ పోరాటం కొనసాగు తుందని తెలిపారు. మన ఎమ్మెల్సీల ద్వారా సిపిఎస్ రద్దుకై శాసన మండలిలో గళం వినిపించి సిపిఎస్ రద్దుకై పోరాడుతామని పేర్కొన్నారు. ఈ సదస్సుకు జిల్లా కార్యదర్శి మేకల రామమోహన్ రావు అధ్యక్షత వహించారు.

**దోర్నాల :**

దోర్నాలలో మార్చి 2న మండల అధ్యక్షులు కిషోర్ అధ్యక్షతన సమావేశం జరిగింది. సీనియర్ నాయకులు నాగేశ్వరరావు, సుధాకర్ తదితరులు హాజరైనారు.

**పొదిలి :**

పొదిలి పెన్షనర్స్ భవన ప్రాంగణములో జిల్లాకార్యదర్శి కొండారెడ్డి అధ్యక్షతన మార్చి 16న సమావేశం నిర్వహించుట జరిగింది. జిల్లా అధ్యక్షులు పిల్లి రమణారెడ్డి, గౌరవాధ్యక్షులు ఎం.వెంకటేశ్వరరెడ్డి, బుజ్జిబాబు, అబ్దుల్‌హై, రాజారావు, కోటేశ్వరరావు, రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

**దర్శి :**

దర్శి మండల పరిషత్ సమావేశం మందిరంలో జిల్లా కార్యదర్శి జి.రాజశేఖర్ అధ్యక్షతన మార్చి 11న సమావేశం నిర్వహించుట జరిగింది. జిల్లా గౌరవాధ్యక్షులు ఎం.వెంకటేశ్వరరెడ్డి, సుధాకర్, రామిరెడ్డి, శ్రీనివాసరెడ్డి, రాజశేఖర్, ప్రసాద్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, నాయక్ తదితరులు పాల్గొన్నారు.

**కందుకూరు :**

కందుకూరు జూనియర్ కాలేజినందు మార్చి 10న కందుకూరు సిపిఎస్ అవగాహన సదస్సు కిలారి వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగింది. రాష్ట్ర కార్యదర్శి కొమ్మోజి శ్రీనివాసరావు, జిల్లా గౌరవాధ్యక్షులు ఎం. వెంకటేశ్వరరెడ్డి, జిల్లా ప్రధానకార్యదర్శి డి.వీరాంజనేయులు, జిల్లా కార్యదర్శులు జె.కేశవరాజు, ఉమామహేశ్వరరావు, కోటేశ్వరరావు, మధు అందరు మండల బాధ్యులు పాల్గొన్నారు.

**టంగుటూరు :**

రమేష్ అధ్యక్షతన టంగుటూరు యుటియఫ్ కార్యాలయంలో అవగాహన సదస్సు జరిగింది. ముఖ్యవక్తగా జిల్లా గౌరవాధ్యక్షులు ఎం.వెంకటేశ్వరరెడ్డి, జిల్లా సహాధ్యక్షురాలు రాజసులోచన, జె.కేశవ రాజు, జిల్లా కార్యదర్శి, సీనియర్ నాయకులు, కె.ఆదినారాయణ, టి. నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

**చీరాల :**

చీలాల బాలికల ఉన్నత పాఠశాలయందు జిల్లా కార్యదర్శి నాగేశ్వర రావు అధ్యక్షతన మార్చి 26న సమావేశం నిర్వహించబడింది. చీరాల పట్టణం, మండలం, వేటపాలెం, చినగంజాం, ఇంకొల్లు ఉపాధ్యా యులు హాజరైనారు. ముఖ్యవక్తలుగా రాష్ట్ర కార్యదర్శి కె.శ్రీనివాసరావు, జిల్లా సహాధ్యక్షులు ఎం.వెంకటేశ్వరరెడ్డి, డి.వీరాంజనేయులు, కె. వీరాంజనేయులు, పాపారావు, బి.శ్రీనివాసులురెడ్డి అన్ని మండలాల బాధ్యులు హాజరైనారు.

**యర్రగొండపాలెం :**

యర్రగొండపాలెం ప్రాథమికోన్నత పాఠశాలయందు మండల అధ్యక్షులు ఇ.వి.ప్రసాద్ అధ్యక్షతన మార్చి 31న జరిగింది. జిల్లా కార్యదర్శి డి.బంగారయ్య, శ్యామ్‌రాజు, బాబుల్ నాయక్, రామచంద్రా రెడ్డి, రాజారావు, నారాయణ తదితరులు నాయకులు హాజరైనారు. ముఖ్య అతిథిగా జిల్లా గౌరవాధ్యక్షులు ఎం.వెంకటేశ్వరరెడ్డి హాజరైనారు.

**మార్కాపురం :**

మార్కాపురం ఉన్నత పాఠశాల యందు జిల్లా కార్యదర్శి బి.శ్రీరాములు అధ్యక్షతన ఏప్రిల్ 1న సమావేశం నిర్వహించుట జరిగింది. ముఖ్యవక్తలుగా జిల్లా గౌరవాధ్యక్షులు ఎం.వెంకటేశ్వరరెడ్డి జిల్లా సహాధ్యక్షులు ఒద్దుల వీరారెడ్డి మరియు సీనియర్ నాయకులు ప్రభాకర్, చెన్నారెడ్డి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

**పామూరు :**

పామూరు సిద్ధార్థ హైస్కూల్‌నందు పామూరు మండల యుటియఫ్ అధ్యక్షులు సురేష్ అధ్యక్షతన సమావేశం ఏప్రిల్ 3న జరిగింది. ముఖ్య వక్తగా జిల్లా గౌరవాధ్యక్షులు ఎం.వెంకటేశ్వరరెడ్డి హాజరైనారు. నాగార్జున, క్రిష్ణమోహన్, క్రిష్ణారావు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## చిత్తూరు జిల్లా

కాంట్రిబ్యూటరీపెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని యుటియఫ్ చిత్తూరు జిల్లా శాఖ ఆధ్వర్యంలో యుటియఫ్ భవనం నుండి గాంధీ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. రాష్ట్ర కార్యదర్శి ఎన్.సోమ చంద్రారెడ్డి, గౌరవా ధ్యక్షులు జి.శ్రీరామమూర్తి, అధ్యక్షులు ఎం.సోమ శేఖర్‌నాయుడు తదితరులు పాల్గొని ప్రసంగించారు. సిపిఎస్ రద్దుకై రాష్ట్ర ప్రభుత్వం శాసనసభలో తీర్మానంచేసి కేంద్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ సమావేశాంలో సిపిఎస్ ఉపా ధ్యాయులు యుటియఫ్ జిల్లా మండల నాయకులు పాల్గొన్నారు.

**పలమనేరు :**

కొత్త పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ అసెంబ్లీలో తీర్మానం చేయాలని, అందుకు మద్ధతు తెలపాలని యుటియఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.బాబురెడ్డి , కార్యదర్శి ఎన్.సోమచంద్రారెడ్డి, చిత్తూరు జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఎం.సోమశేఖరనాయుడు, ఎన్.గుణశేకర్‌రెడ్డి, కార్యదర్శులు గురుమూర్తి, పాపయ్య, రమణ, బాబు, సుధాకర్‌రెడ్డి, ప్రకాష్, ప్రసన్నకుమార్‌లు మార్చి 4న పూతలపట్టు ఎమ్మెల్యే సునీల్ కుమార్‌ను కలిసి వినతిపత్రం

అందజేశారు. ఈ సందర్భంగా యుటియఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.బాబురెడ్డి మాట్లాడుతూ ఈ పథకం అమలుతో 30 సం॥లకుపైగా ఉద్యోగం చేసిన వారికి గ్రాట్యుటీ, కమ్యూటేషన్, కుటుంబ పెన్షన్, పిఎఫ్ సౌకర్యం రద్దవుతుందన్నారు. ఉద్యోగులకు మాత్రం భద్రత లేకుండా పోయిందని అన్నారు.




**పలమనేరు** స్థానిక బాలికోన్నత పాఠశాల ఆవరణలో యుటియఫ్ పలమనేరు డివిజన్ ఆధ్వర్యంలో డివిజన్ కన్వీనర్ సిపి ప్రకాష్ అధ్యక్షతన సిపిఎస్ అవగాహన సదస్సు జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయిన యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎన్.సోమచంద్రారెడ్డి మాట్లాడుతూ సరళీకృత ఆర్థిక విధానాల పేరుతో ప్రపంచబ్యాంకు ఆదేశాల ప్రకారం సేవారంగాల ప్రైవేటీకరణ, సంక్షేమ రంగాల్లో కోతలు ప్రారంభమయ్యాయన్నారు. యుటియఫ్ జిల్లా అధ్యక్షులు ఎన్.సోమ శేఖరనాయుడు మాట్లాడుతూ సిపిఎస్ పథకం రద్దుకు ఎస్‌టిఎఫ్ఐ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా ఉద్యమం చేపట్టనున్నట్లు తెలిపారు. అంతకముందు సిపిఎస్‌ను రద్దు చేయాలని నినదిస్తూ ఉపాధ్యాయులు భారీ ప్రదర్శన నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శులు పి.సుధాకర్‌రెడ్డి, రఘుపతిరెడ్డి, గురుమూర్తి, డివిజన్ నాయకులు ఆంజప్ప, పాపయ్య, సిద్ధయ్య, విజయ్‌కుమార్, నటరాజ, రెడ్డెప్ప, నాగభూషణం, ప్రసన్నకుమార్ పెద్దఎత్తున ఉపాధ్యాయ, ఉద్యోగులు పాల్గొన్నారు.

**శ్రీకాళహస్తి :**

శ్రీకాళహస్తి బాలుర ఉన్నత పాఠశాలయందు యుటియఫ్ డివిజన్ సమావేశం మార్చి 25న జరిగింది. ముఖ్య అతిథి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.బాబురెడ్డి మాట్లాడుతూ సిపిఎస్ విధానం అమలులోకి తేవడంపై మొదట యుటియఫ్ స్పందించి, దాని రద్దుకై పోరాటం చేయడం జరిగిందని, దీనిని రద్దు చేసేవరకు నిరంతర పోరాటం జరుగుతుందని తెలియజేశారు.

జిల్లా ప్రధానకార్యదర్శి గుణశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేయడం జరిగింది. శ్రీకాళహస్తి డివిజన్ కార్యదర్శి సూర్యప్రకాష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జి.శ్రీనివాసులు, జిల్లా ఆడిట్ మెంబర్ ఎం.దామోదర్‌శెట్టి, కృష్ణగిరి రెడ్డి, పి.వి.చలపతినాయుడు, జి.రమేష్, ఎం.హరికృష్ణ, నాగేంద్ర, చలముని, రాజేంద్ర, నిరంజన్, మార్టిన్, విజయభాస్కర్‌రెడ్డి, జి.దుర్గా ప్రసాద్, ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది.

## కడప జిల్లా

యుటియఫ్ కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (సిపిఎస్) బుక్‌లెట్‌ను జిల్లా కార్యాలయంలో మార్చి 27న విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధానకార్యదర్శి బి.లక్ష్మిరాజ మాట్లాడుతూ 'పెన్షన్ బిక్ష కాదు హక్కు' అని తెలిపారు. సిపిఎస్ విధానం వలన ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులకు తీవ్ర నష్టం జరుగుతుందని, ఇప్పటివరకు అనేక పోరాటాలు చేసినప్పటి కి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించలేదన్నారు. సిపిఎస్ రద్దు కోసం మన పోరాటాలు ఉధృతం చేయాలని ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కె.గంగన్న, వై.రవి చంద్రారెడ్డి, ఆంజనేయులు, జిలాని, టి.మురళి, రఫీ, బాల ఓబుల్‌రెడ్డి పాల్గొన్నారు.



**వేంపల్లె :**

కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ రద్దు చేయాలి అనే పుస్తకాన్ని శాసనమండలి ఉపాధ్యక్షులు ఎస్.వి.సతీష్‌కుమార్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ పుస్తకంలో నూతన పెన్షన్ ఏర్పడడానికి గల కారణాలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఖరి, నూతన పెన్షన్ విధానం వల్ల ఉద్యోగులకు కలిగే నష్టాలు, సిపిఎస్ విధానం రద్దు కొరకు జరిగిన ఉద్యమాల చరిత్ర, సిపిఎస్ విధానం పుట్టు పూర్వోత్తరాలన్ని పుస్తకంలో సమగ్రంగా వున్నాయని యుటియఫ్ జిల్లా కార్యదర్శి మహేష్‌బాబు, కార్యవర్గ సభ్యులు శ్రీనివాసులు, మండల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు పి.గంగన్న, ఇ. అక్బర్‌భాషలు తెలిపారు.

**రాజాంపేట:**




రాజాంపేట మండల పరిషత్ సభా భవనం నందు యుటియఫ్ రాజాంపేట డివిజన్ శాఖ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు అవగాహన సమావేశం నిర్వహించడం జరిగింది. నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యుటియఫ్ జిల్లా అధ్యక్షులు ఎస్.ఓబుల్‌రెడ్డి, రాష్ట్ర కౌన్సిలర్ ఎం.నాగేశ్వర్‌గౌడ్, జిల్లా కార్యదర్శులు బి.హరిప్రసాద్, జి.ప్రేమ్‌కుమార్ స్థానిక మండల నాయకులు డి.బెంగల్‌రాజు,పి. వెంకటసుబ్బయ్య, ట్రెజరర్ జి.నాగేంద్ర, ఎ.సుబ్బయ్య, కార్యకర్తలు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

### కర్నూలు జిల్లా

**బనగానపల్లె :**

ఐక్యఉపాధ్యాయ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు సిపిఎస్ విధానంపై నిరసన తెలుపుతూ బనగానపల్లె నియోజకవర్గ శాసన సభ్యులు బిసి జనార్ధనరెడ్డికి యుటియఫ్ మండల శాఖ అధ్యక్షుడు కె.సత్యప్రకాష్, ప్రధానకార్యదర్శి యు.దస్తగిరి ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎస్.ప్రతాప్, గౌరవాధ్యక్షులు కె. వెంకట్రామిరెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు ఎం.బాలరాజు, ఎస్.హనీఫ్ సాహెబ్, పివి నరసింహుడు, ఎం.విజయకుమార్, డి.వెంకటేశ్వర్లు, సన్నన్న, సుంకన్న తదితరులు పాల్గొన్నారు.

### అనంతపురం

కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ రద్దు చేయాలని, పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని యుటియఫ్ అనంతపురం రాప్తాడు నాయకులు, రాష్ట్ర కార్యదర్శి ఎస్.మహమ్మద్ జిలాన్ ఆధ్వర్యంలో మార్చి 5న రాప్తాడు శాసనసభ్యులు మరియు రాష్ట్ర పౌర సంఘాల శాఖామాత్యులు పరిటాల సునీతను కలిసి వినతిపత్రం అందించారు. యుటియఫ్ జిల్లా అసోసియేట్ అధ్యక్షులు రమణయ్య, ఉషారాణి, ఆడిట్ కమిటీ కన్వీనర్ సాయినాథ్‌బాబు, రాప్తాడు మండల శాఖ అధ్యక్షులు వెంకటేష్, ప్రధానకార్యదర్శి అనిల్‌కుమార్, కోశాధికారి వెంకటనాయుడు, కార్యదర్శి రాజకుళ్ళాయప్ప తదితరులు విజ్ఞప్తి చేయగా మంత్రి సానుకూలంగా స్పందించడం జరిగింది.

**రాయదుర్గం :**




రాయదుర్గం పట్టణమునందు సిపిఎస్ రద్దుకై ప్రాంతీయ సమావేశం జిల్లా కార్యదర్శి ఐ.వెంకట రామిరెడ్డి అధ్యక్షతన మార్చి 6న స్థానిక బాలికల ఉన్నత పాఠశాల యందు జరిగింది. జిల్లా ప్రధాన కార్యదర్శి సిపిఎస్ విధానము రద్దు చేయించుటకు యుటియఫ్ కృషి చేస్తున్నారని అన్నారు. రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యు.గోవింద రాజులు మాట్లాడుతూ సిపిఎస్ విధానం వలన ఇబ్బందికర పరిస్థితులు ఏర్పడుతాయన్నారు. అనంతరం ర్యాలీగా వెళ్ళి రాయ దుర్గము శాసన సభ్యులు మరియు చీఫ్ విప్ అయిన కాల్వ శ్రీనివాసులుకి సిపిఎస్‌ను రద్దు చేయాలని వినతిపత్రము సమర్పించారు. రమణ, శ్రీనివాసులు, వేణుగోపాల్ శెట్టి, హనుమంతరెడ్డి, హెచ్‌కె భాషరామేశ్వరరెడ్డి, అనిల్ కుమార్, నాగ భూషణము తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

**ఉరవకొండ :**

ఉరవకొండ, విడవనకల్లు, వజ్రకరూరు మండల బాధ్యులు, రాష్ట్ర కార్యదర్శి ఎస్.మహమ్మద్‌జిలాన్, జిల్లా అధ్యక్షులు ఎం.సుధాకర్ తదితరులు కలిసి ఎమ్మెల్సీ పయ్యావుల కేశవ్‌కి సిపిఎస్ రద్దు, పాత పెన్షన్ విధానం కొనసాగింపుకొరకు శాసనసభయందు తీర్మానము చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రామప్ప చౌదరి, సలావుద్దీన్, బండయ్య, నాగరాజు, హంపయ్య తదితరులు పాల్గొన్నారు.

### అక్రమ ఇన్విజిలేషన్ నియామకాలు రద్దు చేయాలి

యుటియఫ్ అనంతపురం జిల్లా శాఖ ఆధ్వర్యంలో డిఇఓ ఆఫీసు ఎదుట ఎస్ఎస్‌సి అక్రమ ఇన్విజిలేషన్ నియామకాలపై మరియు పరీక్షల నిర్వహణ సిబ్బందికి రెమ్యూనరేషన్ పెంచాలని నిరసన కార్యక్రమం మార్చి 17న జిల్లా అధ్యక్షులు ఎం.సుధాకర్ అధ్యక్షతన జరిగినది. రాష్ట్ర కార్యదర్శి ఎస్.మహమ్మద్‌జిలాన్ మాట్లాడుతూ అక్రమంగా ఇన్విజిలేషన్ నియామకాలు చేపట్టారని సీనియార్టీ ప్రాతి పదికన చేయలేదన్నారు. అదే విధంగా పరీక్షల నిర్వాహణ సిబ్బందికి రెమ్యునరేషన్ పెంచాలని డిమాండ్ చేశారు. గౌరవాధ్యక్షులు సికె నాగేంద్రబాబు, సహాధ్యక్షులు రమణయ్య, ఉషారాణి, ప్రధానకార్యదర్శి కె.నాగేంద్ర, కోశాధికారి రామకృష్ణులు ప్రసంగిస్తూ ప్రతి సంవత్సరం ఇన్విజిలేషన్ ప్రక్రియలో నియామకపు అధికారులు అడ్డగోలు నియామ కాలు జరుపుతున్నారన్నారు. నిబంధనల మేరకు నియామకాలు జరపాలని డిమాండ్ చేశారు. తదనంతరము యుటియఫ్ జిల్లా శాఖ పక్షాన డిఇఓకి వినతిపత్రం సమర్పించారు. వెంకటరాముడు, కొండప్ప, నల్లప్ప, గోపాల్, మహబూబ్‌ఖాన్, విక్టర్, షమ్మీ, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

### విజయనగరం జిల్లా బొబ్బిలిలో పాఠశాల సందర్శన

"మన ఊరికి మంచి బడి కావాలని - మన పిల్లలకు మంచి చదువు కావాలి'' కార్యక్రమంలో భాగంగా బొబ్బిలి పట్టణంలో యుటియఫ్ బృందం సర్వేలు నిర్వహించింది. అనేక పాఠశాలల్లో విద్యార్థుల స్థాయి చాలా బాగుందని, ఒక్కొక్క పాఠశాలలో గంట సమయాన్ని కేటాయించి అన్ని అంశాలను పరిశీలిస్తున్నామన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులను కలుస్తున్నామని, వారిని చైతన్యపరచడం, ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి, విద్యా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టడం వంటి అంశాలను జూన్ వరకు కొనసాగిస్తామని అన్నారు. కామన్ ఎడ్యుకేషన్ సిస్టమ్‌ను అమలు చేయాలని డిమాండ్ చేశారు. పర్యటించిన బృందంలో యుటియఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు కె. విజయగౌరి, జిల్లా కార్యదర్శి వి.ప్రసన్నకుమార్, కె.సత్యనారాయణలు ఉన్నారు.

### తూర్పుగోదావరి జిల్లా రాజోలులో విద్యార్థులకు పెన్నులు పంపిణి

యుటియఫ్ రాజోలు మండల శాఖల ఆధ్వర్యంలో పదవ తరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు మార్చి 14న పెన్నులు బహుకరించుట జరిగింది. 9, 10 పాఠశాలలకు చెందిన 824మంది విద్యార్థులకు రాజోలు యుటియఫ్ మండల శాఖ పెన్నులను అందజేయుట జరిగింది. ఈ కార్యక్రమంలో రాజోలు బాలికోన్నత పాఠశాలనందు ప్రారంభించుట జరిగింది.

ఈ సందర్భంగా రాజోలు మండల విద్యాశాఖాధికారి బివివి భద్రం విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఎల్ అక్కమాంబ, ఎన్.పుల్లయ్య, ఉండవల్లి శ్రీనివాస్, కె.రామ్‌కుమార్, బి.రాచయ్య, సిహెచ్.దుర్గాప్రసాద్, ఎ.కాశీవిశ్వేశ్వరరావు, డి.సత్య నారాయణ, ఎమ్.నరసింహరావు, కెబిఆర్ గోపాలకృష్ణ, జివి భాస్కరరావు, ఎమ్.సుబ్బారావు, జిఎస్‌విఎస్ మూర్తి, ఎ.దుర్గాప్రసాద్, జి.శ్రీనివాస్, ఎ.సత్తిబాబు, ఎస్ఎస్ఎన్ ఆచార్యులు, కెవివి సత్య నారాయణ, జె.తాతారావు, గటిగంటి శ్రీనివాస్, ఎన్.ఉమామహేశ్వరం తదితరులు పాల్గొన్నారు.

### కర్నూలు జిల్లా ఎమ్మిగనూర్‌లో డిఎస్‌సి అభ్యర్థులకు ఉచిత ఆన్‌లైన్ సేవలు

యుటియఫ్ ఆధ్వర్యంలో డిఎస్‌సి-2014లో సెలెక్ట్ అయిన ఉపాధ్యాయులకు పాఠశాలల ఎంపికకు సంబంధించి వెబ్ ఆప్షన్ నమోదు ప్రక్రియను ఉచితంగా రెండ్రోజులు అందించింది. ఈ సందర్భంగా యుటియఫ్ జిల్లా కార్యదర్శి జె.యల్లప్ప ప్రసంగిస్తూ అవకాశాన్ని సెలెక్టెడ్ అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ వెబ్ ఆప్షన్స్ ఇచ్చేటప్పుడు పాటించవలసిన జాగ్రత్తలు అభ్యర్థులకు తెలిపారు. వెబ్ ఆప్షన్స్ ప్రక్రియలో తలెత్తే సాంకేతిక సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యుటియఫ్ నాయకులు దావీదు, రాజశేఖర్, వీరభద్రయ్య, కౌలన్న, రాఘవేంద్ర, భాస్కర్, రామదాసు, హనీఫ్, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

**బనగానపల్లె :**

### మాతృభాషా దినోత్సవం

కర్నూలు జిల్లా బనగాపల్లె మండలంలోని యనకండ్ల గ్రామ మండల పరిషత్తు ప్రాథమిక పాఠశాలలో మార్చి 3న యుటియఫ్ జిల్లా కౌన్సిల్ సభ్యులు ఎస్.హనీఫ్‌సాహెబ్ ఆధ్వర్యంలో మాతృభాషా దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా బనగానపల్లె యుటియఫ్ మండల శాఖ అధ్యక్షులు కె.సత్యప్రకాశ్ పాఠశాలలోని 5మంది మానసిక వికలాంగ విద్యార్థులకు ఒక్కొక్కరి 2జతల దుస్తులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినీలు జి.గీతాభవాని, వై.శ్రీదేవి, విద్యార్థులు పాల్గొనిరి.

### గుంటూరు ఇన్‌చార్జి ఎంఇఓ నియామకాన్ని రద్దు చేయాలి

ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా జరిగిన గుంటూరు ఇన్‌చార్జి ఎంఇఓ నియామకాన్ని రద్దు చేయాలని కోరుతూ యుటియఫ్ జిల్లా కమిటీ మరియు మాజీ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావుతో కలిసి గుంటూరు ఆర్‌జెడికి మార్చి 14న ప్రాతినిధ్యం చేయడం జరిగింది. గుంటూరు రూరల్ & అర్బన్ పరిధిలో 9మంది ప్రధానోపాధ్యాయులు పనిచేస్తుండగా వారికి తెలియపర్చకుండా, తెనాలి డివిజన్ పరిధిలో గల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు గుంటూరు రేంజ్ ఉర్దూ డిఐని నియమించడం సమంజసం కాదన్నారు.

ఆర్‌జెడి స్పందిస్తూ గుంటూరు ఇన్‌చార్జి ఎంఇఓకు సంబంధించి ఎలాంటి ప్రతిపాదనలు, సంబంధిత అధికారుల నుండి అందలేదని, ప్రతిపాదనలు అందిన తరువాత నిబంధనల ప్రకారం ఇన్‌చార్జి ఎంఇఓను నియమించుట జరుగుతుందని ఆర్‌జెడి తెలిపారని వారు అన్నారు. ఆర్‌జెడిని కలిసి ప్రాతినిధ్యం చేసిన వారిలో జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు కె.నాగమల్లేశ్వరరావు, ఎం.హనుమంత రావు, రాష్ట్ర సహాధ్యక్షులు ఎం.వెంకటేశ్వర్లు, జిల్లా కోశాధికారి పి. ప్రేమ్‌కుమార్, జిల్లా కార్యదర్శులు జి.శివపూర్ణయ్య, ఎన్.వి.జగదీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### కడప జిల్లాలో మెడికల్ బిల్సు నెలల తరబడి జాప్యం

మెడికల్ రీయింబర్స్‌మెంట్ మంజూరులో జరుగుతున్న తీవ్ర జాప్యాన్ని నివారించాలని యుటియఫ్ కడప జిల్లా కమిటీ రిమ్స్ మెడికల్ సూపరిండెంట్‌కి ప్రాతినిధ్యము చేసింది. జనరల్ మెడిసిన్ బిల్లు మంజూరు 6,7 నెలలు కాలయాపన చేస్తున్నారని తెలిపారు. జనరల్ మెడికల్ బిల్లుల చెల్లింపులో కూడా ప్యాకేజీలకన్న ఎక్కువ తగ్గిస్తున్నారని తెలిపారు. అలాగే ప్యాకేజీ రేట్లకంటే ఎక్కువ మొత్తాలను బిల్లు ఇస్తున్న హాస్పిటల్స్‌పై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్యాకేజీ రేట్లకంటే ఎక్కువ వేశారని బిల్లు త్రిప్పి పంపటం తగదని తెలిపారు. జిల్లా ప్రధానకార్యదర్శి బి.లక్ష్మిరాజా తెలిపారు. జిల్లా ట్రెజరర్ ఎస్‌వి సుబ్బరాజు, ఆడిట్ కన్వీనర్ ఏడి దేవదత్తం, నాయకులు రవిచంద్రారెడ్డి, సుబ్బారెడ్డి, వివిఎస్ రఫీ, వై. శ్రీహరిరావు పాల్గొన్నారు.

### ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకుందాం

కడప జిల్లా ప్రాంతీయ విద్యా సంచాలకులు (విద్యాశాఖ) బాధ్యతలు తీసుకున్న వి.ప్రేమానందంను యుటియఫ్ జిల్లా కమిటీ కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ ప్రాథమిక ఆదర్శ పాఠశాలల అభివృద్ధికి నిధుల కేటాయించాలని, అలాగే ప్రత్యేకంగా ఇంగ్లీషుకు ఉపాధ్యా యులను కేటాయించాలని అన్ని రకాల మౌలిక వసతులు కల్పించేలా చూడాలని ఆర్‌జెడిని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పి. చంద్రశేఖర్, ఎం.విజయ్‌కుమార్, శంకర్‌రెడ్డి, రమణ, సుబ్బారెడ్డి, నిజాముద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

### మోడల్ స్కూల్స్ ఉపాధ్యాయుల ఆరోగ్యం ప్రభుత్వానికి పట్టదా!

మోడల్ స్కూల్స్ ఉపాధ్యాయులకు ఎటువంటి హెల్త్‌స్కీమ్‌ను వర్తింప జేయకుండా ప్రభుత్వం వివక్ష చూపుతుందని ఏపి మోడల్ స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ తమ నిరసన వ్యక్తం చేసింది. వారం రోజుల క్రిందట రోడ్డు ప్రమాదంలో మరణించిన మాథ్స్ పిజిటి ఎ.సత్యకనక మహాలక్ష్మి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని మరియు కారుణ్య నియామకం ద్వారా కుటుంబానికి ఆసరా కల్పించాలని ఏపి మోడల్ స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.మురళీమోహన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మార్చి 23న విజయవాడలోని యుటియఫ్ రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర కమిటీ సమావేశం జరిగింది. యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి డి.రాము మాట్లాడుతూ సర్వీస్ రూల్స్, పిఆర్‌సిని విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

ఏపి మోడల్ స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఎన్. బోసుబాబు ప్రసంగిస్తూ హెల్త్‌కార్డులు, కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్‌ను, ఏపిజిఎల్ఐని, పెండిగ్‌లో ఉన్న వార్షిక ఇంక్రిమెంట్ బకాయిలను మరియు ప్రసూతి, పితృత్వ సెలవులకు సంబంధించిన బకాయిలను విడుదల చేయాలని అన్నారు. మోడల్ స్కూల్స్ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం దశలవారీగా పోరాటా లకి సిద్ధంకావాలని ఉపాధ్యక్షులు పి.చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. ఈ కమిటీ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి బి.సోమయ్య, కార్యవర్గ సభ్యులు సురేష్, సాగర్ కుమార్, ప్రసాద్‌బాబు మరియు సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉత్తర్వులు

## పెన్షనర్ల, ఫ్యామిలీ పెన్షనర్స్‌కు డెత్ రిలీఫ్ రూ.15,000/-కు పెంపు ఉత్తర్వు

**GOVERNMENT OF ANDHRA PRADESH**

**ABSTRACT**

PENSIONS-Death Relief - Relief in case of death of pensioners/Family Pensioners in receipt of pension –Raised to a minimum of Rs.15,000/- Orders – Issued.

**FINANCE (HRM.V) DEPARTMENT**

**G.O.MS.No. 39** **Dated: 08-03-2016**

**Read the following:-**

1. G.O.Ms.No.504, Finance Department, Dated 10.12.1976
2. G.O.Ms.No.238 Finance (Pen.I) Deptt., dated 16.8.2008
3. G.O.Ms.No.102, Finance (Pen.I) Department, Dated 06.04.2010.
4. G.O.Ms.No.136,Finance(Pen.I)Deptt.,dated 29.06.2011
5. G.O. Ms. No. 95, G.A (Spl.A) Deptt., dated 28.02.2013.
6. G.O.Ms.No.51, Finance (HRM.VI) Deptt., dt. 08.05.2015.

* * * * *

**ORDER:**

Orders were issued in the G.O. 1st read above to the effect that a relief, on the event of the death of a retired Government employees in receipt of service pension, in lump sum amount equal to one month's pension, subject to a minimum of Rs.150/- shall be payable to a nominee who has been nominated by the pensioner in accordance with the instructions laid down therein. Subsequently, in the G.O.3rd read above, the minimum amount of relief was raised from Rs. 5000/- to Rs. 10,000/- and extended the relief in cases where the spouse of the pensioner predeceases the pensioner.

2. In the G.O.2nd read above, orders were issued extending the above relief to all the categories of Non-Government Service Pensioners whose service pension is being charged to 2071 – Pension & Other Retirement Benefits.
3. In the G.O.4th read above,Government extended the death relief to the family pensioner i.e., in case of demise of family pensioner, the amount shall be paid to the legal heirs of the family pensioner.
4. Government after careful consideration,hereby order that the existing minimum amount of death relief of Rs.10,000/- shall be raised to Rs.15,000/- (Rupees Fifteen Thousand only).
5. The Pension Disbursing Officers concerned shall arrange payment of the amount to the nominee. In case where the nominee is predeceased the payment shall be disbursed to the alternative nominee or legal heirs as far as possible, on the same day of the death of the Service Pensioner/ Family Pensioner or on the next working day immediately following the day of the death of the Pensioner.
6. All other conditions and instructions issued in the references read above shall however continue to be in force. These orders shall apply to the cases of deaths occurred on or afterthe date of issue of these orders.
7. This order can be accessed at:http://www.aponline.gov.in, http://www.goir.ap.gov.in and http://www.apfinance.gov.in.

**(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF A.P.)**

**HEMAMUNIVENKATAPPA**

SPECIAL SECRETARY TO GOVERNMENT

***

## బదిలీలు, పదోన్నతులుపై బ్యాన్ ఎత్తివేత ఉత్తర్వు

**GOVERNMENT OF ANDHRA PRADESH**

**ABSTRACT**

A.P. Reorganization Act, 2014 – Ban imposed on all promotions, appointments, transfers, revision of seniority and change in terms and conditions of employment till final allocation completed – Final allocation of employees completed by Government of India to certain Departments - Relaxation of ban - Orders – Issued.

**GENERAL ADMINISTRATION (DPC) DEPARTMENT**

**G.O.RT.No. 566** **Dated: 10-03-2016**

**Read the following:-**

1) G.O.Rt.No:2147, General Admn. (DPC.I) Dept. dt:16-05-2014.
2) G.O.Rt.No:2593, General Admn. (DPC) Dept. dt:14-07-2014.
3) G.O.Rt.No:2676, General Admn. (DPC) Dept. dt 23- 07-2014.
4) G.O.Rt.No.2759, General Admn. (DPC) Dept. dt:01-08-2014.
5) From the President, A.P. NGOs Association, Hyderabad, dt:23-9-2015.

***

**O R D E R:**

In the G.O.1st read above, orders were issued imposing a general ban on all promotions in the State at all levels, till the process of allocation of employees to the successor States of Telangana and Andhra Pradesh are completed and on all (a) appointments; (b) transfers; (c) revision of seniority and (d) change in terms and conditions of employment.

2. In the G.O.2nd read above, orders were issued relaxing the ban orders only for cases where court orders has become final and the contempt cases are pending for non-implementation of court orders.
3. In the G.O.3rd read above, orders were issued relaxing the condition 7(b) of G.O.1st read above in respect of employees whose unit of appointment is District level to the extent of promotions & appointments (including compassionate) at District level.
4. In the G.O.4th read above, orders were issued relaxing the ban on promotions relating to Zonal cadres in so far as it does not involve promotions to State cadre.
5. The A.P. Non Gazetted Officers' Association, Hyderabad, in their representation 5th read above have requested to relax the ban orders issued in the G.O.1st read above to the Heads of Departments (including compassionate appointments) as bifurcation of employees is almost completed by the Kamalanathan Committee.
